ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శీఘ్రమేవ కల్యాణప్రాప్తిరస్తు
www.eenadupellipandiri.net
జనవరి 07న వరంగల్‌లో
పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక
పరిచయ వేదికలో నమోదు చేసుకోవడానికి
ఆఖరు తేది : 04-01-2018 (గురువారం)
రిజిష్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు
వివరాలకు: Ph: 8008550132, 8008551132, 9100058123

మెట్‌పల్లి సబ్‌కలెక్టర్‌గా గౌతమ్



మెట్‌పల్లి, న్యూస్‌టుడే: మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ బదిలీ అయ్యారు. ఆయనను జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా నియమించారు. ఆయన స్థానంలో ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న గౌతమ్ పోత్రును నియమిస్తూ ఉత్తర్వులు మిగతా 2లో..

ఈనాడు
జగిత్యాల
బుధవారం 3 జనవరి 2018 16 పేజీలు



ప్రయివేట్ వాహనాల్లో వస్తున్న విద్యార్థులు

సమస్యలతో విలవిల



జగిత్యాల మండలం కండ్లపల్లి ఆదర్శపాఠశాల గుట్ట పక్కనే ఉన్న పాఠశాలకు ప్రహరీ లేని దృశ్యం

పాఠశాలలు	13
విద్యార్థులు	3000
బాలికలు	1800
బాలురు	1200

- రవాణా సౌకర్యం లేక అవస్థలు .. పూర్తికాని వసతి గృహాలు
- ప్రయోగశాలలు.. వంట గదులు కరవు
- సమస్యలపై 'న్యూస్‌టుడే' పరిశీలన

గ్రామీణ ప్రాంతం.. ఆంగ్లమాధ్యమ విద్య.. కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు.. పాఠశాల,కళాశాల విద్య ఒకేచోట.. ఇలా ఎన్నో ప్రత్యేకతలతో ప్రారంభమైన ఆదర్శ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయి. జగిత్యాల జిల్లాలో 2013లో 13 పాఠశాలలను ఏర్పాటు చేశారు. నాలుగేళ్లుగా జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధిస్తుండటం, ఆంగ్ల మాధ్యమంలో బోధించే ఉపాధ్యాయులు ఉండటంతో జిల్లాలో పాఠశాలకు డిమాండు పెరిగింది. విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. అదే స్థాయిలో సౌకర్యాలు ఉండాల్సిన ఉండగా సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఆదర్శపాఠశాలలపై 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనం.

న్యూస్‌టుడే, జగిత్యాల గ్రామీణం, ధర్మపురి, మెట్‌పల్లి, మల్యాల, రాయికల్

జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల మండలం కండ్లపల్లి, రాయికల్‌లో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు. రవాణా సౌకర్యం లేక, సమయనికి బస్సు రాక విద్యార్థులు తరగతులకు హాజరుకాలేక పోతున్నారు. ప్రయోగశాలలు లేకపోవడంతో మరో కళాశాలకు వెళ్లి పరీక్షలు రాయాల్సి వస్తోంది. పాఠశాల ముందు వైపు మాత్రమే ప్రహరీ నిర్మాణం చేశారు. వెనుక వైపు అలాగే వదిలేశారు. వంటగది లేక చెట్లకిందే భోజనం తయారు చేస్తున్నారు. వసతి గృహం నిర్మాణం జరిగినా 100 మందికే అవకాశం ఉంది. మిగతా వారు నిరాశ చెందుతున్నారు. ఉన్నవారికి సైతం దుప్పట్లు అందలేదు. రాయికల్ ఆదర్శ పాఠశాలకు రహదారి లేక రెండు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు లేక సిలబస్ సకాలంలో పూర్తికావడం లేదు. తాత్కాలిక షెడ్డులో వంట చేస్తున్నారు. ప్రహరీ లేక విద్యార్థులు భయపడుతున్నారు.

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు

మల్యాల మండలం నూకపల్లి ఆదర్శ పాఠశాలలో నీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యంలేక విద్యార్థులకు తిప్పలు తప్పడంలేదు. పాఠశాల మొదటి అంతస్తులోని 14గదులకు కిటికీలు, ద్వారాలు, తలుపులు అమర్చనేలేదు. పైఅంతస్తులో మరుగుదొడ్ల నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేయడంతోపాటు అందులోకి వెళ్లకుండా అడ్డంగా గోడ కూడా నిర్మించారు. పాఠశాలలో సరైన నీటి వసతిలేకపోవడంతో శుద్ధ జల ప్లాంటు కూడా నిరుపయోగంగానే ఉంది. ఆవరణలో వంట గది లేకపోవడంతో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు వరండాలోనే వంట చేయడంవల్ల గోడలు పొగబారుతున్నాయి. నీటి కొరత కారణంగా పాఠశాల ఆవరణలోని సంక్షేమ వసతి గృహంలో దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులందరినీ చేర్చుకొనే అవకాశం కల్పించడంలేదు. మండల కేంద్రానికి దాదాపు 6కిలో మీటర్ల దూరంలోవున్న ఈ పాఠశాలకు ఉదయం పూట ఒకే ఆర్టీసీ బస్సు నడవడంతో చాలా మంది విద్యార్థులు సమయానికి బస్సులో వెళ్లే అవకాశం లభించక ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాల్లో వెళ్తుంటారు. ఏటా ఉత్తమ ఫలితాలతో ఆదర్శంగా నిలుస్తున్న పాఠశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడానికి ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.



ఆదర్శ పాఠశాలలో అర్ధాంతరంగా వదిలేసిన మరుగుదొడ్లు

తాగు నీటి సరఫరా, రవాణా సమస్యలే ప్రధానం..

ధర్మపురి మండలం మగ్గిడి పాఠశాలతో పాటు అన్ని ఆదర్శ పాఠశాలల్లో తాగునీటి సమస్యలు తాండవం చేస్తున్నాయి. ప్రారంభంలో వేసిన ఒకటి రెండు బోర్లలో నీరు లేకపోవడంతో నీటి ఎద్దడి నెలకొంది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఈ విద్యాలయాల్లో అనేక తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయి. సమీపంలో బావి తవ్వించినా పైపులైన్ లేక నీటి ఎద్దడి తీరడం లేదు. 6 నుంచి 10వ తరగతుల్లో 500, ఇంటర్‌లో 220, మొత్తం 720 మంది విద్యార్థులున్నారు. పూర్తి స్థాయిలో నీటి పథకాన్ని మంజూరు చేయాల్సిన అవసరం ఉంది. వెల్గటూర్, ధర్మారం, పెగడపల్లి, గొల్లపల్లి ఆదర్శ విద్యాలయాల్లోనూ నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

- ధర్మపురి, బుగ్గారం మండలాల్లోని 20 గ్రామాల నుంచి ఆదర్శ విద్యాలయానికి వచ్చి విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరంతా నిత్యం ఆర్టీసీ బస్సుల్లోనే రావాల్సి ఉంటుంది. ఉదయం ధర్మపురిలో 8.00 గంటలకు ప్రత్యేకంగా మగ్గిడి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బస్సు ఉంటుంది. మళ్లీ 8.45 ప్రాంతంలో మామూలుగా ధర్మపురి నుంచి దొంతాపూర్‌కి వెళ్లే బస్సు ఉండగా, ఈ బస్సు ఏమాత్రం సరిపోవడం లేదు. కొద్ది పాటి విద్యార్థులకే బస్సు నిండిపోయి ఫుట్‌బోర్డుపై నిలుచుకుని ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. సగం మంది విద్యార్థులు తమ మిగతా 2లో..

పుర స్వచ్ఛత.. పౌర బాధ్యత



టవర్ వద్ద రోడ్డుపై చెత్త

- స్వచ్ఛసర్వేక్షణ్‌లో జాతీయస్థాయి గుర్తింపు లక్ష్యం
- బల్దియాతోపాటు ప్రజలూ భాగస్వాములు కావాల్సిందే

రెండు పర్యాయాలు పారిశుద్ధ్యంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ద్వితీయ పురపాలక సంఘంగా గుర్తింపు సాధించిన జగిత్యాల బల్దియా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్'లో మరోమారు పోటీ పడబోతోంది. జిల్లా కేంద్రాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజాభాగస్వామ్యాన్ని కోరుతోంది. వ్యర్థాల నిర్వహణలో తడిపొడి చెత్త సేకరణ ద్వారా పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం కల్పిస్తోంది. పట్టణవాసులంతా స్వచ్ఛతకు చేతులు కలపాలంటూ బల్దియా స్వాగతిస్తోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ అమలుపై 'న్యూస్‌టుడే' కథనం.

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే

స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రతను పెంచేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి, మంత్రిత్వశాఖ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోని 4041 పురపాలికలను ఈ ఏడాది ఇందుకోసం ఎంపిక చేసింది. పరిశుభ్రత విషయంలో పట్టణాల మధ్య ఆరోగ్యకర పోటీని కేంద్రం నిర్వహిస్తోంది. ఇందుకోసం మార్కుల ఆధారంగా 2018లో ర్యాంకులు కేటాయించనుంది. ఉమ్మడి జిల్లా నుంచి రెండు నగరపాలికలు, నాలుగు పురపాలికలు, ఐదు నగర పంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈసారి మిగతా 2లో..

పెద్దకర్మ



కీ॥శే॥ పులి అంజమ్మ గారు
భర్త: కీ॥శే॥ పులి గంగాధర్‌గౌడ్

తేది: 23-12-2017 శనివారం రోజున ఉ॥ గం॥ 8-50 ని॥లకు మా తల్లి గారైన
శ్రీ పులి అంజమ్మ గారు
పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 3-1-2018 బుధవారం రోజున మ॥ 12-00 గం॥లకు పెద్దకర్మ జరుపబడును. కావున తాము విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

ఇట్లు:
కుమారుడు-కోడలు:
పులి సంజీవ్‌గౌడ్-కృష్ణవేణి
కూతుళ్ళు-అల్లుళ్ళు:
పి.రోజారాణి-హరీష్
కె.జ్యోతి-శ్రీఫణికుమార్
మనుమలు-మనుమరాళ్ళు:
పి.సాత్విక్, పి.తనిష్క,
పి.అమేయ, పి.ఆదిత్యపవన్
తల్లి: మంద లక్ష్మవ్వ

కార్యస్థలం: మా స్వగృహము, ఇ.నెం. 1-6-21, మోతెమాలవాడ, బాలాజీ టాకీస్ వెనుక, జగిత్యాల. సెల్: 9515000523

మరియు కుటుంబసభ్యులు
పులి తిరుపతిగౌడ్-వరలక్ష్మి
పులి రవీందర్‌గౌడ్-మల్లీశ్వరి
పులి సత్యనారాయణగౌడ్-రాజశ్రీ
మంద సత్యనారాయణ-వాణి
గొల్లపల్లి రాజగోపాల్-అరుణ
పిల్లి శ్రీనివాస్-వజ్ర
భూసారపు వేణుగోపాల్‌గౌడ్-జ్యోత్స్న
చెర్లపెల్లి అరవింద్-రమ్య
పి.వేణుగోపాల్-లహరి
ఎం.వీణ-రిషికాంత్‌గౌడ్
డి.రాజ్యలక్ష్మి-రాజేష్
పి.మౌనిక-మధుసూదన్
పి.రాకేష్, పి.మణిప్రియ,
పి.సాయిరోహిత్, పి.మణిశరణ్

నోట్: కార్డు అందనివారు ఇదే కార్డుగా భావించి రాగలరు.
Eenadu JGL 8008709954



రహదారిపై పందుల అపరిశుభ్రత

పుర స్వచ్ఛత.. 'పౌర' బాధ్యత

(మొదటిపేజి తరువాయి) పోటీపడుతున్నాయి. కేంద్ర బృందం జనవరి 4 నుంచి మార్చి పదిలోపు పురపాలికల్లో పరిశీలించి పట్టణ పరిశుభ్రత, ప్రజాభిప్రాయాలకనుగుణంగా మార్కులు ఇవ్వనున్నారు. జిల్లా కేంద్రమైన జగిత్యాలలో జనాభా అనధికారికంగా లక్షకుపైనే పెరిగింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బల్దియాతోపాటు పట్టణ పౌరుల బాధ్యత కూడా కీలకం కానుంది. స్వచ్ఛతలో పట్టణాన్ని ప్రథమంగా నిలిపేందుకు కేవలం పురపాలికపైనే భారం వేయకుండా పట్టణవాసులంతా సమష్టి కృషి చేస్తే 'స్వచ్ఛ జగిత్యాల'గా అత్యధిక మార్కులు పొందటం ఖాయం.

వార్డులు:	38
పారిశుద్ధ్య జోన్లు:	04
పారిశుద్ధ్య కార్మికులు:	260
చెత్త సేకరణ వాహనాలు:	40
జనాభా:	96,460 (2011 జనాభా లెక్కల ప్రకారం)
మురికివాడలు:	31

పౌరుల బాధ్యత..

పట్టణ పరిస్థితిపై 37 విభాగాల్లో కలిపి 4వేల మార్కులను కేటాయించారు. చేసిన పనుల్ని డాక్యుమెంట్ చేసినందుకు 35 శాతం, వ్యర్థాల నిర్వహణకు 30 శాతం, ప్రజా స్పందనలకు 35 శాతం మార్కులుంటాయి. 38 వార్డులను నాలుగు జోన్లుగా విభజించి బల్దియా పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతోంది. చెత్త సేకరణకు వాహనాలు, మానవవనరుల కొరత కారణంగా అన్ని వార్డుల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం అమలు కావడంలేదు. తడిపొడి చెత్త సేకరణకు అవరోధం ఏర్పడుతోంది. స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాలు చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేయాలి. సామాజిక వేత్తల ఆర్థికసాయంతో ఇంటింటికీ చెత్తబుట్టల పంపిణీతో తడిపొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించేలా తోడ్పడాలి. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులను స్వచ్ఛతలో భాగస్వామ్యులను చేసేలా దిశానిర్దేశం చేయాలి. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. వీధుల్లో, ఇంటి పరిసరాల్లో ఎక్కడ చెత్త పేరుకుపోయినా 'బల్దియా సిటిజన్ బడ్డీ' యాప్ ద్వారా పౌర సేవలను వినియోగించుకోవాలి.

బల్దియా దృష్టి నిలపాల్సిన అంశాలు..

పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలున్నా యథేచ్ఛగా ప్లాస్టిక్ సంచులు, ఫ్లెక్సీలు వినియోగిస్తున్నారు. 50 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న కవర్లు సైతం విచ్చలవిడిగా వాడుతున్నారు. వీటి వినియోగాన్ని నియంత్రించాలంటే అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి విక్రయదారులకు జరిమానాలు విధించాలి. బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం అని ప్రకటించినప్పటికీ పట్టణంలో పలు కూడళ్లు, శివారు ప్రాంతాలు, గడియారం వద్ద ఇది అమలు కావడంలేదు. చింతకుంట చెరువు వద్ద బహిరంగ మలవిసర్జన చేస్తున్నా చర్యలు తీసుకోవడంలేదు. పట్టణంలో కంపుకొడుతున్న శౌచాలయాలను శుభ్రపరిచి వినియోగంలోకి తేవాలి. డంపింగ్‌యార్డుల్లో చెత్త నిలువలు పేరుకుపోతున్నాయి. దీంతో చెత్తను శివారులోని రహదారుల పక్కనే పడేస్తున్నారు. ఇది కాలుష్యానికి కారణమవుతోంది. చెత్తను డంపింగ్‌యార్డులకు తరలించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాలనీ, వార్డు, పట్టణం విభాగాల వారీగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళా సంఘాల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పారిశుద్ధ్య కార్మికులే ప్రధానపాత్ర పోషిస్తారు కాబట్టి కార్మికులను ఇతర అవసరాలకు వినియోగించకుండా చూడాలి. ప్రధానంగా ఏళ్లనాటి మురుగుకాల్వల నిర్వహణ గాడితప్పడంతో రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోంది. యుద్ధప్రాతిపదికన వీటిని మరమ్మతు చేపట్టాలి. తడిపొడి చెత్తతో గతంలో చేపట్టిన సేంద్రీయ ఎరువుల తయారీ విధానం మళ్లీ పునఃప్రారంభిస్తే చెత్త సద్వినియోగమవుతుంది.

అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం

సంపత్‌కుమార్, కమిషనర్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రజల్ని చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. ఎక్కడైతే చెత్త పారవేసే ప్రాంతాలున్నాయో అక్కడ ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ప్రజా మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రం చేసి అందుబాటులో ఉంచుతున్నాం. ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా ఆదేశాలు జారీ చేశాం. నాలుగు వార్డుల్లో చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ చేపడుతున్నాం.



"నీతిమంతులు నక్షత్రము వలె నిరంతరం ప్రకాశించెదరు" దానియేలు-12:3

జ్ఞాపకార్థ కూడిక

సురిమిళ్ళ జాకబ్ ప్రవీణ్ గారు

తేది: 1-1-2018 నాడు ప్రభువునందు నిద్రించినారని తెలుపుటకు చింతిస్తున్నాము. వీరి జ్ఞాపకార్థ కూడిక తేది: 3-01-2018 సాయంత్రం 6 గం॥లకు CSI వెస్లి క్యాతడ్రల్ సండే స్కూల్ భవనంలో జరుపబడును. కావున బంధుమిత్రులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.

సురిమిళ్ళ జాకబ్ ప్రవీణ్
హెల్త్ అసిస్టెంట్, హెల్త్ డిపార్ట్‌మెంట్, కరీంనగర్
జననం: 12-12-1970

భార్య: సురిమిళ్ళ విద్య, కూతురు: సురిమిళ్ళ సింధు
కుమారుడు: సురిమిళ్ళ దినాకర్
మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

తల్లి చేతిలో కొడుకు హతం

★ మంథనిలో కలకలం రేపిన ఘటన



దినేశ్ మృతదేహం



దినేశ్ తల్లి రేణుక



సంఘటన వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ అపూర్వారావు

మంథని, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి.. ప్రేమగా పెంచిన కొడుకు ఆగడాలను ఓ తల్లి భరించలేకపోయింది. తనపైనే అత్యాచార యత్నం చేయడంతో అసహాయస్థితిలో రోకలిబండతో కొట్టి హతమార్చింది. పెద్దపల్లి జిల్లా మంథనిలో సోమవారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. సంఘటనకు సంబంధించి మృతుని సోదరుడు హరీశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మంథని సీఐ నటేశ్ కథనం ప్రకారం.. మంథని హనుమాన్ నగర్‌కు చెందిన ఈర్నాల లక్ష్మన్-రేణుక దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు. వీరిలో చిన్నవాడైన దినేశ్ ఇంటర్ పూర్తి చేసి మొబైల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఐదేళ్లుగా అప్పుడప్పుడు మతిస్థిమితం కోల్పోయి విచిత్రంగా ప్రవర్తించేవాడు. ఇంట్లో వారితోనేగాక చుట్టపక్కలవారితోనూ గొడవపడేవాడు. నాలుగు నెలల క్రితం ఇతన్ని బంధువులు ఎర్రగడ్డ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. తరువాత ఇంటికి తీసుకొచ్చారు. తరువాత కూడా దినేశ్‌లో పెద్దగా మార్పు రాలేదు. మరోవైపు మద్యానికి, మత్తుకు(గంజాయి) బానిసయ్యాడు. ఇంట్లో తరచూ తల్లి, సోదరునితో అకారణంగా గొడవపడేవాడు. తాగిన మైకంలో పలుమార్లు తల్లిపైనే అత్యాచారం చేయబోగా కుటుంబసభ్యులు అడ్డుకున్నారు. సోదరుడు జగిత్యాలకు వెళ్లగా సోమవారం రాత్రి ఇంట్లో తల్లి మాత్రమే ఉంది. ఇంటికే మద్యం తెచ్చుకుని తాగిన దినేశ్ తల్లి రేణుకతో గొడవపడ్డాడు. మత్తులో మృగాడిగా మారి కన్నతల్లిపైనే అత్యాచారం యత్నం చేశాడు. అసహాయస్థితిలో ఉన్న రేణుక సమీపంలోనే ఉన్న రోకలితో తలపై బాదడంతో దినేశ్ కూర్చున్న చోటే అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంట్లో గొడవ జరుగుతున్న సమాచారం అందిన సోదరుడు హరీశ్ జగిత్యాల నుంచి మంథనికి చేరుకున్నాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా సోదరుడు శవమై ఉన్నాడు. గోదావరిఖని ఏసీపీ అపూర్వారావు, మంథని సీఐ నటేశ్, ఎస్సై ఉపేందర్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయాధికారులపై గురుతర బాధ్యత

కలెక్టర్ డాక్టర్ శరత్

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: వ్యవసాయాధారితమైన జగిత్యాల జిల్లాలో రైతులకు క్షేత్రస్థాయి సేవలందించే వ్యవసాయాధికారులది గురుతర బాధ్యతగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం రూపొందించిన 2018 సంవత్సరపు డైరీ, కాలమానినిని జిల్లా కలెక్టర్ శరత్, జాయింట్ కలెక్టర్ రాజేశం మంగళవారం ఆవిష్కరించారు. డీఏవో భాగ్యలక్ష్మి, సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రాజేశ్వర్, గౌరవాధ్యక్షుడు కాంతారావు, ఉపాధ్యక్షుడు షాహిద్‌ఆలీ, ప్రధాన కార్యదర్శి కె.యోగిత, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ వేగం పెంచాలి

జగిత్యాల: జిల్లాలో మిషన్ భగీరథ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. పైపులైన్లు, ఇది వరకే ఉన్న ఓవర్‌హెడ్ రిజర్వాయర్లకు తాత్కాలిక కనెక్షన్ల పనులు ఈనెల 15లోగా పూర్తి కావాలన్నారు. పంపుహౌజ్ పనులు పూర్తయ్యాయని ఆరు పంపుసెట్లలో ఒక పంపుసెట్ వచ్చిందన్నారు. గ్రామాల్లో అంతర్గత పైపులైన్ల పనులు వెంటనే పూర్తి చేయాలని రూ. 5 లక్షలలోపు 123 పనులు, ఆపై విలువ గల 305 పనులు గుత్తేదారులకు అప్పగించామని జిల్లా వ్యాప్తంగా 1866.80 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం పనులు మార్చిలోగా పూర్తి కావాలన్నారు. జిల్లాలో 329 ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో 152 గుత్తేదారులకు అప్పగించగా పనులు జరుగుతున్నాయని మిగతా వాటికి ఒప్పందం కుదుర్చుకుని పనులు పూర్తి చేయాలని గడువులోపు పనులు చేయని గుత్తేదారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ జ్ఞానకుమార్, జిల్లా మంచినీటి విభాగ అధికారి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శరత్

సమస్యలతో విలవిల



మగ్గిడి ఆదర్శ పాఠశాలకు వెళ్లాలంటే ఇలా బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణమే

(మొదటిపేజి తరువాయి) తమ గ్రామాల నుంచి ఆటోల్లోనే వస్తున్నారు. నక్కలపేట, దోనూర్, తీగల ధర్మారం, దొంతాపూర్‌ల ద్వారా ఉదయం 8.30 ప్రాంతంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆటోల్లో వస్తున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.800 నుంచి రూ. 1000 వరకు నెలకు భారం పడుతోంది. ఆదర్శ విద్యాలయాల్లో చదువుకోవాలనే తపనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత భారమైనా మోసేందుకు సిద్ధం పడుతున్నారు. నిత్యం ఆటోల్లో రవాణాతో విద్యార్థులపై ఒత్తిళ్లు కూడా బాగా ఉంటున్నాయి. ప్రభుత్వమే రవాణా పరంగా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. విద్యాలయాల్లో వంట గదులు లేక ఆరుబయటే వంటలను చేస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకు పలుమార్లు నివేదికలను సమర్పించినా నిధులు మాత్రం విడుదల చేయడం లేదు. ఈ సందర్భంగా మగ్గిడి ఆదర్శ విద్యాలయం ప్రిన్సిపల్ బుచ్చన్న న్యూస్‌టుడేతో మాట్లాడుతూ.. మగ్గిడి ఆదర్శ పాఠశాలలో చక్కని క్రమ శిక్షణ వాతావరణంలో పాఠశాలను నడిపిస్తున్నామని, ఇప్పటికి రెండు మార్లు వందశాతం ఫలితాలు సాధించాం. తాత్కాలికంగా తాగునీటి సమస్యలను అధిగమిస్తున్నాం రవాణా పరంగా కొన్ని సమస్యలున్నాయని, నక్కలపేట, దోనూర్‌ల మీదుగా మరో బస్సును ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

అవస్థల మధ్యే చదువు

కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో ఆదర్శ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించి పేద విద్యార్థుల కళ్లలో ఆనందం నింపింది. కానీ విద్యార్థులకు కావల్సిన సౌకర్యాల కొరతతో నిత్యం చదువు కోసం వచ్చే విద్యార్థులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. మల్లాపూర్ పాఠశాల భవనాలు ఊరి చివర్లో గుట్టల మధ్య ఏర్పాటు చేయడంతో ప్రధాన రోడ్డు నుంచి పాఠశాల భవనం వరకు సరైన విధంగా దారి లేకపోవడంతో విద్యార్థులు నిత్యం కష్టాలు పడుతున్నారు. సమయానుకూలంగా బస్సులు లేకపోవడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆడాలన్న క్రీడా మైదానం కానీ, క్రీడా సామగ్రి కానీ లేకపోవడంతో ఆటలకు దూరమవుతున్నారు. కోరుట్ల మండలం కల్లూరు శివారులో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలకు వంట గది లేక పాఠశాల ముందు ఆరుబయటనే వండుతున్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కష్టాలను తెచ్చిపెడుతుంది. ఇంటి నుంచి పాఠశాలకు రావాలంటే వివిధ గ్రామాల విద్యార్థులు బస్సుల ఇబ్బందులను తట్టుకోలేక డబ్బులను వెచ్చించి ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించడం నిత్యగండంగా మారింది. భరోసా లేని ప్రయివేట్ వాహనాల్లో విద్యార్థులు నిత్యం అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వానికి లేఖ రాశాం:- వెంకటేశ్వర్లు, డీఈవో

ఆదర్శ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి లేఖ రాశాం. ప్రయోగశాలల ఏర్పాటుకు ఇటీవల నిధులు మంజూరయ్యాయి. ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో చాలా పాఠశాలల్లో బోధన సమస్య తీరుతుంది. ప్రభుత్వ నుంచి నిధులు విడుదలైతే ప్రహరీల నిర్మాణం పూర్తవుతుంది.


మెట్‌పల్లి సబ్‌కలెక్టర్‌గా గౌతమ్



బదిలీ అయిన ముషారఫ్‌అలీ

(మొదటిపేజి తరువాయి) జారీ అయ్యాయి. మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తర్వాత గత డిసెంబరులో ముషారఫ్ అలీ ఫారుఖీ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. పరిపాలనలో తనదైన ముద్ర వేశారు. ఏడాది పదవీ కాలంలో ఆరోపణలు, విమర్శలకు తావివ్వకుండా విపత్కర పరిస్థితులు ఎదురైనా పనులు చక్కదిద్దారు. పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. డివిజన్ కార్యాలయాన్ని 'ఈ' కార్యాలయంగా తీర్చిదిద్దారు. మెట్‌పల్లి, కోరుట్ల పురపాలక సంఘాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవయ్యేలా చూశారు. అక్రమాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి, వారిని ఆయా విభాగాల నుంచి తప్పించారు. పైరవీలకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. అందరి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేశానని సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మెట్‌పల్లితో నాకు అనుబంధం ఎప్పటికీ ఉంటుందని, జిల్లా, డివిజన్ ప్రజలను ఎన్నటికీ మరువనని పేర్కొన్నారు.

తెరపై ఈనాడు



జగిత్యాల

బాలాజీ- ఎంసీఏ/మిడిల్‌క్లాస్ అబ్బాయి
నటరాజ్ - 2 కంట్రీస్
శ్రీనివాస - ఒక్క క్షణం
శ్రీరామ - హలో

మెట్‌పల్లి

లక్ష్మి- ఎంసీఏ/మిడిల్‌క్లాస్ అబ్బాయి
సాయికృష్ణ- 2 కంట్రీస్

కోరుట్ల

లక్ష్మి- ఎంసీఏ/మిడిల్‌క్లాస్ అబ్బాయి
కిన్నెర- హలో

వద్దు వద్దన్నా వినలేదు

● ఫలించని ప్రచారం ● ఇప్పటికే 70 శాతం ఆయకట్టులో వరినాట్లు
● ఆరుతడి పంటలపై రైతుల నిరాసక్తత



కాలువల కింద వరినాట్లు వేస్తున్న కూలీలు

హుజూరాబాద్, న్యూస్‌టుడే

ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు వరి సాగుకే ఆసక్తి చూపుతున్నారు. దిగువ మానేరు జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ప్రస్తుత రబీలో ఆరుతడి పంటలే సాగు చేయాలని అధికారులు ప్రచారం చేస్తున్నారు. రైతులు మాత్రం దీన్ని పట్టించుకోలేదు. ఆరుతడి పంటల సాగుకు దృష్టి సారించడం లేదు. హుజూరాబాద్ డివిజన్‌లో కాలువల కింద ఇప్పటికే 70 శాతం విస్తీర్ణంలో వరినాట్లు వేసి నీటి విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. దీంతో ఆరుతడి పంటలపై అధికారులు చేసిన ప్రచారం ఫలితమివ్వలేదు. దీంతో చివరి ఆయకట్టుకు సాగునీరిందిస్తామని చెప్పిన అధికారులు కనీసం కాలువలకు దగ్గర్లో ఉన్న పంటలకు కూడా సరిగ్గా నీరివ్వలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

ఎస్సారెస్పీ దిగువ మానేరు జలాశయం కింద 1.60 లక్షల ఎకరాలకు సాగునీరివ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకోగా హుజూరాబాద్ డివిజన్-2 పరిధిలోనే అత్యధికంగా 90 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే దిగువ మానేరు జలాశయంలో 14 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఇందులో 6 టీఎంసీలు మిషన్ భగీరథకు కేటాయించగా, రెండు టీఎంసీలు డెడ్‌స్టోరేజీ కింద పోనూ మిగిలిన 6 టీఎంసీలు మాత్రమే రబీ అవసరాలకు విడుదల చేయాలని నిర్ణయించారు. వారబందీ పద్ధతిన ఆరు తడులకు సాగునీరివ్వాలని నిర్ణయించిన అధికారులు ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని చెపుతూ వచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం ఒక టీఎంసీ 10 వేల ఎకరాలకు ఇచ్చే అవకాశం ఉండగా, 6 టీఎంసీలు 60 వేల ఎకరాలకు మాత్రమే ఇవ్వొచ్చు. ఇదీ కూడా ఆరుతడి పంటలకు మాత్రమే. అంటే ఆరు టీఎంసీల నీరు కనీసం 50 వేల ఎకరాలకు కూడా ఇచ్చే పరిస్థితి ఉండదు. కానీ ఇప్పటికే 70 శాతం ఆయకట్టులో వరినాట్లు వేశారు. దీంతో ఆయకట్టు పంటలకు సాగునీరు ఎలా ఇవ్వాలనే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. హుజూరాబాద్ డివిజన్-2 పరిధిలో వాస్తవానికి ప్రతీ రబీలో 10వేల ఎకరాలకు మించి మొక్కజొన్న, ఇతర పంటలు సాగయ్యే పరిస్థితి లేదు. అంటే 60 వేల ఎకరాల్లో వరి సాగు అవుతోంది. దీంతోపాటు ఖరీఫ్‌లో పత్తికి గులాబీరంగు పురుగు, ఇతర తెగుళ్లు ఆశించడటంతో పంటకు నిప్పుపెట్టి కాల్చివేసిన రైతులు ఇపుడు వరిసాగు చేసేందుకు దక్కులు దున్నుతున్నారు. దీంతో వరిసాగు మరికొంత పెరిగే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో చివరి ఆయకట్టుకు నీరిస్తామని ప్రకటించిన అధికారులు కనీసం మొదటి ఆయకట్టుకు కూడా ఇచ్చే పరిస్థితి కనబడటం లేదు. పైగా రోజుకు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీ అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ చివరికి నీరందే అవకాశం ఉండదని రైతులు అంటున్నారు. అందుకే కనీసం రోజుకు 3,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే తప్ప ప్రయోజనం ఉండదని చెపుతున్నారు. పైగా వరిసాగుకు కనీసం ఎనిమిది తడులు (64 రోజులు) నీటిని ఇస్తే తప్ప దిగుబడులు చేతికందవని, ఆరు తడులకు (48 రోజులు) ఇస్తే ఏ మాత్రం సరిపోదని కూడా రైతులు చెపుతున్నారు. మరోవైపు హుజూరాబాద్‌కు ఎగువన 70,254 ఎకరాలు ఉండగా, నీటి లభ్యత ఆధారంగా 40 వేల ఎకరాలకు మించి సాగు నీరివ్వలేమని అధికారులే స్పష్టం చేస్తున్నారు. ఇదీ కూడా ఆరుతడి పంటలకు మాత్రమే. దీన్ని బట్టి హుజూరాబాద్ డివిజన్‌లో 80 శాతం ఆయకట్టులో వరిసాగవుతుండగా, ఏ మేరకు సాగునీరిస్తారో అంచనా వేసుకోవచ్చు. దీనికితోడు కాలువల పరిస్థితి ఆధ్వానంగా ఉండటం, అనేక చోట్ల ఉప కాలువలు, పిల్ల కాలువలు ఆనవాళ్లు లేకుండా పోవడం వంటి సమస్యలు చివరి ఆయకట్టు రైతులకు శాపంగా మారాయి. ఏదిఏమైనా దిగువ మానేరు జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉండగా, ఆయకట్టు రైతులంతా వరిసాగుకే మొగ్గు చూపడంతో సాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం లేకపోలేదు.




వరిసాగుకు దుక్కి దున్నుతున్న రైతు

నేటి నుంచి నీరు విడుదల - శ్రవణ్‌కుమార్, ఎస్ఈ, జీవీసీ-4

ముందుగా ప్రకటించిన విధంగానే ఈనెల 3 నుంచి దిగువ మానేరు ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తాం. వారబందీ పద్ధతిన రోజుకు 2,000 క్యూసెక్కుల చొప్పున ఎనిమిది రోజులు నీటిని విడుదల చేసి ఏడు రోజులు నిలిపివేశాం. ఇది కూడా ఆరు తడులకు మాత్రమే. రైతు అవసరాన్ని బట్టి అవసరమైతే 2,500 క్యూసెక్కులు ఇచ్చే ఆలోచన కూడా చేస్తున్నాం. కాలువల పరిస్థితిని బట్టి చివరి ఆయకట్టుకు సాగునీరందే అవకాశం లేదని హుజూరాబాద్ ఈఈ పోచయ్య తమ దృష్టికి తీసుకువచ్చారు. కాలువల వారీగా ఏ రోజు నీటిని విడుదల చేయాలనే విషయంపై షెడ్యూలు కూడా రూపొందించారు. అయితే తాము మొదటి నుంచి ఆరుతడి పంటలే సాగు చేయాలని చెబుతూ వస్తున్నాం. గ్రామాల వారీగా ప్రచారం కూడా చేశాం. అయినప్పటికి రైతులు వరిసాగుపైనే ఆసక్తి చూపడం సమస్యగా మారింది. ఏదిఏమైనా దిగువ మానేరు జలాశయంలో ఉన్న నీటి లభ్యతను బట్టి మాత్రమే నీటిని విడుదల చేస్తామే తప్ప అంతకుమించి తామేమీ చేయలేం.

జాతర దుకాణాల వేలం ఆదాయం రూ.6.64లక్షలు

రేకుర్తి (కరీంనగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో ఈ నెల 31 నుంచి జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో వివిధ రకాల దుకాణాల ఏర్పాటుకు మంగళవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణంలో వేలం పాట నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చి పోటాపోటీగా వేలం పాడి దుకాణాలను దక్కించుకున్నారు. బంగారం (బెల్లం) దుకాణానికి అత్యధికంగా రూ.3.13లక్షలు, తలనీలాలు రూ.2.12లక్షలు, కొబ్బరి కాయలు రూ.81వేలు, లడ్డూ, పులిహోరా రూ.35,500, కొబ్బకి ముక్కలు రూ.23వేలకు దక్కించుకున్నారు. గత జాతరకంటే రూ.1.62లక్షలు ఆదాయం ఎక్కువగా సమకూరిందని ఈవో అనిల్‌కుమార్ తెలిపారు. వేలం పాటలో జాతర వ్యవస్థాపక ఛైర్మన్ పిట్టల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు శేఖర్, పలువురు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, దేవాదాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



దుకాణలకు వేలం నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది

యువతా మేలుకో..భవిత మీదేనని తెలుసుకో

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: యువతరానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, అవకాశాలు అందిపుచ్చుకొని ఎదగాలని ఆత్మహత్యల నిరోధక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ.కరీం అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు యువత ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్ర సమానమైన మనసు కల్గినవారిపైనే దేశ భవిత ఆధారపడి ఉందని అలాంటి యువత చిన్న చిన్న సమస్యలకే ఆత్మహత్యలు చేసుకోవటం మంచిది కాదన్నారు. యువత ఆశావహ దృక్పథంతో ఉండాలని అప్పుడే దేశం అగ్రపథాన నిలుస్తుందన్నారు. మనో నిబ్బరంతో సమస్యలను ఎదుర్కోవాలని, చనిపోయి సాధించేదేమీ లేదని కుటుంబీకులకు మరింత బాధను మిగిల్చిపోవటమే తప్ప ఏం లాభం ఉండదని పేర్కొన్నారు. వైరాగ్యం ప్రభాకర్ సామాజిక చైతన్య కరపత్రాలను రుపొందించి పంపిణీ చేస్తున్నారు. అందులో ఇది వందో కరపత్రం కావటం విశేషం. ఆత్మహత్యల నిరోధక కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి మహేష్, మానేరు పర్యావరణ సమితి అధ్యక్షుడు తోట లక్ష్మణ్‌రావు, కరీంనగర్ వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తొడుపునూరి లక్ష్మీనారాయణ, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎం.ఎ.కరీం

ఆరుతడి పంటలకు ఎస్సారెస్పీ నీరివ్వాలని డిమాండ్

వెల్గటూరు, న్యూస్‌టుడే: నిబంధనల మేరకు రబీలో రైతులు ఆరుతడి పంటలు వేసుకున్నా వారబందీ ప్రకారం చివరి ఆయకట్టు వరకు సాగునీరంచాల్సి ఉండగా, ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భాజపా ధర్మపురి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నం అంజయ్య ఆరోపించారు. శ్రీరాంసాగర్ జలాశయం డి-83/ఏ, బీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందడం లేదని నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో మంగళవారం రైతులతో కలిసి వెల్గటూరు మండలం రాజారాంపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. డిసెంబరు 25న మొదటి తడి విడుదలైనప్పటికీ రాకుండానే సరఫరా నిలిచిపోయిందని ఆరోపించారు. ఈ నీటిపై ఆధారపడిన రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎల్లంపల్లి జలాశయంలో 20 టీఎంసీల నీరున్నప్పటికీ వాటిని హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి రైతాంగం గురించి పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనల ప్రకారమే ఆరుతడి పంటలు వేసుకున్నా డీ-83 ఏ కాలువ ద్వారా గుల్లకోట, చెర్లపల్లి, కొండాపూర్, తదితర గ్రామాలు, బీ కాలువ ద్వారా రాజారాంపల్లి, ఎండపల్లి, కొత్తపేట, పడకల్, పైడిపల్లి తదితర చివరి ఆయకట్టు వరకు నీరందడం లేదన్నారు. ఎగువ ప్రాంతంలో గండ్లు పెట్టుకున్నా నిర్వహణ లేకుండా పోయిందన్నారు. ఎల్లంపల్లి జలాశయం నీటితో రంగదామునిపల్లి రిజర్వాయర్ నింపి దాని ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కొమ్ము రాంబాబు, సంకోజు తిరుమలాచారి, మారం జలంధర్‌రెడ్డి, బైకని రవిందర్, అమ్ముల నరేష్, దివాకర్, క్యాతం సుధాకర్, తాడ్వాయి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిమల్ల తిరుపతి, బి.నాగరాజు, పొన్నం నరేష్ పాల్గొన్నారు.



రాజారాంపల్లిలో రాస్తారోకో చేస్తున్న భాజపా నాయకులు

ప్రైవేటు ఆసుపత్రుల బంద్ ప్రశాంతం

జేసీకి వినతిపత్రం అందజేత

కరీంనగర్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్‌లో ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. కరీంనగర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్‌హోంలు, రోగనిర్ధరణ కేంద్రాలను మూసివేశారు. దాదాపు 300లకు పైగా ఆసుపత్రులు బంద్‌ను పాటించాయి. కరీంనగర్ ఐఎంఏ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఐఎంఏ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ప్రతినిధులు సమావేశమై మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ జారీ చేసిన బిల్లును తీవ్రంగా ఖండించారు. సమావేశం అనంతరం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ప్రతినిధి బృందం ఐఎంఏ హాల్ నుంచి జిల్లా పాలనాధికారి కార్యాలయానికి వెళ్లి సంయుక్త పాలనాధికారి శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం బిల్లును వెనక్కి తీసుకోవాలని, 11 డిమాండ్లతో కూడిన అంశాలను మెమోరాండంలో పేర్కొన్నారు. సంయుక్త పాలనాధికారిని కలిసిన వారిలో ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు వెంకట్‌రెడ్డి, సత్యసాగర్‌రావు, ఆనంద్, మధుసూదన్‌రావు, ఎం.ఎల్.ఎన్‌రెడ్డి తదితరులున్నారు. కాగా ప్రైవేటు ఆసుపత్రుల బంద్ వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి రోగులు కొందరు ఆసుపత్రుల ముందు పడిగాపులు కాయాల్సి వచ్చింది. బంద్‌వల్ల ఇబ్బందులు తప్పలేవు.



బంద్‌చేసిన ఆసుపత్రి



సంయుక్త పాలనాధికారికి వినతి పత్రం అందచేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

సాయంత్రం నుంచి వైద్యసేవలు

మంగళవారం లోక్‌సభలో, రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం చర్చ జరిగిన తరువాత ఈ అంశాన్ని స్టాండింగ్ కమిటీకి పంపుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బిల్లు ఆమోదం గాకుండా ఉపశమనం రావడంతో ఆసుపత్రుల బంద్‌ను వాయిదా వేసినట్లు అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి మెజారిటీ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు.

ఐఎంఏ సమ్మెకు రిప్స్ మద్దతు

భగత్‌నగర్, న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ను రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) చేపట్టిన దేశవ్యాప్త బంద్‌కు తెలంగాణ మెడికల్ సేల్స్, రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యు) పూర్తిగా మద్దతు ఇస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సంపత్‌రెడ్డి, జెల్ నర్సింహరెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వనూతన విధానంతో వైద్య, ఆరోగ్య రంగాలలో రాజకీయ, వైద్యవృత్తికి సంబంధం లేని ప్రైవేట్ వ్యక్తుల జోక్యం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఆ ప్రకటనలో కోరారు.

జగిత్యాల

నూతన కాలమానిని ఆవిష్కరణ

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానినిని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నలువాల రాజేంద్రప్రసాద్, కొత్తకొండ సత్యనారాయణ, టి.లక్ష్మినారాయణ, వి.గిరీష్ కుమార్, ఎ.శంకర్, ఎం.బాపు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారుడు

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఈనెల 3 నుంచి విశాఖపట్నంలో నిర్వహించనున్న జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు శాతవాహన విశ్వవిద్యాలయం తరపున జగిత్యాలకు చెందిన బుర్ర మనోజ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌వీ కళాశాల ఛైర్మన్ ఎం.నవీన్‌రెడ్డి, మునిందర్‌రెడ్డి తదితరులు మనోజ్‌ను అభినందించారు.

యువ చేతనం... స్వచ్ఛత చైతన్యం

రామాజిపేటలో ఎన్.ఎస్.ఎస్ శిబిరం

రాయికల్, న్యూస్‌టుడే: పల్లెలు దేశానికే పట్టుకొమ్మలని పాఠాలలో చదవడమే కాదు ఆ పల్లెల్లో వాస్తవిక పరిస్థితులను పరిశీలించి తమ వంతు సామాజిక సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు విద్యార్థులు. ప్రతి ఏడాది గ్రామీణ ప్రాంతాలలో వారం రోజులు శిబిరం నిర్వహించి సమాజ సేవతో గ్రామాభివృద్ధికి సర్వేలు చేసి ఊతం ఇస్తున్నారు. రాయికల్ మండలంలోని రామాజిపేట గ్రామంలో ఎన్.ఎస్.ఎస్. శిబిరంలో వలంటీర్ల మనోభావాలు వారి సేవానిరతిపై 'న్యూస్‌టుడే' కథనం.

రాయికల్ మండలంలోని రామాజిపేట గ్రామంలో గత నాలుగు రోజులుగా 45 మంది ప్రైవేటు కళాశాల ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు శిబిరం ఏర్పాటు చేశారు. 22 మంది బాలికలు 23 మంది బాలురు ప్రతి దినం గ్రామంలోని పాఠశాలల ఆవరణలతో పాటు వీధులను శుభ్రపరచడంతో పాటు మొక్కల పెంపకానికి రక్షణ కంచెలు ఏర్పాటు చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాల భవనం వినియోగంలోకి తీసుకువచ్చారు. గ్రామంలో మరో మూడు రోజులు ఇంటింటా సర్వే చేసి మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు పాఠశాలకు వెళ్లని విద్యార్థుల వివరాలు సేకరించనున్నారు. గ్రామాభివృద్ధి కోసం తమవంతు చేయూతను అందించేందుకు కృషి చేస్తామని విద్యా వనరులు ప్రతి విద్యార్థికి అందేలా చూస్తామని వలంటీర్లు పేర్కొంటున్నారు. శిబిరాల్లో చదువుతో పాటు సమాజ సేవ అలవడుతుందని ఆనందంగా ఉందని యువతి యువకులు తమ అభిప్రాయాలు 'న్యూస్‌టుడే'తో ఇలా వెల్లడించారు.



రామాజిపేటలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న యువతి, యువకులు



సామాజిక సేవలో సంతృప్తి –ధర్మరాజు, విద్యార్థి

సామాజిక సేవ చేయడంలోని సంతృప్తి వర్ణించలేనిది. ప్రజలకు నిత్యం ఉపయోగపడే ఆసుపత్రులు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలు శుభ్రం ఉంచడానికి ప్రభుత్వంపై ఆధారపడటం కంటే అందరూ స్వచ్ఛందంగా పాల్గొంటేనే మంచి ఫలితాన్నిస్తుంది. గ్రామంలో సేవ చేయడం ఆనందంగా ఉంది. మూడేళ్లుగా ఎన్.ఎస్.ఎస్ శిబిరాల్లో పాల్గొని గ్రామాల్లో సేవ చేస్తున్నా.



యువతరం సంకల్పించాలి –రాజశేఖర్, విద్యార్థి

గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పోరాటానికి యువతరం సంకల్పించాలి. పరిసరాలతో పాటు పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామస్థులకు కావాల్సిన మెరుగైన సౌకర్యాలపై యువత దృష్టి సారించడంతో పాటు నాయకులతో మాట్లాడి సమస్యల సాధనకు యువత కృషి చేయాలి. యువతతో సంకల్పంతోనే గ్రామాల్లో సమస్యలు తొలగిపోతాయి.



సర్వేతో గ్రామాభివృద్ధికి ప్రణాళిక –ప్రవళిక , విద్యార్థిని

గ్రామంలో ఇంటింటా సర్వే చేస్తున్నాం. ప్రతి ఇంటికి వెళ్లి మౌలిక వసతులతో పాటు విద్య తదితర అంశాలపై సమాచారం సేకరిస్తున్నాం. ఈ సర్వే నివేదిక ఆధారంగా గ్రామంలో నిరక్షరాస్యులు పాఠశాలకు వెళ్లని చిన్నారులను గుర్తించి పాఠశాలకు పంపే అవకాశంతో పాటు స్వచ్ఛ భారత్ లక్ష్యంగా మరుగుదొడ్ల నిర్మాణానికి నివేదిక గ్రామాభివృద్ధికి తోడ్పడుతుంది.



వారం రోజులు సేవకే అంకితం –శరణ్య, విద్యార్థిని

ప్రతి ఏడాది ఎన్.ఎస్.ఎస్ ద్వారా మూరుమూల గ్రామాల్లో శిబిరాలను నిర్వహించడంతో ప్రతి ఏటా పాల్గొంటున్నాం. ఓ వైపు చదువుతో పాటు కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ద్వారా సేవా భావం అలవడుతోంది. ప్రతి ఏడాది వారం రోజులు గ్రామాల్లో సేవకే అంకితమయ్యాం. మహిళలు సమాజ సేవలో ముందుండి ఆదర్శంగా నిలవాలి.



రంగవల్లులు వేస్తున్న ఛైర్‌పర్సన్ తదితరులు

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పించండి

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు పట్టణవాసులు ప్రాధాన్యమివ్వాలని ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ఆరోవార్డులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో చెత్తను తొలగించిన ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు రంగవల్లులు వేసిన అనంతరం మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు సిటిజన్‌బడ్డీ యాప్‌ను వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సంపత్‌కుమార్, వొల్లం లక్ష్మి, కొండ్ర విజయలక్ష్మి, బండారి వాణి, శానిటరీ అధికారి వేణుమాధవ్ పాల్గొన్నారు.



అశోక్‌రాజ్‌ను సన్మానిస్తున్న జిల్లానాయకులు

అందరి సహకారంతోనే లక్ష్యసాధన

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: పశుసంవర్థక శాఖలోని అధికారులు, సిబ్బంది సంపూర్ణ సహకారంతోనే గొర్రెల పంపిణీలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆ శాఖ జిల్లా అధికారి డాక్టర్ కె.అశోక్‌రాజ్ పేర్కొన్నారు. ఉపసంచాలకునిగా పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా పూర్తిస్థాయి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్‌రాజ్‌ను మంగళవారం తెలంగాణ నాన్‌గెజిటెడ్ వెటర్నేరియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొండయ్య, కార్యదర్శి రాజేందర్, కోశాధికారి ఎం.నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్, రాజేశ్, దైవవీణ, పోచయ్య, నాయకులు నారాయణ, అజయ్‌ఖాన్, కమలాకర్, స్రవంతి, మనోహర్, సురేశ్, యశ్వంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండలం రంగపేట, నాగునూర్, లచ్చక్కపేట పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి కొత్త వంశీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, ఎస్టీయూ మండల అధ్యక్షుడు వెంకటేశ్, రాజగోపాల్ పాల్గొన్నారు.

ఈద్గా స్థలం కాపాడాలి

జగిత్యాల, న్యూస్‌టుడే: రాయికల్ మండల కేంద్రంలో కబ్జాకు గురైన ఈద్గా స్థలాన్ని కాపాడాలని ముస్లిం మత పెద్దలు మంగళవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి వచ్చి ఆర్డీవో డాక్టర్ నరేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. మైనారిటీలకు చెందిన భూమిని ఒకరు ఆక్రమించుకున్నారని కబ్జా నుంచి విడిపించి తమకు అప్పగించాలని వారు కోరారు. మైనారిటీ అధ్యక్షుడు ఆరిఫ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యుడు షంషీర్, మున్ను, రహీం, సాదిక్, ఖలీల్, షాకీర్, చాంద్, ముర్‌సత్ తదితరులున్నారు.

ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలి

జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు

జగిత్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే: వ్యాయామ ఉపాధ్యాయులు తమ బాధ్యతగా ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానినిని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెటా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్, రాష్ట్ర సంఘం బాధ్యులు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి మురళి, జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అజయ్, విజయ్, వేణు, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

అయిదు రోజులైనా చర్యలేవీ?

జగిత్యాల విద్యానగర్: అయిదు రోజులైనా మల్లాపూర్ ఘటన కారకులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పురపాలక ఉపాధ్యక్షుడు సిరాజుద్దిన్ మన్సూర్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఘటన జరిగి అయిదు రోజులవుతున్నా ప్రభుత్వం, పోలీసుశాఖ నుంచి స్పందన లేదని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, కేవీపీఎస్, టీసీపీఐ, పీఎఫ్ఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేశ్, కాయితి శంకర్, ఎం.డి.షఫీ, నక్క విజయ్, పీఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ అహద్ పాల్గొన్నారు.

హస్నాబాద్‌లో ఉచిత వైద్యశిబిరం

హస్నాబాద్(జగిత్యాల గ్రామీణం): జగిత్యాల మండలం హస్నాబాద్‌లో మాక్స్‌క్యూర్ ఆస్పత్రి వైద్యులచే మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తెరాస యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి బత్తుల గంగు, తెరాస నాయకుడు అజిత్‌రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల విమర్శలు అర్థరహితం

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: జగిత్యాలకు కాంగ్రెస్ నాయకుల రూపంలో చీడ పట్టుకుందని తెరాస నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 24 గంటల విద్యుత్తు సరఫరా నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు అర్థరహితమని అన్నారు. తెరాస మేనిఫెస్టోతోపాటు కేసీఆర్ జగిత్యాల సభలోనూ ఇచ్చిన హామీ మేరకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేపట్టారన్నారు. తాగు, సాగునీటికి ప్రాధాన్యం కల్పిస్తున్న సీఎం కేసీఆర్ చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని 24 గంటల విద్యుత్తు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది జీర్ణించుకోని కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఎకరానికి నీరివ్వని కాంగ్రెస్ నాయకులు రైతుల్ని రెచ్చగొట్టేవిధంగా మాట్లాడితే ప్రజలు నమ్మరన్నారు. సమావేశంలో తెరాస నాయకులు రౌతు గంగాధర్, పడాల తిరుపతి, నక్కల రవిందర్‌రెడ్డి, జుంబర్తి శంకర్, దమ్మని బాలముకుందం పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న సంజయ్

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

జగిత్యాల పట్టణం : ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 3.40 లక్షల విలువైన చెక్కులను తెరాస నియోజకవర్గ బాధ్యులు సంజయ్‌కుమార్ మంగళవారం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు గట్టు సతీష్, అయిల్నేని వెంకటేశ్వర్‌రావు, రాచర్ల విజయ్, కచ్చు లత, శ్రీమంజరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

భూపతిపూర్(రాయికల్): మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని యువమిత్ర అంబేడ్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కేజీరాం, ఉపాధ్యక్షులుగా నెల్లూరి భూమేష్, ప్రధాన కార్యదర్శిగా అరిగడ్డి చంద్రయ్య, కార్యదర్శులుగా ఇంద్రాల ఆశయ్య, కొమ్ము మహేష్, మండల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రామాజిపేట(రాయికల్) : మండలంలోని రామాజిపేట గ్రామంలోని అంబేడ్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బెక్కం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా బెక్కం లింగం, కార్యదర్శిగా బద్ది రాజేష్, కోశాధికారిగా మంద అశోక్, సలహాదారులుగా బెక్కం సుదర్శన్, కండ్లపల్లి రాజు, శేఖర్, సాయి ఎన్నికయ్యారు.

విద్యార్థి వికాసమే దేశాభివృద్ధికి పునాది

రాయికల్, న్యూస్‌టుడే: విద్యార్థి వికాసమే దేశాభివృద్ధికి పునాది అని శిక్షకులు ఓమోజి అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల, రాయికల్ ఉన్నత పాఠశాలలో ఆలయ వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ఏకాగ్రతతో పాటు క్రమశిక్షణ కొరకు చేయాల్సిన చిట్కాలను సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొప్పుల గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 52944, 80085 52966
ప్రతిరోజూ ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

జగిత్యాల

తెరాస భవన్‌కు స్థల పరిశీలన

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల ధరూర్ క్యాంపులోని తెరాస భవన్‌కు మంగళవారం ఆర్డీవో డాక్టర్ గంటా నరేందర్ స్థల పరిశీలన జరిపారు. కార్యాలయానికి అవసరమైన ఎకరం భూమి కావాలన్న ప్రతిపాదన మేరకు స్థలాన్ని గుర్తించారు. గిర్దావర్ రాజేందర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
CELL: 7702299380, 7680091013

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

కలెక్టర్ డాక్టర్ శరత్

జగిత్యాల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతలు మంగళవారం కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చెత్త కోసం రిక్షాలు వినియోగించి డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. హరితహారం కింద నాటిన మొక్కల సంరక్షణకు శ్రద్ధ చూపాలని ప్రతి బుధవారం వాటర్ డే నిర్వహించాలన్నారు.



కలెక్టర్‌ను కలిసిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతలు

పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు. వై.నవీన్‌రావు, కార్యదర్శి వి.ఎల్.ఎన్.చారి, ఉపాధ్యక్షులు కె.రాజేంద్రప్రసాద్, భూమేశ్వర్, సంయుక్త కార్యదర్శులు ఎస్.రాంకిషన్‌రావు, టి.వాసవి, కోశాధికారి బి.నిరంజన్ తదితరులున్నారు.

కలెక్టర్, జేసీని కలిసిన జిల్లా అధికారులు

జగిత్యాల: జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, సంయుక్త కలెక్టర్ బి.రాజేశంను కలిశారు. దాదాపు అన్ని శాఖల అధికారులు వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వైద్య, వ్యవసాయ సహకార, మంచినీటి నీటివిభాగ, ఖజానా అధికారులు డాక్టర్ సుగంధిని, భాగ్యలక్ష్మి, రామానుజాచారి, రాంచందర్, శ్రీనివాస్‌రావు, ఉప వైద్యాధికారి జైపాల్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్.ఇ.శ్రవన్‌కుమార్, డీఈ కిష్టయ్య, ఏడీఈ అనిల్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేంద్రప్రసాద్, సబ్ జైలర్ ప్రేంకుమార్, జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్, రైస్‌మిల్లర్లు తదితరులు కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన మార్క్‌ఫెడ్ ఛైర్మన్

జగిత్యాల: రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి మంగళవారం జగిత్యాలకు వచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ అనంతశర్మను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వల్లంపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు వొద్దినేని హరిచరన్‌రావు ఉన్నారు.



కలెక్టర్‌తో జిల్లా అధికారులు

జిల్లాలోనిక ముగ్గురు పురపాలక కమిషనర్లు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ఎ.శరత్‌ను కలిశారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి పురపాలక కమిషనర్లు సంపత్ కుమార్, వాణిరెడ్డి, ఆయాజ్ కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



రాయికల్‌లో వైద్య సిబ్బందికి శిక్షణ కల్పిస్తున్న అధికారులు

గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల వివరాలను ఎ.ఎన్.ఎం లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అందుకు ఆన్సోల్ అప్లికేషన్‌ను వినియోగించాలని మండల వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు మంగళవారం జిల్లా శిక్షకులు ధనుంజయ్, శంకర్‌లు ట్యాబ్‌లో ఆన్సోల్ అప్లికేషన్ వినియోగించి వివరాలను నమోదు చేసే పద్ధతిని వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్వైజర్లు శ్రీధర్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛను విధానంతోనే ఉద్యోగులకు ప్రయోజనం

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: పాత పింఛను పునరుద్ధరణకు ఈనెల 7న గజ్వేల్‌లో ఆయుత ధర్మ దీక్షను నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం గోడపత్రికను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హన్మంతరెడ్డిచే ఆవిష్కరింపజేశారు. కార్యక్రమరాష్ట్ర సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి నర్సయ్య . వేల్పుల గంగారాజం, దొంతి సతీష్, చిలువేరి విజయ్, అభయ్‌రాజ్, రమేష్, మల్లేశం, అల్లాఉద్దీన్, అరవింద్, విజయ్, మహేష్ పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో ప్రథమ శ్రేణిలో నిలపాలి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: రానున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో రాయికల్ మండలాన్ని ప్రథమ శ్రేణిలో నిలపాలని జడ్పీటీసీ సభ్యురాలు గోపి మాధవి, తహసీల్దార్ హన్మంతరెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ ఉపాధ్యాయ సంఘం కాలమానిని స్థానిక సర్పంచి తురగ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శ్యాంసుందరాచారితో కలిసి వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి వోడ్నాల రాజశేఖర్ పాల్గొన్నారు.



అందిస్తున్న ఎస్సై, ఆటోడ్రైవర్

ఆటోడ్రైవర్ నిజాయతీ

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాలకు చెందిన ఆటోడ్రైవర్ గడ్డం శ్రీనివాస్ తన నిజాయతీని చాటుకున్నాడు. మంగళవారం కొత్తబస్టాండ్‌లో శ్రీనివాస్‌కు పర్సు దొరకగా ఆటో యూనియన్ నాయకులతో వచ్చి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజయ్యకు అప్పగించారు. పర్సులోని వివరాల ఆధారంగా జగిత్యాలకు చెందిన నవ్వోతు ప్రశాంత్‌గా గుర్తించి అతన్ని పిలిపించి పర్సును అప్పగించారు. అందులో రూ. 1900 నగదు, ఆధార్, ఓటరు, ఎన్నికల గుర్తింపు కార్డు ఉండగా ఆటోడ్రైవర్ శ్రీనివాస్ నిజాయతీకి ఎస్సై అంజయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ తరపున డ్రైవర్ శ్రీనివాస్‌కు రూ. 500 నగదు పారితోషికం ఇచ్చారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు ద్యావర శ్రీనివాస్, ఎం.డి.పాషా, బొల్లి శేఖర్, అబ్దుల్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా విధుల్లో చేరిన రాజయ్య

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణ ఎస్సైగా నియమితులైన రాజయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మెట్‌పల్లిలో ట్రాఫిక్ ఎస్సైగా పనిచేస్తున్న రాజయ్య బదిలీపై జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు.

సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: కుల వృత్తులను ప్రోత్సహించేందుకు సంక్షేమ కార్యక్రమాలు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల మండలం జాబితాపూర్‌లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈతవనం కోసం రూ.లక్ష నిధులతో బోరుబావి, మోటారు, కుమ్మరి సంఘం భవనం నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈతవనం పెంపుతో గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని కాంగ్రెస్ హయాంలోనే సొసైటీలను ఏర్పాటు చేసి వారికి చెట్లపై హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. ప్రభుత్వం గీత కార్మికుల కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరం ముందన్నారు. కార్యక్రమంలో సర్పంచి నీలం లక్ష్మి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు గంగం మహేష్, మారు గంగారెడ్డి, ధర్మారం సర్పంచి యాగండ్ల మల్లేశం, గర్వందుల నరేష్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తీరనున్న సాగునీటి వ్యథ

బీర్‌పూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం సాగునీటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించటంతో రైతుల బాధలు తొలగుతున్నాయని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని తుంగూరులో గ్రామ ఎర్రచెరువు కాలువ నిర్మాణానికి నిధులు, నిరంతరం విద్యుత్తు సరఫరాపై సంబరాలు జరుపుకున్నారు. సీఎం, ఎంపీల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచి ముక్క శంకర్, ఉపసర్పంచి ఆడెపు మంజుల, దోసారపు బుచ్చన్న, వసంతరావు, చుక్క రమేష్, పిప్పల్ల గంగరాజం, మిట్టపల్లి రామన్న తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్తు రైతులకు వరం

రాయికల్ పట్టణం: వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతులకు అందించిన వరమని మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఉదయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలకవర్గం సభ్యులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కుంట గంగారెడ్డి, వోరుగంటి మోహన్‌రావు, కాయితి సంజీవ్, తిప్పిరెడ్డి నర్సిరెడ్డి, చిన్న కిష్టయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

కోరేగాం ఘటన అమానుషం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: కోరేగాంలో జరిగిన దాడి ఘటన అమానుషమని జాతీయ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దం ప్రకాశ్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు. అయిదు వందల మంది దళిత సైనికులు ముప్పయి వేల మంది పేశ్వా సైనికులను ఎదిరించి వారిని తిప్పిపంపిన సంఘటన జరిగి రెండు శతాబ్దాలు గడిచిన సందర్భంగా విజయోత్సవం జరుపుకునేందుకు తరలి వెళ్లిన దళిత కార్యకర్తలపై దాడి చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కోరేగావ్‌లో దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ కన్వీనర్ కాయితి శంకర్ ఒక ప్రకటనలో కోరారు.

భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా రాయికల్ మండల కేంద్రానికి చెందిన బోడ్డు మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు బాజోజీ భాస్కర్ మంగళవారం మోహన్‌రెడ్డికి అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మోహన్‌రెడ్డి నియామకంపై మండల భాజపా అధ్యక్షుడు తురగ శ్రీధర్, కుర్మ మల్లారెడ్డి, గాజెంగి అశోక్, రాంచంద్రం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా గోదా కల్యాణం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులోని శ్రీకోదండరామాలయంలో ధనుర్మాస పౌర్ణమి సందర్భంగా మంగళవారం గోదా రంగనాయకుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గాజులతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌరిశెట్టి హరీష్, సురేశ్‌రెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

యువతిపై అత్యాచారం

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల మండలం హస్నాబాద్ శివారు అటవీ ప్రాంతంలో అయిదు రోజులక్రితం గుర్తుతెలియని యువతిపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యువతీ యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వంశీ, శ్రీనివాస్, రాజు అనే యువకులు బెదిరించి యువతిని అడవిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పట్టణ సీఐ ప్రకాశ్ తెలిపారు. ఈ మేరకు గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

ప్రైవేటు ఆస్పత్రుల మూసివేత

జగిత్యాల, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ప్రైవేటు ఆస్పత్రులు మూసి వేయాలన్న పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆస్పత్రులు మూసి వేశారు. ప్రైవేటు ఆస్పత్రులపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని వైద్యులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ పరిపాలనాధికారి కుందారపు మహేశ్వర్‌కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి, వైద్యులు మోహన్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి, రామకృష్ణ, భిక్షపతి, సుమన్, పద్మిని, కనకదుర్గ తదితరులున్నారు.



కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇస్తున్న వైద్యులు

సేవలో యువత ముందుండాలి

రామాజీపేట(రాయికల్), : సమాజ సేవలో యువత ముందుండాలని ప్రముఖ నిర్మాత, దర్శకుడు రాజేంద్ర అన్నారు. మంగళవారం రామాజీపేట గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ శిబిరం ఆయన పరిశీలించారు. రాజేంద్రను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు ఏశాల గంగారెడ్డి, సర్పంచి వాసరి రవి, అశోక్, ఎనుగంటి రవి తదితరులున్నారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

ప్రముఖ కంపెనీ యందు బిస్కెట్స్, నామికిన్స్, రస్కు, మార్కెటింగ్ చేయుటకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలో మండలాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్ర॥ 96666 77714, 99897 36231.

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

40 సంవత్సరాలు చరిత్ర కలిగిన MNC (Multi National Company) లో డిస్ట్రిబ్యూటర్లుగా గొప్ప అవకాశం. For Health & Wealth (No Investment). ✆ 95027 14027.

BUSINESS OFFER

PUTHRA A&M ప్రైలి॥ కంపెనీకి మీ ప్రాంతంలో ప్రాంచేజీలు ఏర్పాటుకై సంప్ర: visit: www.mycashinon.com Wanted Sales Exe 93948 47777, 040 - 48507777

జిల్లాల వారిగా "Clean x" కంప్రెస్డ్ నాప్కిన్స్ (Napkins) శాంపిల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం. ఇంట్రెస్టెడ్ పార్టీస్ Call: 8099089989/ 8008686993

SOLAR PRODUCTS

సోలార్, గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాల కొరకు Renew Eenergy Solution మీకు Solar loan ప్రభుత్వ రాయితీతో అందించబడును. సెల్: 86390 19963.

COMPUTER EDUCATION

New year 2018 Spl. ఆఫర్ PGDCA, టాలీ, డాటా ఎంట్రీ 3 కోర్సులు 995/-, any కోర్సు 395/-. ఈ ఆఫర్ 1st to 10th వరకు మాత్రమే. VLC కంప్యూటర్స్: 1. Opp: సివిల్ హాస్పిటల్ 2. Opp: శివానీ డిగ్రీ, PG కాలేజ్, MM తోట, KNR. Cell: 94949 91386.

MARRIAGE SERVICES

వైశ్య 1వ, 2వ పెళ్ళి సంబంధాల పరిచయ వేదికలు ప్రతినెల నిర్వహణ. కమీషన్ లేకుండా కేవలం రిజిస్ట్రేషన్ ఫీజుతో సుమంగళి సేవా సంస్థ, నిజామాబాద్. ✆: 9246913222.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

సాయిదుర్గ జ్యోతిష్యాలయం. ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. ఒక్క ఫోన్ కాల్ ద్వారా పరిష్కారం చూపబడును. Cont: 8073032626

REAL ESTATE

HOUSE FOR SALE

కరీంనగర్ స్మార్ట్‌సిటీ పరిధిలో నూతనంగా అత్యాధునికంగా నిర్మించిన గృహము G+4 నాల్గు అంతస్థుల భవనము పార్కింగ్ లిఫ్ట్ వసతి కల్గినది అమ్మబడును. సంప్ర: 98663 06906, 83741 75641.

COMMERCIAL SPACE FOR SALE

Building for Sale: Commercial Building Ground + 3 Floors 473 Sq. Yds. Complete Builtup area 20000 Sft. Heart of Karimnagar City. Civil Hospital Chowrasta Main Road, Karimnagar presently Running Hospital for rent 2.5 Lakh per Month. Interested Parties Contact: Cell: 99514 14512 / 91211 94009, 98486 98239.

JOBS

Wanted Teachers to Teach Bio-Sci (VI-X), Eng (I-V), Eng Pre-Primary Fluency in English Must Free Transport. Cont: 95056 29580, 99496 78451.

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Karimnagar, Warangal. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 91007 78563/ 99890 27755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

Training in Practical Accounts with Inventory in Tally erpa Incomtax, GST, TDS, M.S.Office Internet & Online Tax Payments etc, with Job Cont: Star Computer Education, 98482 15050.

Walk-in-Interview: Tally, PGDCA Faculty 1 Teacher Training Faculty 2 Spoken English Faculty 3 Councilar (Female) Graduation min 2 years Exp. 98482 15050.

కరీంనగర్ జిల్లాలోని గ్రానైట్ క్వారీలకు, హాస్పిటల్స్‌కు, సెక్యూరిటీగార్డ్‌లు కావలెను. గ్రానైట్‌లో 8500+ రూం+ ఫుడ్ ఫ్రీ. ఆధార్, ఫోటో, బ్యాంక్ ఖాతాతో కలవండి. సన్‌రైస్ హాస్పిటల్, రఘురాం. 96668 77880.

సెక్యూరిటీ గార్డ్స్ హాస్పిటల్, షాపింగ్‌మాల్, గ్రానైట్స్, కాలేజీల వద్ద కరీంనగర్, హైదరాబాద్‌లో పని చేయుటకు కావలెను. హిమబిందు సెక్యూరిటీ సర్వీస్. సెల్: 93908 49903.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+భోజనం+వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 99663 10431 / 77990 87387

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ బాయ్స్ (డిగ్రీ+ టూవీలర్), రిసెప్షనిస్ట్ (F) డిగ్రీ+ కంప్యూటర్ నాలెడ్జ్ అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్ (MLT) స్వయంగా సంప్ర: సుభాష్‌నగర్, కరీంనగర్.

కరీంనగర్ పట్టణంలో ప్రముఖ ఎడ్యుకేషన్ సంస్థలో పనిచేయుటకు ఇంగ్లీష్ ఫ్యాకల్టీ, రిసెప్షనిస్ట్‌లు అర్జెంట్‌గా కావలెను. 83282 94145, 81860 88133.

Bharti Axa Life Insurance (Airtel Group) నందు పనిచేయుటకు Sales Manager's కావలెను (4 Jobs) Degree, Age: 25 to 40 సం॥ Salary: 20,000- 30,000. Cont: 93901 05445, 79812 82086.

MARKETING / SALES

Start Your Business. Imported & Organic Products. Best Career in Karimnagar. 9000100080/ 9014533344.

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. Ph: 7799893899.

State Bank of India & Life Insurance కు అడ్వైజర్స్ కావలెను. Rtd ఉద్యోగులు, సహార LIC, Postal, Chits & Financial కంపెనీలో Marketing చేసిన వారికి ప్రాధాన్యత. Cell: 95500 47203.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 285/- Only
Colour Rs. 335/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Karimnagar:
99590 97631
80087 09949
80087 09947





కార్గిల్ చౌరస్తా దుకాణాల సముదాయం వద్ద జెండా వందనం



టిఫిన్ సెంటర్ వద్ద...



జాతీయ రహదారిపై అయ్యప్ప దీక్షాపరుడు..

నిత్య జనగణమనకు 'వందనం'

కోరుట్ల, న్యూస్‌టుడే: కోరుట్లలో జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం 9 గంటలకు నిశబ్దంగా మారింది. ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయ గీతాలాపనతో వందనం చేసి, దేశభక్తిని చాటారు. కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య జనగణమనలో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటలకు జనగణమనకు ముందు మైకులో 20 సెకన్లు సైనిక వాయిద్యాం రాగా స్థానికులు అప్రమత్తమయ్యారు. కార్గిల్ చౌరస్తా నుంచి నంది చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన మైకుల్లో 57 సెకన్లు జాతీయగీతం అలపించగా జాతీయ రహదారిపై ఎక్కడివారు అక్కడే నిలబడి వందనం చేశారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయిలాపూర్‌రోడ్ వద్ద, హమాలీ కార్మికులు, వ్యాపార దుకాణదారులు అక్కడే నిలబడగా, ద్విచక్రవాహనదారులు, పాదచారులు, హోటల్‌లో టిఫిన్ చేసేవారు, పండ్ల వ్యాపారస్థులు ఉన్న చోటే ఉండి వందనం చేస్తూ జాతీయభావాన్ని పెంపొందించారు. మొదటిరోజు కొందరికి అవగాహన లేక ఏం జరుగుతుందో తెలియక అలాగే చూస్తుండిపోయారు.



ద్విచక్రవాహనంపై ఉండి ఇలా...



వాకర్స్ అసోసియేషన్ సభ్యులు...

కిషోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజనకు ఎంపిక

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి సంబంధించిన విద్యార్థి జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ కనబరిచాడు. కేంద్ర ప్రభుత్వం విజ్ఞాన శాస్త్రాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహించే ఇంటర్వ్యూకు కడారు జశ్వంత్ రెడ్డి ఎంపికయ్యాడు. ఏటా కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కిషోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన (కేవీపీవై)పరీక్ష నిర్వహిస్తుంది. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఉన్నత విద్యకు ప్రోత్సాహకం అందజేస్తుంది. శాస్త్ర విజ్ఞానానికి సంబంధించి ప్రతిభ, పరిశోధనాభిరుచి గల విద్యార్థులను గుర్తించి పరిశోధన దిశగా ప్రోత్సహించడం వలన దేశ శాస్త్ర సాంకేతికాభివృద్ధిలో విద్యార్థులను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో కేంద్రం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ఇంటర్వ్యూ తర్వాత తుది దశలో ఎంపికైన విద్యార్థులకు డిగ్రీ చదివే వరకు మూడేళ్లు నెలకు రూ.5 వేలు, ఇతర నిధుల కింద సంవత్సరానికి రూ.20 వేలు లభిస్తుంది. పీజీ చదివే కాలంలో రెండేళ్లు నెలకు రూ.7వేలు, సంవత్సరానికి కంటిజెన్సీ నిధుల కింద సంవత్సరానికి రూ.28వేలు కేంద్రం సమకూర్చుతుంది. అంతే కాకుండా కేవీపీవై ఉపకార వేతనం పొందిన విద్యార్థులకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు వంటి జాతీయ సంస్థల్లో నేరుగా ప్రవేశం లభిస్తుంది. అలాగే ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు కోటా ఉంటుంది. ఉద్యోగ నియామకాల్లోనూ ప్రత్యేకంగా పరిగణిస్తారు. జశ్వంత్ రెడ్డి ఎంపికపై తల్లిదండ్రులు కడారు సురేందర్ రెడ్డి (డిగ్రీ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు), కృష్ణవేణి (ఉపాధ్యాయురాలు) హర్షం వ్యక్తం చేశారు.



జశ్వంత్‌రెడ్డి

రాయితీపై ఎల్ఈడీ దీపాలు

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే: విద్యుత్ పొదుపును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం గృహావసరాలకు రాయితీపై ఎల్ఈడీ దీపాలను సరఫరా చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జి.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి జిల్లాకు 25వేల చొప్పున దీపాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈనెల 1 నుంచి దీపాల అమ్మకం ప్రారంభం అయిందన్నారు. 9వాట్ల ఫిలిప్స్ ఎల్ఈడీ దీపం ఒక్కటి రూ.65లకు నెడ్‌క్యాప్ కార్యాలయంలో లభిస్తుందన్నారు. ఇవి బహిరంగ మార్కెట్‌లో రూ.130వరకు విక్రయిస్తున్నారని తమ సంస్థ ద్వారా విక్రయించే దీపాలకు మూడేళ్ల వారంటీ వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకొని విద్యుత్ పొదుపునకు సహకరించాలన్నారు. వివరాలకు 0878-2261978 (నెడ్‌క్యాప్ కార్యాలయం) ఫోను నంబరులో సంప్రదించాలని సూచించారు.

సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తులు

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల కరీంనగర్‌లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు ఇన్ లైబ్రరీ అండ్ కమ్యూనికేషన్ సైన్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.నితిన్, కోర్సు సమన్వయకర్త జి.కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులని, డిగ్రీ, పీజీ అర్హత గల వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహించి కోర్సులో ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 18వ తేదీ వరకు ఎస్సారార్ కళాశాల గ్రంథాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9949765315 ఫోను నంబరులో సంప్రదించాలని సూచించారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ మూడో సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. మూడో సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 18,159 మంది విద్యార్థులకు 572 మంది గైర్హాజరు కావడంతో 17,587 మంది పరీక్ష రాశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. పరీక్షల నేపథ్యంలో పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ వి.రమేశ్, ఉప నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్‌లు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.



పరీక్ష కేంద్రంలో పరీక్షల నియంత్రణాధికారి

కేసీఆర్ చిత్రపటానికి విద్యుత్తు ఉద్యోగుల క్షీరాభిషేకం

భగత్‌నగర్, న్యూస్‌టుడే: వ్యవసాయానికి జనవరి 1 నుంచి 24గంటల విద్యుత్తుతోపాటు ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించినందుకు ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ అధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లోని ఎస్ఈ కార్యాలయంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఈ మాధవరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడితే అంధకారంలోకి పోతుందని భయాందోళనలకు గురిచేశారని, కానీ వ్యవసాయానికి 24గంటలపాటు విద్యుత్తు ఇచ్చేస్థాయి మన రాష్ట్రం మూడు సంవత్సరాల్లోనే చేరుకుందన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికత, దూరదృష్టితో అసాధ్యమనుకున్న దాన్ని సుసాధ్యం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక జిల్లాలో రూ.300కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని, దీనిలో భాగంగా 50 కొత్త విద్యుత్తు ఉప కేంద్రాలు, కొత్తగా 33కేవీ విద్యుత్తులైన్లు నిర్మించారని గుర్తుచేశారు. మౌళిక సౌకర్యాలను భారి ఎత్తున అభివృద్ధి చేసుకోవటంతోనే పరిశ్రమలతో పాటు వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్తు సరఫరా ఇవ్వగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యుత్తు ఉద్యోగులకోసం ప్రత్యేకంగా ఇంక్రిమెంట్ ప్రకటించారన్నారు. తమ బాధ్యతను ప్రతి ఒక్కరు నెరవేర్చాలన్నారు. కనురెప్పపాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం రాకుండా ఉద్యోగులు తమ కర్తవ్యం నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న 22 వేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు సీఎం సాహసంతో కూడిన చర్య తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఏవో శ్రీనివాస్, డీఈటీ బి.ఈశ్వర్‌ప్రసాద్, ఏవోలు ఏఏవోలు, సంఘ నాయకులు ఎస్.మునీందర్, ఎస్.మోహన్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎస్.రాజలింగం, ఎ.ప్రకాశ్, ఎస్‌కె మిర్జాన్, గుంటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎస్ఈ మాధవరావు, డీఈటీ ఈశ్వర్‌ప్రసాద్, టీఆర్‌వీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశ్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నుస్తులాపూర్ (తిమ్మాపూర్), న్యూస్‌టుడే: తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన చిలువేరు తిరుపతి(42) అల్లునూర్ నుంచి సిద్దిపేట మార్గం వైపు వాహనంలో పేపర్‌ను చేరవేసే వాడు. సోమవారం అర్ధరాత్రి సిద్దిపేట వైపు వెళ్తున్న క్రమంలో నుస్తులాపూర్ గ్రామ సమీపానికి చేరుకోగానే వాహనం అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టాడు. దీంతో కుడి కాలు నుజ్జయి, ఎడమకాలు పాదం విరిగిపోయింది. వెనకాలే వస్తున్న ఓ వాహనదారుడు ప్రమాదాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చి, ఆస్పత్రికి తరలించగా మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి భార్య నిర్మల, కుమార్తెలు విజయలక్ష్మి(20) హర్షిత(15) రూపిణి(13) ఉన్నారు.


తిరుపతి(పాతచిత్రం)


కల్వర్టును ఢీ కొన్న వాహనం

జంగపల్లిలో విషాదం

గన్నేరువరం: జంగపల్లి గ్రామానికి చెందిన శ్రీమణి పాఠశాల కరస్పాండెంట్ చిలువేరి తిరుపతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. తిరుపతి మరణవార్తతో మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంతాపం తెలిపి సెలవు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ బెజ్జంకి, గన్నేరువరం ఉమ్మడి మండలాలకు చెందిన కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, రత్నాకరచారి, బూట్ల శ్రీనివాస్, బూర వెంకటేశ్వర్లు, పాము రమేష్, తదితరులు సంతాపం ప్రకటించారు.

వివాహిత బలవన్మరణం

చల్లూరు(వీణవంక): వీణవంక మండలం చల్లూరు గ్రామంలో భర్త వేధింపులు తాళలేక గుంపుల సుమలత (25) అనే వివాహిత కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్మకు పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతురాలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్లూరుకు చెందిన గుంపుల గట్టయ్య, సుమలత దంపతులకు ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. కొద్ది రోజులుగా భర్త గట్టయ్య మద్యం తాగుతూ భార్యను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఇంట్లో గొడవ జరిగిందన్నారు. జీవితంపై విరక్తి చెందిన ఆమె ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. దీంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం హన్మకొండ ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని జమ్మికుంట ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలు సోదరి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎస్. కృష్ణారెడ్డి తెలిపారు.

అక్క మందలించిందని చెల్లెలు...

రామడుగు, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్లమని అక్క మందలించడం, అనారోగ్యం కారణంగా మనస్థాపానికి గురైన ఓ విద్యార్థిని పురుగుల మందు తాగి బలవన్మణం చెందిన సంఘటన రామడుగు మండలం కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రామడుగు ఎస్సై నరేష్‌రెడ్డి కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఈరెల్లి బీరయ్యకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు రజిత పదో తరగతి వరకు చదివి, ఇంటి వద్ద ఉంటూ పొలం పనులకు వెళ్తోంది. చిన్న కూతురు అనూష (15) గ్రామ శివారు ప్రాంతంలోని ఆదర్శ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. కాగా కొంతకాలంగా అనారోగ్యంతో ఆమె పాఠశాలకు కూడా సరిగా వెళ్లడం లేదు. దీంతో సోమవారం సాయంత్రం అక్క రజిత మందలించగా మనస్థాపానికి గురైంది. పంటకు పిచికారీ చేశాక మిగిలిన పురుగుల మందును మేడ పైన ఉంచగా పరుగున వెళ్లి, సగం మేర తాగింది. కుటుంబ సభ్యుడు వెంటనే ద్విచక్రవాహనంపై కరీంనగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందింది. తండ్రి బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, విచారణ చేస్తున్నామని ఎస్సై వివరించారు.


అనూష మృతదేహం

మహిళ ఆత్మహత్య


సత్తమ్మ (పాతచిత్రం)

మల్లాపూర్, న్యూస్‌టుడే: మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో మతిస్థిమితం సరిగా లేక సోమ సత్తమ్మ(63) అనే మహిళ వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మల్లాపూర్ ఎస్సై సతీష్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన ఆమె రాత్రి వరకు ఇంటికి తిరిగిరాక పోవడంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లలో వెతికారు. ఈ క్రమంలో సిరిపూర్ శివారులోని కసరపు లచ్చాగౌడ్ వ్యవసాయబావిలో శవమై తేలినట్లు పేర్కొన్నారు. మృతురాలి భర్త సోమ లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

గుట్కా తరలింపు కేసులో ఇద్దరికి రిమాండ్

రూ.1.38 కోట్ల విలువైన సరకు స్వాధీనం ✦ పరారీలో ఉన్న నలుగురి కోసం గాలింపు

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే : నిషేధిత గుట్కాను తరలిస్తున్న ఇద్దరిని మంగళవారం శంషాబాద్ జోన్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. రూ. 1.38 కోట్ల విలువైనా ఎంఎచ్‌కేబీఆర్ పేరుతో ప్యాకింగ్ చేసిన 3.2 టన్నుల గుట్కా ప్యాకెట్లను, ఓ చిన్నలారీని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆర్జీఐఏ ఠాణాలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ పద్మజారెడ్డి, అదనపు డీపీపీ (ఎస్‌ఓటీ సైబరాబాద్) ఎం. దయానంద్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా, గోరంట్ల మండలానికి చెందిన వడ్డెర గంగాద్రి (28) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే జిల్లా పుట్టపర్తి మండలం బత్లాపల్లి గ్రామానికి చెందిన వడ్డెర నాగరాజు (35) క్లీనర్‌గా పనిచేస్తున్నారు. ఇద్దరు కలిసి అదే ప్రాంతానికి చెందిన పాలకుంటకు చెందిన నర్సింహారెడ్డి వద్ద చిన్న లారీపై పనిచేస్తున్నారు. చిన్న లారీ యజమాని నర్సింహారెడ్డి స్నేహితులు పూర్ణ, సుధాకర్ ఇద్దరు కూరగాయల వ్యాపారులు. అనంతపురంలో టమోటా లోడు నింపుకొని కర్ణాటకలోని కొలార్ మార్కెట్‌కు తరలిస్తుంటారు. తిరుగు ప్రయాణంలో గుట్కా ప్యాకెట్లను ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు గుట్టుచప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. డిసెంబర్ 30న అర్ధరాత్రి పూర్ణ చిన్నలారీ డ్రైవర్ గంగాద్రికి ఫోన్ చేసి వాహనాన్ని తీసుకున్నారు. అనంతరం పూర్ణ, సాయి(డ్రైవర్) ఇద్దరు కలిసి రహస్య ప్రాంతంలో నిల్వ చేసిన గుట్కా బస్తాలను వాహనంలో నింపుకొచ్చి తిరిగి గంగాద్రికి అప్పగించారు. ఈ సరకును కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలోని కళ్యాణ్‌నగర్‌లోని సాయి కిరాణా జనరల్ స్టోర్ యజమాని చిదిరాల నాగరాజుకు అందజేయాలని సూచించారు. ఇదిలా ఉండగా గుట్కా రవాణాపై విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులు జాతీయ రహదారిలోని శంషాబాద్ తొండుపల్లి వద్ద మాటేసి చిన్న లారీలో తీసుకువస్తున్న 230 గుట్కా బస్తాలను పట్టుకున్నారు. వాహనం డ్రైవర్ 2017 సెప్టెంబర్‌లోనూ గుట్కాను తరలిస్తూ అద్దంకి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లినట్లు గుర్తించారు. గుట్కాను అక్రమంగా తరలిస్తున్న పూర్ణ, సుధాకర్‌తో పాటు గుట్కా క్రయ, విక్రయాలు చేస్తున్నా నాగరాజు, చిన్నలారీ యజమాని నర్సింహారెడ్డి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పద్మజారెడ్డి

మద్యం తాగి వాహనాలు నడిపితే తప్పించుకోలేరు..

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: కరీంనగర్ కమిషనరేట్‌లో రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ కుటుంబంలో విషాదం చోటుచేసుకోవద్దనే ఉద్దేశంతో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్ రెడ్డి చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపితే తప్పించుకోలేరని గుర్తించాలని సూచించారు.. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన మందుబాబులు, వాహనాలు నడిపిన మైనర్ బాలలకు వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్ద మృతితో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మరికొందరు క్షతగాత్రులుగా మారి జీవచ్ఛవాలుగా మిగిలిపోయారని చెప్పారు. కమిషనరేట్ ఏర్పడినప్పటి నుంచి 850 మందికిపైగా మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని పట్టుకుని కోర్టులో ప్రవేశపెట్టగా జైలుశిక్షలు, జరిమానాలు విదించారని చెప్పారు. మూడోసారి పట్టుబడితే వారి లైసెన్సుల రద్దుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.. ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగులు, విద్యార్థులు పట్టుబడితే సంబంధితశాఖలు, సంస్థలకు, విద్యాలయాలకు సమాచారం అందిస్తామన్నారు. మైనర్ బాలలకు వాహనాలిచ్చినట్లయితే సదరు వాహనాల యజమానులపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.. మైనర్ బాలలు వాహనాలు నడిపి వ్యక్తుల మృతికి కారకులైనట్లయితే వాహనాల యజమానులపై హత్యానేరం నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం హాక్-ఐ యాప్‌ను అందుబాబులోకి తీసుకరావడం జరిగిందని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్న ప్రతి పౌరుడు హాక్-ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన మందుబాబులతో మద్యం తాగి వాహనాలు నడపబోమని ప్రతిజ్ఞ చేయించారు.. కార్యక్రమంలో అదనపు డీసీపీ పి. సంజీవ్‌కుమార్, ఏసీపీలు పి. వెంకటరమణ, ఇన్స్‌పెక్టర్లు తుల శ్రీనివాసరావు, మహేష్‌గౌడ్, విజయ్‌కుమార్, ఆర్ఐ జానీ మియా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి


మద్యం తాగబోమని ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

ద్విచక్ర వాహనాల ఢీ: యువకుడి మృతి

బోయినపల్లి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన బోయినపల్లి మండలం వరదవెల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోయినపల్లికి చెందిన బొజ్జ శ్రీనివాస్ (32) సుతారి, సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్ తండ్రి లచ్చయ్య చిన్నతనంలో మృతి చెందాడు. ద్విచక్రవాహనంపై ఇదే గ్రామానికి చెందిన కార్తీక్‌తో కలిసి కొదురుపాక వైపు వస్తున్నాడు. వరదవెల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సమీపంలోనికి రాగానే కాలనీలో నుంచి ద్విచక్రవాహనం (లూన)పై వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో లూన నడిపిన వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. అతివేగం, అజాగ్రత్తగా వాహనం నడిపి తన కుమారుడి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో మృతి చెందాడని మృతుని తల్లి రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.వి. సురేందర్‌రెడ్డి తెలిపారు. సంఘటన స్థలాన్ని జడ్పీటీసీ సభ్యుడు కొనుకటి లచ్చిరెడ్డి పరిశీలించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.


శ్రీనివాస్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

అత్యాచారయత్నం కేసులో ఇద్దరి అరెస్టు

ఇల్లందకుంట(జమ్మికుంట గ్రామీణం): ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లికి చెందిన ఓ వివాహితపై గత నెల 28న అత్యాచారయత్నానికి పాల్పడిన మూడెడ్ల భద్రయ్యను అరెస్టు చేసినట్లు ఇల్లందకుంట ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని చిన్నకోమటిపల్లికి చెందిన వివాహిత గత నెల 28న తన పత్తి చేను వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన భద్రయ్య అత్యాచారయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం భద్రయ్యను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మరో సంఘటనలో...

ఇల్లందకుంట మండలం పాతర్లపల్లికి చెందిన వివాహితపై గత నెల 29న అత్యాచారయత్నానికి పాల్పడిన కొడారి దేవేందర్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని పాతర్లపల్లికి చెందిన వివాహిత గత నెల 29న ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన దేవేందర్ అత్యాచారయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం దేవేందర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై చెప్పారు.

బ్యాంకు మేనేజర్‌నని ఖాతా నుంచి డబ్బుల డ్రా

కొదురుపాక(బోయినపల్లి): బ్యాంకు మేనేజర్‌ను మాట్లాడుతున్నాని ఖాతాదారు చరవాణికి ఫోన్ చేసి ఏటీఎం పిన్ నంబరు చెప్పమని డబ్బులు విత్‌డ్రా చేసిన సంఘటన బోయినపల్లి మండలం కొదురుపాకలో చోటు చేసుకుంది. ఎస్సై ఎం.వి. సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కొదురుపాక గ్రామానికి చెందిన బాలగోని జ్యోతికి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉంది. 29.12.2017న జ్యోతి చరవాణికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మేనేజర్‌ను మాట్లాడుతున్నాని చెప్పాడు. ఏటీఎం పిన్ నంబరు చెప్పమని అడగటంతో జ్యోతి చెప్పింది. వెంటనే జ్యోతి ఖాతా నుంచి గత నెల 29న రూ. 40 వేలు, 30న రూ. 37వేలు డ్రా చేసుకున్నాడు. ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా జరిగినట్టు గుర్తించిన జ్యోతి మోసపోయినట్లు గుర్తించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

జమ్మికుంట మార్కెట్లో పత్తి ధరల వివరాలు

క్వింటాల్‌కు ధర రూ.లో

జమ్మికుంట, న్యూస్‌టుడే:

	అత్యధికం	అత్యల్పం
విడిపత్తి	5,140	4,200
పత్తి (బస్తాలు)	4,700	3,500

విజేతలు... కార్మికుల పిల్లలు

ప్రభుత్వ ఉద్యోగాల సాధనతో ఆదర్శం

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: వారంతా సాధారణ సింగరేణి కార్మికుల పిల్లలు...రూ.లక్షలకు లక్షలు వెచ్చించి కార్పొరేట్ కళాశాలల్లో చదివించే ఆర్థికస్థోమత ఆ కార్మికుల్లో లేదు. ఈ నేపథ్యంలో సాధారణ కార్మికుల పిల్లలమైన తాము ప్రభుత్వ ఉద్యోగాలను సాధించటం సాధ్యం కాదని వెనుకడుగు వేయలేదు వారు. ప్రభుత్వ ఉద్యోగాలను సాధించటం ద్వారా తమ చదువుల కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టానికి ప్రతిఫలం ఇచ్చి కన్న వారి కళ్లల్లో ఆనందం చూడాలని భావించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. తమ పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని తల్లిదండ్రులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చటం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ఆకాంక్షకు పట్టుదల తోడైతే సాధించలేనిదంటూ ఏదీ లేదని నిరూపించారు ఆ కార్మికుల పిల్లలు.

వాహన తనిఖీ అధికారిగా ప్రతిభ



సింగరేణి ఓసీపీ-2లో జనరల్ మజ్దూర్ కార్మికుడు ఆరెపల్లి రాజయ్య తనయుడైన అభిలాష్ పట్టుదలతో చదివి ఆర్‌టీఏలో వాహన తనిఖీ అధికారి (ఎంవీఐ) ఉద్యోగాన్ని సాధించారు. తోటి వారికి ఆదర్శంగా నిలిచారు. ఇంజినీరింగ్ పూర్తిచేసిన అభిలాష్ ఇందులో 71 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించటమే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే రైల్వేలో ఉద్యోగం వచ్చినప్పటికీ అందులో చేరకుండా పోలీస్‌శాఖలో ఉద్యోగాన్ని సాధించటమే లక్ష్యంగా సిద్ధమయ్యారు. రవాణాశాఖ 45 ఎంవీఐ ఉద్యోగాల నియామకానికి ప్రకటన జారీ చేసింది. అభిలాష్ రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం, జోన్-5లో మొదటిస్థానంలో నిలిచి సహాయక వాహన తనిఖీ అధికారి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం జగిత్యాలలో ఏవీఐగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రతిభను కనబరచిన అభిలాష్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, జగిత్యాల కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రాన్ని అందుకొన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఉద్యోగాన్ని సాధించానని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాన్ని సాధించటమే తన ముందున్న లక్ష్యమంటున్నారు.

ఆపరేటర్ తనయుడు... బీహెచ్ఈఎల్‌లో ఇంజినీర్



సింగరేణి ఓసీపీ-2 ఈపీ ఆపరేటర్ జూపాక రాంచందర్ తనయుడైన శశికిరణ్ ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్ఈఎల్ హైదరాబాద్ యూనిట్‌లో ఇంజినీర్‌గా ఉద్యోగాన్ని సాధించారు. ఐదో తరగతి వరకు సెంటినరీకాలనీలోని ఓ ప్రయివేటు పాఠశాలలో చదివిన శశికిరణ్ అంచెలంచెలుగా ఎదిగారు. హైదరాబాద్‌లో ఇంటర్ ఎంపీసీలో 91 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించటం ద్వారా తన సత్తాను చాటుకొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఐఐటీ ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణత సాధించి గౌహతి ఐఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సీటును సాధించటంతోపాటు సింగరేణి యాజమాన్యం అందించే ప్రతిభ నగదు ప్రోత్సాహకానికి ఎంపికయ్యారు. బీహెచ్ఈఎల్ ఇంటర్వ్యూలో ప్రథమస్థానంలో నిలిచి ఇంజినీర్‌గా ఎంపికయ్యారు. శశికిరణ్ ప్రస్తుతం సమాచార, సాంకేతిక విభాగం (ఐటీ)లో సీనియర్ ఇంజినీర్ హోదాలో 'సిస్టం అండ్ వెబ్ డెవలపర్'గా కీలకమైన విధులను నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉద్యోగాన్ని సాధించానంటున్నారు శశికిరణ్.

కార్మికుడి తనయుడు... ఎస్సై ఉద్యోగంలో ప్రథముడు



ఆదివారంపేటకు చెందిన సింగరేణి కార్మికుడు ఎలువాక ఓదెలు-లక్ష్మిల కుమారుడైన సతీష్ పోలీస్‌శాఖలోని కమ్యూనికేషన్స్ విభాగంలో ఎస్సై ఉద్యోగానికి జరిగిన పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించారు. పదోతరగతి వరకు లద్నాపూర్‌లోని ఓ ప్రయివేటు పాఠశాలలో చదివిన సతీష్ హైదరాబాద్‌లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ పూర్తిచేశారు. హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపనీలో ఉద్యోగాన్ని సాధించారు. తర్వాత బీఎస్ఎన్ఎల్‌లో టెక్నీషియన్ ఉద్యోగాన్ని సాధించిన సతీష్ ఆ ఉద్యోగంతో సరిపెట్టుకోకుండా ఉన్నత కొలువుల కోసం ప్రయత్నించారు. పోలీస్‌శాఖలో కమ్యూనికేషన్స్ విభాగంలో ఎస్సై మెరిట్ జాబితాలో ప్రథమ స్థానంలో నిలిచి ఎంపికయ్యారు. ప్రస్తుతం సతీష్ హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్నారు. భవిష్యత్తులో ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసు (ఐఈఎస్) స్థాయి ఉద్యోగాన్ని సాధించటమే తన ముందున్న లక్ష్యమంటున్నారు సతీష్.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి...!



సెంటినరీకాలనీకి చెందిన సింగరేణి ఓసీపీ-2 ఈపీ ఫిట్టర్ చంద్రమౌళి-స్వరూప దంపతుల కుమారుడైన శశికుమార్‌కు పోలీసు అధికారి కావాలనే కోరిక ఉండేది. పట్టుదలతో చదివి పోలీస్‌శాఖలో కమ్యూనికేషన్ విభాగంలో ఎస్సై ఉద్యోగానికి ఎంపిక కావటం ద్వారా తన ఆకాంక్షను నెరవేర్చుకొన్నారు. కాలనీలో పదోతరగతి వరకు చదివిన శశికుమార్ ఎస్సెస్సీలో 530 మార్కులను సాధించి తన ప్రతిభను చాటారు. ఇంజినీరింగ్‌లో 80 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బెంగూళూరులోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపనీలో నెట్‌వర్క్ ఇంజినీర్ ఉద్యోగంలో చేరారు. దానిని వదులుకొని పోలీస్‌శాఖలో ఎస్సై పరీక్షకు సిద్ధమయ్యారు. కమ్యూనికేషన్ ఎస్సై ఉద్యోగాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 12 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ప్రధాన పరీక్షకు 532 మంది అర్హత సాధించగా ఇందులో శశికుమార్ ఉండటం విశేషం. ప్రతిభచూపి ఉద్యోగాన్ని కైవసం చేసుకొన్న ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్నారు. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాన్ని సాధించటమే తన ముందున్న లక్ష్యముంటున్నారు.

ధాన్య 'సహకారం'



ధాన్యం సేకరణ చేస్తున్న దృశ్యం

- అన్నదాతకు అండగా..ఆర్థిక పరిపుష్టి దిశగా
- ధాన్యం సేకరణతో ఆదాయం పెంపు
- ఆదర్శంగా నిలుస్తున్న ప్రాథమిక సహకార సంఘాలు

అన్నదాతకు ఆర్థిక చేయూత అందించే ప్రాథమిక సహకార సంఘాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి. తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తూ కర్షకలోకంలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాయి. దళారుల ప్రమేయం లేకుండా పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాయి. సాంకేతిక సిరిని అందిపుచ్చుకుని అంతర్జాలంలో ధాన్యం లావాదేవీలను కొనసాగిస్తున్నాయి. రైతులకు మద్దతు ధర కల్పిస్తూనే మరోవైపు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నాయి. సంఘాలు సమన్వయంతో అడ్డంకులు అధిగమిస్తూ ముందడుగు వేస్తున్నాయి. సహకార సంఘాలకు ఈ ఖరీఫ్‌లో ఇందిర క్రాంతిపథం సిబ్బంది నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో కలిసొచ్చింది. ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో సహకార సంఘాల వారే కొనుగోలు చేస్తున్నారు. ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోళ్లు తుది దశకు చేరాయి. ధాన్యం సేకరణలో వచ్చిన కమీషన్‌తో ఆదాయమార్గాలను పెంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న సంఘాల ప్రగతిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న పరిశీలనాత్మక కథనం.

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే

సాగుకోసం విత్తు నాటిన నుంచి పంట చేతికొచ్చే వరకు పెట్టుబడుల కోసం దిక్కులు చూస్తున్న రైతులను సహకార సంఘాలు అక్కున చేర్చుకుంటున్నాయి. రైతులను వడ్డీ వ్యాపారుల బెడద నుంచి తప్పించి మార్కెట్‌లో లభించే ఎరువులు, విత్తనాలను రాయితీపై అందించేందుకు 1904లో సహకార వ్యవస్థను ప్రారంభించారు. అప్పటి నుంచి రైతుల భాగస్వామ్యంతో పలు సంస్కరణలు తీసుకునివస్తున్నారు. ఎరువుల దుకాణాలను ప్రారంభించి 'ఈ-పాసు'తో నిర్వహిస్తున్నారు. వ్యవసాయ అనుబంధ పరికరాలు, యంత్రాలను పంపిణీ చేస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించేందుకు సూపర్ మార్కెట్లు నిర్వహిస్తున్నారు. రైతును రారాజు చేసేందుకు చేపట్టిన ఈ వ్యవస్థ సత్ఫలితాల దిశగా సాగుతోంది.

అంతర్జాలంలో ధాన్యం కొనుగోళ్లు

ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాల మహిళలతో పోటీపడి సహకార సంఘాలు ప్రగతి సాధిస్తున్నాయి. జిల్లాలో అత్యధికంగా వరి సాగు చేస్తుండటంతో రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘాల వారు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. రోజువారీగా ధాన్యం లావాదేవీల వివరాలు..డబ్బుల చెల్లింపులను రికార్డుల్లో నమోదు చేసేందుకు తాత్కాలిక సిబ్బందిని నియమిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పాటించేందుకు ట్యాబ్‌ల ద్వారా అంతర్జాలంలో నమోదుచేస్తున్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటలలోపు చెల్లింపులు చేస్తున్నారు. కేంద్రాల్లో వర్షాలకు ధాన్యం తడవకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారు. బస్తీ సంచులు, టార్పాలిన్ కవర్లు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.



ధాన్యం వివరాలను ట్యాబ్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

ఆదాయ వనరుల పెంపు

గతంలో స్వయం సహాయక సంఘాల మహిళలు ధాన్యం కొనుగోలు చేశారు. అయితే ఈ ఏడాది ఐకేపీ సిబ్బంది నిరవధిక సమ్మెలో ఉండటంతో ధాన్యం సేకరణకు ముందుకు రాలేదు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం సహకార సంఘాలకు కొనుగోలు చేసే బాధ్యతలు అప్పగించింది. అంది వచ్చిన అవకాశాలను సహకార సంఘాల సభ్యులు, అధికారులు సద్వినియోగం చేసుకున్నారు. ఇన్నాళ్లుగా ఆర్థికంగా చితికిపోతున్న సంఘాలకు ధాన్యం సేకరణతో ఆదాయం వస్తోంది. ఒక్కో క్వింటాల్‌కు రూ. 32 కమిషన్ చెల్లిస్తున్నారు. వీటి ద్వారా వచ్చిన కమీషన్ సొమ్ముతో సంఘాల బలోపేతం కోసం వెచ్చిస్తున్నారు. పక్కా భవనాల నిర్మాణం, గోదాములు, ప్రహరీ, భవనాలు నిర్మించేందుకు స్థలాల కోసం ఈ కమీషన్ నిధులు కేటాయిస్తున్నారు. వీటితోపాటు రైతులకు పంట రుణాలు అందిస్తున్నారు.

- సుల్తానాబాద్ సహకార సంఘం మరో అడుగు ముందుకేసింది. రైతుల సేవలకే పరిమితం కాకుండా వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు ముందుకువచ్చింది. మూడేళ్ల నుంచి రూ.12 లక్షల రుణంతో నిత్యావసర వస్తువులతో సూపర్‌మార్కెట్ నిర్వహిస్తోంది. సహకార సంఘం సిబ్బందితో లావాదేవీలు కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు రూ. 6 లక్షలను తిరిగి చెల్లించారు. సూపర్ మార్కెట్‌లో అవినీతి, అక్రమాలు లేకుండా పారదర్శకంగా కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. లావాదేవీల వివరాలను పక్కాగా నమోదు చేస్తున్నారు.


జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ముఖచిత్రం
సహకార సంఘాలు: 20
కేంద్ర సహకార మార్కెటింగ్ సంఘాలు: 11
ధాన్యం కొనుగోలు కేంద్రాలు: 135
ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ(ఇప్పటి వరకు): 8,52,133.80 క్వింటాళ్లు
సంఘాలకు వచ్చే కమీషన్: రూ.2.72 కోట్లు

సంఘాలను బలోపేతం చేస్తున్నాం: చంద్రప్రకాశ్‌రెడ్డి, జిల్లా సహకార సంఘం అధికారి



జిల్లాలో సహకార పరపతి సంఘాల బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నాం. ధాన్యం కొనుగోళ్లు ఆర్థిక చేయూతనిస్తున్నాయి. కమీషన్ డబ్బులను వృథా చేయకుండా సంఘంలో జమ అవుతున్నాయి. వీటిని తక్కువ వడ్డీతో సంఘాలు సద్వినియోగం చేసుకుంటున్నాయి. ప్రతి పైసాకు లెక్కలు ఉన్నాయి. సంఘాల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా పక్కా భవనాలు, గోదాములు నిర్మించేందుకు నిధుల ఖర్చులో ప్రాధాన్యం కల్పిస్తున్నాం. కేంద్రం నిర్వాహకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

రైతుల అవసరాలు తీర్చేందుకు: శ్రీనివాస్‌రెడ్డి, పొత్కపల్లి సహకార సంఘం ఛైర్మన్



జిల్లాలో పొత్కపల్లి సహకార సంఘం పరిధిలోని ఓదెల కొనుగోలు కేంద్రం 26,479 క్వింటాళ్ల ధాన్యం సేకరణ చేసి జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. సంఘం పరిధిలోని సిబ్బంది సమన్వయంతో రైతులకు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశాం. అందరి సమష్టి కృషితో ఈ ఘనత సాధించాం. ధాన్యం కొనుగోళ్లతో వచ్చిన కమీషన్ డబ్బులు లాభాదాయంగా మారనున్నాయి. సంఘంలోని రైతుల అవసరాలు తీర్చేందుకు ఉపయుక్తం కానున్నాయి. సంఘంలోని అన్ని లావాదేవీలను సజావుగా నిర్వహిస్తున్నాం. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నాం.

అక్షర ప్రగతిపై అంచనా..!

- ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం అమలు
- నేటి నుంచి రాష్ట్ర తనిఖీ బృందాల పరిశీలన
- పెద్దపల్లి జిల్లాలో రెండు రోజుల పర్యటన



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ ఏడాది విద్యాశాఖ అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని అమలుచేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అరవై రోజుల ప్రణాళిక రూపొందించి అమలు చేశారు. ఆగస్టులో ప్రారంభించి సెప్టెంబర్‌లో ముగించారు. బడుల్లో పతాకస్థాయిలో పడిపోతున్న ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సర్కార్ ఈ చర్యలు తీసుకుంది. విద్యార్థులు చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియల్లో వెనకబడినట్లు గుర్తించింది. దీంతో అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఈ విధానం అమలుతీరును రాష్ట్ర పర్యవేక్షణ కమిటీలు పరిశీలించనున్నాయి. బుధ, గురువారాల్లో జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలను పరిశీలించనున్నాయి. విద్యార్థుల అక్షర ప్రగతిపై ఆరా తీయనున్నారు.



విద్యార్థుల రాత సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉద్దేశం ఇదే

సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే ఉద్దేశంతో విద్యాశాఖ 60 రోజులపాటు అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. చదవడం, రాయడం, గణితంలో కనీస సామర్థ్యాలు విద్యార్థులు సాధించేలా కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ప్రాథమిక స్థాయిలో 3, 4, 5 తరగతులు, ఉన్నత పాఠశాలల్లోని 6 నుంచి 9 తరగతులు అభ్యసిస్తున్న విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచాలన్నదే దీని లక్ష్యం. ఇందుకోసం విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నిత్యం మధ్యాహ్నం 6, 7, 8 పీరియడ్లను, ప్రాథమిక తరగతుల వారికి మధ్యాహ్నం 6, 7 పీరియడ్లలో 'త్రీఆర్స్ విధానం' అమలు చేశారు. జిల్లాలో 357 ప్రాథమిక, 85 ప్రాథమికోన్నత, 105 ఉన్నత, ఏడు కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలు, ఐదు గురుకుల పాఠశాలల్లో సుమారు 40 వేల మంది అభ్యసిస్తున్నారు.

ప్రణాళికతో ప్రగతి దిశగా

సర్కారు బడులను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. రెండు గ్రూపులుగా విద్యార్థులను విభజించుకుని వారిని చదువుల్లో ఉత్తమంగా తీర్చిదిద్దేలా చేశారు. తెలుగు, ఆంగ్లం రాయడం, చదవడంతోపాటు గణిత చతుర్విధ ప్రక్రియలైన జమ, తీసివేత, గుణకారం, భాగహారాలపై సాధన చేయించారు. గత తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా అమలు చేశారు. ఇప్పుడు ఫలితాలను పరిశీలించనున్నారు.

ఎనిమిది బృందాలు..రెండు రోజులు

అభ్యసనాభివృద్ధి ప్రక్రియపై రాష్ట్రస్థాయి బృందాల సభ్యులు పరిశీలించనున్నారు. పలు జిల్లాల నుంచి సీనియర్ ప్రధానోపాధ్యాయులు, ఏఈవోలతో కూడిన ఎనిమిది బృందాలు పరిశీలించనున్నాయి. వీరికి అండగా జిల్లాలోని మరో సీనియర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను నియమించారు. జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించి అభ్యసనాభివృద్ధి ప్రక్రియలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను నమోదు చేయనున్నారు. అమలు విధానంలోని లోపాలను గుర్తించనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పాఠశాలల్లో అమలు చేశారా..? లేదా అనే కోణంలో ఆరా తీయనున్నారు.

నాణ్యత ప్రమాణాలు... ఉపాధి అవకాశాలు



పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కార్యశాల



- స్టార్ రేటింగ్‌పైనే ఐటీఐల మనుగడ
- కేంద్ర ఉపాధి కల్పనశాఖ ప్రయత్నాలు
- 5-స్టార్ కేటగిరిలో పెద్దపల్లి సంస్థ పోటీ

ఐటీఐ విద్యలో ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధి కల్పనశాఖ సమాయత్తమవుతోంది. పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలు, నిపుణులైన కార్మికుల కొరత నేపథ్యంలో ఐటీఐ విద్యకు ప్రాధాన్యతను పెంచేందుకు ప్రభుత్వం ఉన్నత సాంకేతిక విద్యా కళాశాలల మాదిరిగా ఐటీఐలకు సైతం 'రేటింగ్'లను ఇచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేసి స్టార్ రేటింగ్ ఇచ్చే విధంగా చర్యలు చేపడుతోంది. దీనికి అనుగుణంగా రాష్ట్రస్థాయి కమిటీ ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐలను తనిఖీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో అందుతున్న శిక్షణ విధానం, ముమ్మందు జరగబోయే మార్పులపై ప్రత్యేక కథనం.

పెద్దపల్లి, న్యూస్‌టుడే

రేటింగ్‌ను నిర్ణయించేందుకు కేంద్ర ఉపాధి కల్పన శాఖ 10 అంశాల్లో 42 ప్రమాణాలను పరిగణలోకి తీసుకుంటుంది. వీటిల్లో కళాశాల భవనం, కార్యశాల భవనం, మైదానం, ఎన్‌సీవీటి నిబంధనల ప్రకారం విద్యార్థులకు శిక్షణ ఇచ్చే బోధనాధికారులు, ఉపకరణాలు, యంత్రాలు ఏ మేరకు ఉన్నాయో పరిశీలిస్తున్నారు. ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చేందుకు వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందం వివరాలు, పారిశ్రామిక పర్యటనలు, పరిశ్రమల్లో ఎదురయ్యే క్షేత్ర సంబంధ అంశాలపై లభిస్తున్న అవగాహనా కార్యక్రమాలు, శిక్షణ అనంతరం విద్యార్థులకు లభిస్తున్న ఉపాధి అవకాశాలతోపాటు శిక్షణాధికారుల అర్హతలను పరిగణలోకి తీసుకుంటారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆదాయోత్పత్తి కోసం చేపట్టిన కార్యక్రమాలు, ఐటీ ల్యాబ్, ఎన్ఐఎంఐ రెఫరెన్స్ పుస్తకాలను అందుబాటులో ఉంచడం, ఉత్తీర్ణతా శాతం వివరాలతోపాటు కనీస వసతులు, జాతీయస్థాయిలో లభించిన గుర్తింపునకు సంబంధించిన వివరాలను రేటింగ్ నిర్ణయించటంలో పరిగణలోకి తీసుకుంటారు. 42 ప్రమాణాల్లో ఒక్కో ప్రమాణానికి ఐదు మార్కుల చొప్పున పూర్తి మార్కులు సాధించిన ఐటీఐలకు ఫైవ్ స్టార్(ఐదు నక్షత్రాలు) గుర్తింపు లభిస్తుంది. వీటిలో 2.5 స్టార్‌కంటే తక్కువ రేటింగ్ వచ్చిన వాటిని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను కూడా విడుదల చేసే అవకాశముంటుంది. పెద్దపల్లి ఐటీఐ ఫైవ్‌స్టార్ గ్రేడ్ కోసం రంగంలో ఉంది.

ఉపాధి అవకాశాలపై ప్రభావం

స్టార్‌రేటింగ్ ఆధారంగా వివిధ సంస్థలు, కంపెనీలు విద్యార్థులకు ఉపాధి కల్పిస్తాయి. ప్రస్తుతం కొన్ని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎక్కువగా జరుగుతున్న ప్రాంగణ నియామకాల తరహాలోనే ఐటీఐలకు లభించే స్టార్‌రేటింగ్‌ను బట్టి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వీటిల్లో ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా ఉండదు. శిక్షణా ప్రమాణాలు, వసతులపైనే రేటింగ్ ఆధారపడి ఉంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 28 ఐటీఐలుండగా వీటిల్లో 22 ప్రైవేటు రంగంలో ఉన్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి రానున్న ఈ ప్రమాణాలతో పెద్దపల్లి, కరీంనగర్‌లోని ఐటీఐలు మినహా మిగతా వాటి పరిస్థితి మెరుగుకాకుంటే ఇబ్బందులు తప్పవు. వీటిల్లో కేవలం 'కోపా' ట్రేడ్‌కు మాత్రమే ఎన్‌సీవీటి ఆమోదం ఉంది. 22 ప్రైవేటు ఐటీఐల్లో కేవలం రెండు మాత్రమే క్యూసీఐ నిబంధనలకు అమలు చేసేందుకు ప్రయత్నాలు చేపట్టాయి. స్టార్‌రేటింగ్‌కు అనుగుణంగా వసతుల కల్పనకు ఆయా సంస్థలు సమ్మతించాయి. అయితే క్యూసీఐ నిబంధనలను పట్టించుకొని వాటి గుర్తింపును రద్దుచేసేందుకు కేంద్ర ఉపాధికల్పన, శిక్షణశాఖ ప్రయత్నిస్తుంది.

అందరికి భాగస్వామ్యం

వివిధ అంశాలను పరిగణలోకి తీసుకునే నిర్ణయించే స్టార్ రేటింగ్‌లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కూడా భాగస్వామ్యం కల్పించనున్నారు. ప్రిన్సిపల్ ఇచ్చిన నివేదికపై రాష్ట్రస్థాయి కమిటీ తనిఖీల అనంతరం త్రిసభ్యకమిటీ మరోసారి పరిశీలిస్తుంది. త్రిసభ్య కమిటీలో రాష్ట్ర ఉపాధికల్పన శిక్షణ శాఖ నుంచి ఒకరు, క్యూసీఐ (నాణ్యత ప్రమాణాల నియంత్రణ సంస్థ) నుంచి ఒకరు, రాష్ట్రంలోని ఏటీఐ(అడ్వాన్స్ శిక్షణ సంస్థ) నుంచి ఒకరు చొప్పున ముగ్గురు సభ్యులతో కూడిన బృందం రాష్ట్రంలోని ఆయా సంస్థలను పరిశీలిస్తుంది. ఈ కమిటీ నివేదికతోపాటు కేంద్ర కమిటీ విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సంస్థ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకుంటుంది. క్షేత్రస్థాయిలో కేంద్ర కమిటీ పరిశీలించిన అనంతరం స్టార్‌రేటింగ్ ప్రకటిస్తుంది. ఒకసారి ఇచ్చిన రేటింగ్ ఐదేళ్లపాటు అమల్లో ఉంటుంది.



ప్రయోగ శిక్షణ పొందుతున్న విద్యార్థులు

గ్రామీణ విద్యార్థులకు ప్రయోజనం: ఈసారపు సురేందర్, శిక్షణ అధికారి, ప్రభుత్వ ఐటీఐ



మెట్రోపాలిటన్ నగరాల్లోని ఐటీఐల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు లభిస్తున్న ఉపాధి అవకాశాలు గ్రామీణప్రాంతాలకు చెందిన వారు అందుకునేందుకు స్టార్‌రేటింగ్ చక్కని దారి ఏర్పరుస్తుంది. పెద్ద సంస్థలు ప్రాంగణ నియామకాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. పెద్దపల్లి ఐటీఐకి 5 స్టార్ రేటింగ్ వచ్చే అవకాశాలున్నాయి. దీంతో ఈప్రాంతం విద్యార్థులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది.

మెరుగైన శిక్షణ లభిస్తుంది: నరేందర్, విద్యార్థి



ప్రస్తుతం ఐటీఐలో నాణ్యమైన శిక్షణ లభిస్తుంది. పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విధంగానే ఇక్కడి కార్యశాలలో పని పరిస్థితులు కల్పించారు. స్టార్ రేటింగ్‌తో బోధన ప్రయోగ శిక్షణ మరింత మెరుగుపడే అవకాశముంటుంది.

ఆదాయోత్పత్తిపై అవగాహన: జి.రమ్య, విద్యార్థిని



శిక్షణతోపాటు ఐటీఐలోని యంత్రాలతో సంస్థకు ఆదాయం కల్పించే విధంగా ప్రయోగాత్మక శిక్షణ లభిస్తుంది. విద్యార్థులకు అనుభవంతోపాటు ఐటీఐకి ఆదాయం పెరుగుతుంది. అదే విధంగా కంప్యూటర్ ల్యాబ్‌ను వినియోగించుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఇక్కడి విద్యార్థులకు మంచిరోజులు వచ్చినట్లే.

మధ్యమానేరుకు నీటి తరలింపుతో కష్టాలు

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: కేవలం క్యారింగ్ పేరుతో ఎస్సారెస్పీ నీటిని మధ్య మానేరుకు 14 టీఎంసీలు వృధాగా తరలించుకుపోవడంతో ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు నీటి తిప్పలు మొదలయ్యాయని సీఎల్పీ ఉపనేత టి. జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చివరి భూములకు నీరందకపోవడం, చెరువుల్లో నీరు నింపకపోవడాన్ని నిరసిస్తూ జగిత్యాల నీటిపారుదలశాఖ ఈఈ కార్యాలయాన్ని రైతులతో కలిసి ఆయన మంగళవారం ముట్టడించారు. తిప్పన్నపేట, మైతాపూర్‌కు చెందిన రైతులతో కలిసి కార్యాలయం వద్దకు చేరుకున్న ఆయన కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యాలయంలో ఈఈ సాంబశివరెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన రావాల్సిందేనని కుర్చున్నారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో డీఈ శ్రీనివాస్ వచ్చి సమస్యను విన్నారు. తొమ్మిది రోజులు నీటి తడులు ఇచ్చి ఆరు రోజులు నీళ్లు నిలుపుదల చేయాల్సి ఉండగా చాలా ప్రాంతాలకు ఇంత వరకు నీరు చేరలేదన్నారు. బుధవారంతో నీటిని నిలిపేస్తారని, చివరి భూముల రైతుల పరిస్థితి ఏమీటని ప్రశ్నించారు. లింగంపేట చెరువుకు నీటిని విడుదల చేసినా ఆ చెరువు నుంచి లిఫ్టు ద్వారా ఎత్తిపోతల పథకానికి వెళితే చెరువు నిండేది ఎప్పుడని ప్రశ్నించారు. ధరూర్ వద్ద ఉన్న ఎస్కెలెటర్ ఎత్తితే తిప్పన్నపేట, పొలాస తదితర గ్రామాల రైతులకు ఉపయోగపడుతుందని అధికారులకు సూచించారు. ఆందోళన అనంతరం అధికారులతో కలిసి ధరూర్ వద్ద కాలువలను పరిశీలించారు. వెంటనే నీటిని విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. చెరువులు నింపం, నీళ్లు ఇవ్వం, కానీ 24 గంటల కరెంట్ మాత్రం ఇస్తామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చెరువుల్లో నింపకుండా భూ గర్భజలాలకు నీరు ఎలా పెరుగుతాయని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. సింగూర్ ప్రాజెక్టు నుంచి 5 టీఎంసీలు ఎస్సారెస్పీకి నీటి తరలిస్తామన్న ప్రభుత్వం ఒక్క చుక్కకూడా చేరలేదన్నారు. ధర్మారం మండలం మేడారం చెరువు కట్ట అయిదు మీటర్ల మేరా కుంగడం మానవ తప్పిదమేనని దీనిపై ఇంత వరకు విచారణ చేపట్టలేదన్నారు. తిప్పన్నపేట ముప్పాల చెరువులో నీటిని నింపేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు గంగం మహేశ్, గోపి రాజిరెడ్డి, గర్వందుల నరేశ్ గౌడ్, మారు గంగారెడ్డి, తిప్పన్నపేట, మైతాపూర్ రైతులు పాల్గొన్నారు.



నీటిపారుదలశాఖ ఈఈ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రైతులు

అత్యధిక విద్యుత్తు వినియోగం కరీంనగర్‌దే

భగత్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నూతన సంవత్సరం కానుకగా వ్యవసాయానికి 24గంటలపాటు ఇస్తున్న విద్యుత్తు సరఫరాలో జిల్లాలో విజయవంతంగా అమలు జరిగిందని, ఇదే సమయంలో ఎన్‌పీడీఎసీఎల్ పరిధిలో అత్యధిక విద్యుత్తు వినియోగం మన జిల్లాదేనని ఎస్‌ఈ మాధవరావు తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లోని ఎస్‌ఈ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నమూనా ప్రాజెక్టు కింద జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయటంతో పెద్దగా సమస్యలు రాలేదన్నారు. డిసెంబరు 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 అర్ధరాత్రి వరకు విద్యుత్తు వినియోగం 14.564 మిలియన్ యూనిట్లకు చేరుకుందన్నారు. ఇదే సమయంలో గత సంవత్సరం 1-1-2017న 9.46 మిలియన్ యూనిట్లు మాత్రమేనని వివరించారు. 24 గంటలపాటు విద్యుత్తు సరఫరా చేసిన తరువాత ఎన్‌పీడీసీఎల్ డిస్కం పరిధిలో 2935 మెగా వాట్ల విద్యుత్తు డిమాండ్‌కు చేరుకుందన్నారు. ఇందులో జిల్లాల వారీగా చూస్తే ఖమ్మం అత్యధిక డిమాండ్ సోమవారం ఉదయం 9.30 గంటలకు 387 మెగావాట్లకు చేరుకుందని, వరంగల్ జిల్లాలో సోమవారం ఉదయం 8.30 గంటలకు 807 మెగావాట్లకు చేరుకుంటే కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఉదయం 11 గంటలకు 974 మెగా వాట్లకు విద్యుత్తు వినియోగం చేరుకుందన్నారు. అన్ని జిల్లాలతో పోల్చితే మన జిల్లా విద్యుత్తు డిమాండ్ అత్యధికంగా ఉందన్నారు. గత సంవత్సరం ఇదే సమయంలో జిల్లా విద్యుత్తు డిమాండ్ 498 మెగావాట్లు మాత్రమేనన్నారు. జిల్లాలో వ్యవసాయ బకాయిలు రూ. 10.70 కోట్లు ఉంటే రూ. 6.74 మాత్రమే వసూలయ్యాయని, జిల్లావ్యాప్తంగా 2.94వేల మంది రైతులు ఉంటే అందులో 1.22 లక్షల మంది మాత్రమే బిల్లులు చెలిస్తే 1.68 లక్షల మంది రైతులు ఇంకా చెల్లించాల్సి ఉందన్నారు. పాత బకాయిలు రూ. 29 కోట్లు ఉందని ఈ మొత్తాన్ని వెంటనే రైతులు చెల్లించి సంస్థతో సహకరించాలని కోరారు.



ఎస్‌ఈ మాధవరావు

ఉద్యోగం రాదేమోనని యువకుడి ఆత్మహత్య

ఖాదర్‌గూడెం(మానకొండూర్), న్యూస్‌టుడే : ఉన్నత చదువులు చదివిన కొడుకు ప్రయోజకుడై తనను పోషిస్తానని తల్లి ఎంతో ఆశపడింది. కానీ ఆశలు అడియాశలయ్యాయి. మానసిక స్థితి సరిగా లేకపోవడంతోపాటు, ఉద్యోగం రాదేమోనని ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, సీఐ బిల్లా కోటేశ్వర్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన సీత రాధ, చిన్న రాజయ్యలకు ఇద్దరు కుమారులు. చిన్న రాజయ్య మూడేళ్ల కిందట మరణించాడు. పెద్ద కుమారుడు శ్రీకాంత్ సైన్యంలో పని చేస్తున్నాడు. ప్రస్తుతం రాజస్థాన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. చిన్న కుమారుడు శివకుమార్, తల్లి రాధ ఇద్దరు ఇంటి వద్దనే ఉంటున్నారు. శివకుమార్(25) ఇంటర్ పూర్తయిన తర్వాత డీఎడ్ పూర్తి చేశాడు. తర్వాత డిగ్రీ చదివి ఉత్తీర్ణుడయ్యాడు. ఖాళీగా ఉండకుండా కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీఎడ్‌లో చేరాడు. ప్రస్తుతం మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసి అందులో అత్యధిక మార్కులు సాధించాడు. టీఆర్టీ నోటిఫికేషన్ రావడంతో పరీక్షకు సన్నద్ధమవుతున్నాడు. శివకుమార్ నిత్యం ఉద్యోగం రాదేమోనని బాధపడుతుండేవాడు. ఒంటరిగా గడిపేవాడు. ఉద్యోగం రాకున్నా వ్యవసాయం చేసుకోవచ్చని తల్లి, సోదరుడు ధైర్యం చెప్పేవారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి దాదాపు 10 గంటలకు భోజనం చేసిన తర్వాత దూరాన ఉన్న తమ వేరొక ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు. తల్లి పురాతన ఇంట్లోనే నిద్రించారు. మంగళవారం ఉదయం తల్లి ఆ ఇంట్లోకి వెళ్లి చూడగా శివకుమార్ ఇనుపరాడ్‌కు ఉరేసుకొని కన్పించాడు. ఆమె కేకలు వేయడంతో సమీప వ్యక్తులు వచ్చి చూశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ బిల్ల కోటేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఓ పుస్తకంలో ఆత్మహత్య ఉత్తరం రాసిపెట్టడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మానసిక స్థితి సరిగా లేక , ఆరోగ్యం దెబ్బతినడంతో చదువుపై శ్రద్ధ వహించడం లేదన్నారు. ఐదారు నెలలుగా ఆత్మహత్య చేసుకుంటానని ప్రయత్నిస్తూ విరమించుకుంటున్నానని లేఖలో రాసి ఉంది. ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని తన అవయవాలను దానం చేయాలని ఉత్తరంలో కోరాడు. మృతుడి తల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



శివకుమార్(పాతచిత్రం)

ముఖ్యమంత్రిని కలిసిన రాజేశంగౌడ్

నియామకంపై గవర్నర్ సంతకం

జగిత్యాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా నియమితులైన మాజీమంత్రి జి.రాజేశంగౌడ్ మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాజేశంగౌడ్ నియామకం ఫైలుపై రాష్ట్ర గవర్నర్ నర్సింహాన్ ఆమోద ముద్ర వేసి ప్రభుత్వానికి పంపించారు. ఒకటి రెండురోజుల్లో నియామకపు ఉత్తర్వులను సీఎం కేసీఆర్ రాజేశంగౌడ్‌కు స్వయంగా అందివ్వనున్నట్లు సమాచారం



సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రాజేశంగౌడ్

జాతీయస్థాయి స్నోస్కేటింగ్ పోటీలకు లక్ష్మీదేవిపల్లి బాలుడి ఎంపిక

సారంగాపూర్: దేశ రాజధాని దిల్లీలో గురుగాంలో ఈనెల 4 నుంచి మూడురోజుల పాటు జరిగే జాతీయస్థాయి స్నోస్కేటింగ్ పోటీలకు ఉమ్మడి సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బాలుడు ఎంపికయ్యాడు. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బట్టు రవినాయక్ కుమారుడు బట్టు ప్రతీక్ హైదరాబాద్‌లో శ్రీసాయి సిదార్థ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి ప్రతీక్‌కు క్రీడలపై ఉన్న ఆసక్తిని గమనించిన తండ్రి రవినాయక్ స్నోస్కేటింగ్‌లో ప్రత్యేక శిక్షకుడు మహ్మద్ ఖాదీర్ వద్ద శిక్షణ ఇప్పించారు. ఈనెల 4 నుంచి 6 వరకు దేశ రాజధాని దిల్లీలో జరిగిన జాతీయస్థాయి అండర్-10 విభాగంలో 500 మీటర్ల కేటగిరిలో తెలంగాణ రాష్ట్రం నుంచి అయిదుగురు సభ్యులతో కూడిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ప్రతీక్ ఒకరు ఎంపిక కావడం విశేషం.

అయిదుగురికి ఏఎస్ఐగా పదోన్నతి

జగిత్యాల, న్యూస్‌టుడే: జిల్లాలోని అయిదుగురు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి లభించింది. పి.రవిందర్‌రెడ్డి, ఎస్.నర్సింగ్‌రావు, పి.లక్ష్మినారాయణ, టి.సత్యనారాయణ, ఎం.ప్రభాకర్‌రెడ్డిలకు పదోన్నతి లభించగా పెద్దపల్లి జిల్లాలో పదోన్నతి పొందిన దర్శనాల స్వామి, ఎం.డి. అఫ్జల్‌ఖాన్‌లను జిల్లాకు కేటాయించారు.

తిరుపతి కమిటీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

భగత్‌నగర్, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలల్లో రుసుంల దోపిడీని అరికట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం వేసిన తిరుపతిరావు కమిటీ ప్రైవేట్ పాఠశాలలు ఏటా 10శాతం రుసుం పెంచుకోవచ్చని చేసిన నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మణికంఠరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలో రుసుంల నియంత్రణకు ప్రభుత్వం వేసిన కమిటీ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలకు అనుకూలంగా 10 శాతం పెంచుకోవచ్చనే సిఫార్సు చేయడం సిగ్గుచేటన్నారు. తిరుపతిరావు కమిటీ 5 సార్లు సమావేశాలు నిర్వహిస్తే అందులో 4 సమావేశాల్లో ఎలాంటి నిర్ణయం ప్రకటించకుండా ఏకంగా 10 శాతం ఏటా పెంచుకోవచ్చని నిర్ణయం తీసుకోవటాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలలో ఇప్పుడు అడ్మిషన్లకు అనుమతి ఇవ్వడం అంటే ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయటమేనన్నారు. తిరుపతిరావు కమిటీ నిర్ణయాన్ని వెనకకు తీసుకోవాలన్నారు.



ముస్లిం నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

మల్లాపూర్ ఘటన దర్యాప్తు వేగవంతం

జగిత్యాల ఎస్పీ అనంతశర్మ

మల్లాపూర్, న్యూస్‌టుడే: మల్లాపూర్‌లో ఓ ప్రార్థనాలయంలో జరిగిన ఘటనకు సంబంధించి దర్యాప్తును వేగవంతం చేసినట్లు జగిత్యాల ఎస్పీ అనంతశర్మ తెలిపారు. మల్లాపూర్‌లో మంగళవారం సాయంత్రం అనుమానిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కేసు దర్యాప్తులో సాంకేతికతను వినియోగించుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నిందితులు ఎంతటి స్థాయిలో ఉన్నా పట్టుకొని తీరుతామన్నారు. మజీద్ పరిసర ప్రాంతాలు, భరతమాత చౌరస్తాతో పాటు ఇంతర ప్రాంతాలను పోలీసులతో కలిసి పరిశీలించారు. మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, సీఐ రాజశేఖర్ రాజు, ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింలు సంయమనం పాటించాలి

మల్లాపూర్, న్యూస్‌టుడే: మల్లాపూర్ ఘటనకు కారకులైన వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారని, ముస్లింలు సంయమనం పాటించాలని జగిత్యాల కలెక్టర్ శరత్ కోరారు. మంగళవారం మల్లాపూర్‌లో మజీద్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఘటన తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ముషారఫ్‌అలీ, ఎస్పీ అనంతశర్మ, డీఎస్పీ మల్లారెడ్డి, కమిటీ సభ్యులు సత్తార్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లపై ఒత్తిడి తగదు

న్యూస్‌టుడే, కరీంనగర్ (మంకమ్మతోట): ఆర్టీసీ డ్రైవర్లపై యాజమాన్యం విపరీతమైన ఒత్తిడి పెట్టడం ఎంత మాత్రం తగదని ఆర్టీసీ డ్రైవర్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు రత్నం అన్నారు. మంగళవారం సాయంత్రం పాత్రికేయుల భవనంలో తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్స్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంతి లేకుండా డ్రైవర్లకు విధులు అప్పగించి, తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. సూపర్ లగ్జరీ బస్సులో మొదలైన టిన్ మిషన్, ఇప్పుడు పల్లెవెలుగులో కూడ ప్రవేశపెట్టారని ఆరోపించారు. పల్లెవెలుగులో టిన్ మిషన్ వినియోగించడం కష్టమన్న డ్రైవర్లను డిపో స్పేర్‌లో ఉంచడం, బదిలీ చేస్తామని బెదిరించడం సరికాదన్నారు. డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నా గుర్తింపు సంఘం పట్టన్నట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. డ్రైవర్ల ఐక్యత కోసమే ఈ ఫెడరేషన్ ఏర్పాటు చేశామని, ఐక్యతతో సమస్యలన్నింటిని పరిష్కరించుకుందామన్నారు. ప్రస్తుతం ఫెడరేషన్‌లో కరీంనగర్ -1 డిపోకు చెందిన డ్రైవర్లే ఉన్నారని, దీన్ని మరిన్ని డిపోలకు విస్తరించి, ఫెడరేషన్‌ను బలోపేతం చేస్తామన్నారు. సమావేశంలో ఛైర్మన్ రాజయ్య, అధ్యక్షులు కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.ఎ. కుమార్, కార్యదర్శి కె.జంపన్న, కోశాధికారి కె.దిలిప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నం


మథర్‌థెరిస్సా- శ్రీచైతన్య జట్ల మధ్య పోటీ


బౌల్డ్: ట్రినిటి- వాగేశ్వరీ


క్యాచ్ మిస్: ట్రినిటి- వాగేశ్వరీ


కమలా- ప్రతిమా తలపడుతున్న జట్లు


5 కెట్లు తీసుకున్న సతీష్

సెమీస్‌కు చేరిన సీనియర్ జట్లు

ఉత్సాహంగా ఈనాడు స్ప్రైట్ ఈసీసీ కప్-2017

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: కరీంనగర్‌లో ఈనాడు స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సీనియర్ జట్లు సెమీస్‌కు చేరుకున్నాయి. మరో ఆటతో విజేతగా నిలిచేందుకు శక్తికి మంచి తలపడతున్నారు. నారాయణ విద్యాసంస్థల సహకారంతో 'ఈనాడు' స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు ఉత్సహంగా సాగుతున్నాయి. ఈ టోర్నీ జిల్లా స్పాన్సర్‌గా ట్రినిటి విద్యా సంస్థలు వ్యవహరిస్తున్నాయి. సోమవారం గౌరిశెట్టి వెంటకయ్య మెమోరియల్ (ఎస్సారార్) క్రీడామైదానంలో పోటీల్లో తలపడుతూ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.

Title Sponsor Sprite
Main Sponsor NARAYANA EDUCATIONAL INSTITUTIONS
Associate Sponsor SRM Institute of Science and Technology
Regional Sponsor సుధాకర్ పైపులు మరియు ఫిట్టింగులు / వైర్స్ & కేబుల్స్
Driven by Hero
Medical Partner ESTD-2003
District Sponsor ట్రినిటి విద్యాసంస్థలు ★ పెద్దపల్లి ★ కరీంనగర్
Online Associate eeYuva
TV Partner ETV తెలంగాణ
Organised by EENADU The Largest Circulated Telugu Daily
Supported by GOVERNMENT OF TELANGANA తెలంగాణ ప్రభుత్వము

పోటీ పడ్డాయి..సెమిస్‌కు చేరుకున్నాయి..

ట్రినిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరీంనగర్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి రెండు వికెట్లు నష్టానికి 121 పరుగులు లక్ష్యంగా పెట్టారు. తరువాత బ్యాటింగ్ చేసిన వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరీంనగర్ జట్టు 5 వికెట్ల నష్టానికి 87 పరుగులు చేసింది. ట్రినిటి జట్టు 34 పరుగులతో గెలుపొందింది. శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరీంనగర్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 61 పరుగులు చేసింది. తరవాత బ్యాటింగ్ చేసిన మథర్‌థెరిస్సా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పెద్దపల్లి జట్టు 6.5 ఓవర్లలో లక్ష్యం పూర్తి చేసింది. మథర్ థెరిస్సా జట్టుకు చెందిన సతీష్ 4 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకుని ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. ప్రతిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ జట్టుపై కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సింగాపూర్ విజేతగా నిలిచింది. శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల గోదావరిఖని జట్టు తొలత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన మథర్‌థెరిస్సా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెద్దపల్లి జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 49 పరుగులు మాత్రమే చేసింది. శ్రీచైతన్య జట్టు 44 పరుగుల తేడాతో గెలుపొందింది. ట్రినిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరీంనగర్ జట్టు తొలత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 50 పరుగులు చేసి ఆల్‌అవుట్ అయింది. తరువాత బ్యాటింగ్ చేసిన నిగమ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి జట్టు 7 ఓవర్లలోనే లక్ష్యం పూర్తి చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జె.ఎన్.టి.యు. మంథని జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 56 పరుగులు చేసింది. తరవాత బ్యాటింగ్ చేసిన శ్రీఅరుణోదయ జట్టు 7.3 ఓవర్లలో లక్ష్యం పూర్తి చేసింది.

సీనియర్స్‌తో నేడు సెమీస్

✦ ఉదయం 10.00 గంటలకు కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సింగాపూర్- నిగమ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి.

✦ మధ్యాహ్నం 1.00 గంటలకు శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్ల- శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల గోదావరిఖని.


శ్రీచైతన్య- మథర్‌థెరిస్సా


జె.ఎన్.టి.యు. - శ్రీఅరుణోదయ


ట్రినిటి- నిగమ

కనీస వేతన చట్టం అమలు చేయాలి


నూతన కాలమానిని ఆవిష్కరిస్తున్న సహాయ కార్మిక కమిషనర్ నీలిమ

న్యూస్‌టుడే, కరీంనగర్ (మంకమ్మతోట): జిల్లాలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కారు, పాఠశాల వ్యాన్ డ్రైవర్లకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని సహాయ లేబర్ కమిషనర్ ఎం.నీలిమ అన్నారు. మంగళవారం స్థానిక పాత్రికేయుల భవనంలో కరీంనగర్ జిల్లా ఆల్ ప్రైవేట్ కారు డ్రైవర్స్ యూనియన్ నూతన సంవత్సర కాలమానిని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనంతో పాటు డ్రైవర్లకు పీఎఫ్, బోనస్ చెల్లించాలన్నారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ కనీసం 15 వేల వేతనం ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుడికందుల సత్యం, ప్రధానకార్యదర్శి పున్నం రవి, దండు నరసింహ స్వామి, రాజు, ఉపేందర్, రవి, వెంకన్న, రమేశ్, సంతోష్, సతీష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కాంగ్రెస్ నేతల మొసలి కన్నీరు


మాట్లాడుతున్న సునీల్‌రావు

రాంపూర్(కరీంనగర్), న్యూస్‌టుడే: రైతులకు ఏనాడు మేలు చేయని కాంగ్రెస్ నాయకులు నేడు వారి కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని, తెరాస ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నట్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, తెరాస కార్పొరేటర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధర లేదంటూ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేసిన పలు ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాల కంటే రైతులకు ఎక్కువ అభివృద్ధి చేయడం వల్లనే రైతులు తెరాస ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని చెప్పారు. పంటలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ మొత్తంలోనే కల్పిస్తున్నామని, అవసరమైతే మార్కెట్‌యార్డుల్లో రికార్డులను, జగిత్యాల మార్కెట్ కమిటీని జీవన్‌రెడ్డి సందర్శిస్తే తెలుస్తుందన్నారు. జీవన్‌రెడ్డి లాంటి కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ గల్లంతవుతుందని భావిస్తూ రైతాంగాన్ని మభ్యపెడుతూ లబ్ధిని పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి వాటిని మానుకోవాలని సూచించారు. రైతుల పక్షాన నిలుస్తున్న తమ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు, కాకతీయ కాలువల లైనింగ్‌లకు మరమ్మతులను చేస్తుందని వివరించారు. సమావేశంలో తెరాస నాయకులు కన్నం శ్రీనివాస్, చంద్రమౌళి, ఉపేందర్, వెంకట్రావు, హరీష్, వినోద్, అనీల్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

అధ్యాపకుడి ఆవిష్కరణలకు పేటెంట్


డాక్టర్ యశ్‌పాల్ సింగ్‌ను అభినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపల్

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే: కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ యశ్‌పాల్ సింగ్ పరిశోధనల ఫలితంగా ఆవిష్కరించిన నాలుగు ప్రాజెక్టులకు పేటెంట్ హక్కులు పొందేందుకు అర్హత లభించిందని శ్రీచైతన్య విద్యా సంస్థల సెక్రటరీ ముద్దసాని రమేశ్ రెడ్డి తెలిపారు. శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్న డాక్టర్ యశ్‌పాల్ సింగ్ రూపొందించిన స్మార్ట్ పెన్‌డ్రైవ్, వేలి ముద్రలు గుర్తించే వాస్తవిక ఏటీఎం, మనీ ట్రాన్స్‌ఫర్ బీఎంటీ రీడర్ సిస్టమ్‌ల గురించి భారత మేధో సంపత్తి హక్కుల కార్యాలయానికి నివేదించగా వాటిని అంగీకరించి పేటెంట్ హక్కు ఇచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించారు. అలాగే నాలుగో ప్రాజెక్ట్ ఆటోమాటిక్ ఛానల్ స్విచ్ సిస్టమ్‌ను డాక్టర్ గిరిరాజ్‌తో కలిసి ఆవిష్కరించి నివేదించారని పేర్కొన్నారు. యశ్‌పాల్ సింగ్‌ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అభినందించారు. కళాశాల పరిశోధానాభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ఇతర అధ్యాపకులు పేటెంట్ అర్హతకు కృషి చేయాలని సూచించారు.

BANK EXAMS

GENERAL AWARENESS

ప్రతిభ

★ Bank of Maduhra Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

Present CEO of NCDEX is ...?



Writer: Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR, ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught
By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far
The shortest road to speak and write it.'
- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!



ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!

■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.



నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ - గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సారెస్పీ ఈఈ సతీష్‌కుమార్

ఏప్రిల్ 15 వరకు సాగునీరందిస్తాం

ఎస్సారెస్పీ ఈఈ సతీష్‌కుమార్

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: ఎనిమిదిరోజులు ఆన్, ఏడు రోజులు ఆఫ్ పద్ధతిలో ఏప్రిల్ 15 వరకు ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు సాగునీరందిస్తామని ఎస్సారెస్పీ ఈఈ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సుల్తానాబాద్‌లోని ఎస్సారెస్పీ ఉప డివిజన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రబీసీజన్ ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 25 నుంచి ఎస్సారెస్పీ డి-86, 83 కాలువల ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేశామని, ఎస్సారెస్పీ విద్యుత్తు టర్బైన్లలో తలెత్తిన సాంకేతిక లోపంతో విడుదల కావాల్సిన 3500 క్యూసెకుల నీటిలో కేవలం 1200 క్యూసెకుల నీరు విడుదల కావడంతో సరఫరాలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఉన్నతాధికారుల సలహాల మేరకు ఈనెల 9 నుంచి విడుదలయ్యే రెండో విడత సాగునీరులో డి-86 కాలువకు 3 రోజులు, డి-83 కాలువకు 3 రోజులు పూర్తిసామర్థ్యంతో నీరు విడుదల చేస్తామన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో కేవలం 35 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు రైతులు ఆరుతడి పంటలపై దృష్టిసారించాలని, రైతులు బావులు, కుంటలు, చెరువులు నింపకుండా కేవలం పొలాలకే సాగునీరును పొదుపుగా వాడుకోవాలని కోరారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఆయన వెంట ఎస్సారెస్పీ అధికారులు మధుమతి, రమేష్, కిరణ్, గంగుబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువల మరమ్మతులకు టెండర్లు పూర్తి

ఎస్సారెస్పీ స్టేజీ-1 కాలువల మరమ్మతులకు సంబంధించి రూ.800 కోట్ల పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తిచేసుకున్నామని ఎస్సారెస్పీ ఈఈ సతీష్‌కుమార్ పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎరియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకొ చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, మధ్యాహ్నం: 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.
1. మామిడి తోటల్లో యాజమాన్య, సస్యరక్షణ చర్యలు
2. గ్లాడియోలస్ సాగులో మెలకువలు
3. రబీ, వేసవి వేరుశనగ సాగులో మెలకువలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



ETV తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు.
1. అంతటా సేంద్రియ నామజపం ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్
2. ఆధునిక హంగులతో ఆర్గానిక్ డెయిరీ ఐటితో సులువుగా నిర్వహణ
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి.యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

వేలిముద్ర వేసి.. ఎరువులు తీసుకెళ్లి..

● అమల్లోకి నూతన విధానం ● రెండు రోజుల్లోనే 2700 క్వింటాళ్ల విక్రయం

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు జనవరి 1 నుంచి పీవోఎస్ యంత్రాలతోనే రసాయన ఎరువుల అమ్మకాలను జరుపుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలో 315 రసాయన ఎరువుల దుకాణాలకుగాను మంగళవారం వరకు 261 దుకాణాల్లో ఎరువుల అమ్మకాలను పీవోఎస్ యంత్రాలతో చేపట్టగా వందశాతం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. నత్రజని, భాస్వరం, పొటాష్, మిశ్రమ, సూటి తదితర అన్నిరకాల రసాయన ఎరువులను రైతులు ఈపోస్ యంత్రం ఆధారంగానే కొనుగోలు చేస్తున్నారు. ఆధార్‌కార్డు వివరాలను పీవోఎస్ యంత్రాలసాయంతో వేలిముద్రవేసి రైతులు ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో సాధారణ పరిస్థితులో సాలీనా యూరియా 50 వేల టన్నులు, డీఏపీ 15 వేల టన్నులు, పొటాష్ 11 వేలు, సూపర్ 1,250, కాంప్లెక్స్ 22 వేల టన్నుల ఎరువులను రైతులు అన్ని రకాల పంటలకు, పండ్లతోటలకు వినియోగిస్తున్నందున ఆధార్ ఆధారితంగా ఎరువులను కొనుగోలు చేసినపుడు రైతులకు మేలు కలుగుతుంది. అనధికారికంగా పీవోఎస్ యంత్రాల సాయంలేకుండా జీరోగా ఎరువులను అమ్మితే నేరంగా పరిగణించి సదరు వ్యాపారులపై కేసులు నమోదుచేసి లైసెన్స్‌ను రద్దుచేస్తారు కాబట్టి జీరో క్రయవిక్రయాలు, నకిలీల అమ్మకాలు నిరోధించబడతాయి. ఈ సందర్భంగా పీవోఎస్ ద్వారా ఎరువుల అమ్మకాలపై పలువురు తమ అభిప్రాయాలను ఇలా వెల్లడించారు.



బస్తాలను తీసుకెళ్తున్న రైతులు



ఈ చిత్రం జగిత్యాలలోని ఎరువుల విక్రయ దుకాణంలో రసాయన ఎరువులను ఆధార్ అనుసంధానం ద్వారా రైతులు కొనుగోలు చేస్తున్నది. పాయింట్ ఆఫ్ సేల్ యంత్రాల సాయంతో వేలిముద్ర ద్వారా రైతులు ఎరువులను కొనాలన్న విధానం ప్రవేశపెట్టగా కేవలం రెండు రోజుల్లోనే జిల్లాలో 2,700 క్వింటాళ్ల రసాయన ఎరువులను రైతులు నూతన విధానంలో కొనుగోలు చేశారు.



ప్రాథమిక వ్యవసాయ సంఘంలో పీవోఎస్ యంత్రంలో రైతువివరాల నమోదు చేస్తున్న దృశ్యం

ఎరువులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు



- అత్తినేని వెంకట్రాజం, రైతు అంబారిపేట

నేను జగిత్యాలలోని దుకాణంలో ఆధార్‌ద్వారా వేలిముద్రవేసి ఎరువులను కొన్నా ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు. దుకాణానికి వచ్చిన కొద్దిసేపటికే వివరాలను తీసుకున్నారు. నాకు బిల్లు కూడా ఇవ్వడంతో సర్కారు ధరమేరకే పైసలిచ్చాను. ఈ పద్ధతి ద్వారా ఎరువుల బస్తాలకు ఎక్కువగా వసూలుచేసే అవకాశంలేదు కాబట్టి రైతులకు సరియైన ధరకే ఎరువులు దొరుకుతాయి. బిల్లులుంటాయి కాబట్టి నమ్మకముంటుంది.

చాలామంది రైతుల్లో అనుమానాలున్నాయి



-ఎ.సుదర్శన్‌రెడ్డి, రైతు లక్ష్మీపూర్

ఎరువులను ఆధార్‌తో కొన్నప్పుడు రాయితీకూడా చెల్లించాల్సి వస్తుందని, ధరలు పెరుగుతాయనే భయం చాలామంది రైతుల్లో నెలకొంది. పాతధరకే ఎరువులను అమ్ముతున్న విషయం, ధరలు పెరగవనే విషయాన్ని రైతులకు తెలపాలి. వేలిముద్రలను తీసుకోవడం, ఆధార్ అనుసంధానం పల్లెల్లో అంతర్జాల సమస్యతో ఆలస్యమవుతుంది కాబట్టి ఇలాంటి ఇబ్బందులను తీర్చాలి. ప్రతి దుకాణంలోనూ పీవోఎస్‌తోనే అమ్మేలా చూడాలి.

ఊళ్లలోని అమ్మకాలను పూర్తిగా అరికట్టాలి



- అనుపురం రాజన్న, రైతు జాప్తాపూర్

ఊళ్లల్లో మిశ్రమ ఎరువులను ఒకరైతు ద్వారా మరోరైతుకు ఇవ్వడం గతంలో పెద్దఎత్తున జరిగింది. ఇప్పట్నుంచి పీవోఎస్‌తో నే అమ్మాలని చెప్పటం బాగుంది. దీనిద్వారా మోసాలు తగ్గుతాయి. అన్ని వివరాలను నమోదు చేసినపుడు మోసానికి ఆస్కారముండదు, జీరో అమ్మకాలు, ధరల పెంపు ఉండదు. రైతులందరికీ అందుబాటులో ఉండేలా ప్రతి గ్రామంలోనూ ఎరువుల దుకాణంలో పీవోఎస్ యంత్రాలనుంచాలి. విత్తనాలు, పురుగుమందులన్నీ ఆన్‌లైన్ ద్వారా అమ్మితే మరింత బాగుంటుంది.

రైతుల నుంచి స్పందన బాగుంది



- యాంసాని శ్రీనివాస్, విక్రయదారు

పీవోఎస్ యంత్రాలతో అమ్ముతుండటాన్ని రైతులు ఆమోదిస్తున్నారు. ఐతే యంత్రాలను స్థానికంగా మరమ్మతు చేసేలా, ఇంటర్నెట్‌లో సమస్యలు తలెత్తకుండా చూడాలి. రైతులు నగదుకన్నా కార్డులద్వారా ఎరువులను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లయితే నగదురహిత లావాదేవీలు పెరుగుతాయి, రైతులకు లబ్ధి చేకూరుతుంది. దుకాణాదారుల్లోనూ నమ్మకాన్ని పెంచి వారి ఇబ్బందులను తీర్చాలి. పల్లెల్లో బిల్లుల్లేకుండా జరిపే అన్నిరకాల అమ్మకాలను నిరోధించాలి.

ఈపోస్ యంత్రంతోనే అమ్మకాలు



- గాజెంగి వేణు, జగిత్యాల సహకార సంఘం సీఈవో

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జనవరి 1 నుంచి అన్నిరకాల రసాయన ఎరువుల అమ్మకాలను ఈపోస్ యంత్రాలతోనే జరుపుతున్నాం. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేకపోగా రైతులుకూడా ఆధార్‌కార్డును వెంట తెచ్చుకుని ఎరువులను తీసుకుంటున్నారు. ఒకేసారి ఎక్కువ సంఖ్యలో రైతులు వచ్చినపుడు సమస్య తలెత్తే అవకాశమున్నందున సాంకేతిక సహాయకులను అందుబాటులో ఉంచాలి, ఆన్‌లైన్‌లో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.





స్వామివారికి పుష్పార్చన చేస్తున్న అర్చకులు; స్వామివారికి పుష్పాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న మహిళలు

కనుల పండువగా శ్రీవేంకటేశ్వరస్వామి పుష్పయాగం

మల్లాపూర్, న్యూస్‌టుడే: మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పుష్పయాగం కనుల పండువగా నిర్వహించారు. తితిదే ఆచార్య పురుషులు మద్వీరపల్లి కూనప్ప శ్రీనివాస రాఘవాచార్యుల పర్యవేక్షణలో వేడుక కొనసాగింది. మధ్యాహ్నం స్థానిక హనుమాన్ ఆలయం నుంచి పుష్పాలను మహిళలు ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మంటపంలో స్వామివారికి యాగం చేశారు. కార్యక్రమంలో సర్పంచి రాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గంగరాజం, సీడీసీ ఛైర్మన్ ఆదిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు జలపతిరెడ్డి, మాజీ సర్పంచి డబ్బ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంజన్న దర్శనానికి మెట్లదారిన వెళ్తున్న భక్తులు

అంజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

మల్యాల, న్యూస్‌టుడే: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో సందడిగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరలివచ్చిన వారితో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. జనవరి మాసాంతం నుంచి జరగనున్న సమ్మక్క-సారలమ్మ ఉత్సవాల సందర్భంగా వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.

కాకతీయ కాలువకు నీటివిడుదల నిలిపివేత

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: శ్రీరామ్‌సాగర్ జలాశయం నుంచి కాకతీయ కాలువకు నీటివిడుదలను మంగళవారం మధ్యాహ్నం నిలిపివేశారు. ఎస్సారెస్పీ నుంచి ఎల్‌ఎండీ ఎగువ వరకుగల 0-146 కిలోమీటర్ల రబీ ఆయకట్టుకు డిసెంబరు 25వ తేదీ నుంచి మొదటి నీటితడిని విడుదల చేయగా ఎనిమిది రోజుల సరఫరా ముగియడంతో నీటివిడుదలను ఆపివేశారు. తిరిగి ఏడు రోజుల విరామం తరువాత రెండో నీటి తడిని రబీ పంటలకు వదలనున్నారు. ఎస్సారెస్పీనుంచి సరస్వతి కాలువకుకూడా నీటివిడుదలను ఆపివేయగా లక్ష్మీ కాలువకు 250, గుత్ప, ఆలీసాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున నీటిని వదులుతున్నారు. జలాశయం గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 90.313 టీఎంసీలుకాగా ప్రస్తుతం 42.452 టీఎంసీల నీరు నిల్వఉంది.

చివరి అవకాశం DSC స్కూల్ అసిస్టెంట్స్
35-Days FAST TRACK
సోషల్ | Bio-Sci | Maths | తెలుగు
ALL మెథడ్స్ ప్రత్యేక బ్యాచ్‌లు ప్రారంభం
బ్యాచ్‌లు Jan - 5th @ 9 AM-6 PM
Rc's టీచర్స్ అకాడమి, కరీంనగర్ 988 541 9010



చొప్పదండి

నూతన కార్యవర్గం ఎన్నిక

మల్యాల, న్యూస్‌టుడే: ఓబులాపూర్ నవయుగ యువజన సంఘం అధ్యక్షు నిగా విష్ణువర్ధన్, ఉపాధ్యక్షునిగా వి.గంగాధర్, కోశాధికారిగా టి.గంగాధర్, కార్య దర్శిగా ఎండీ. రశీద్, సలహాదారులుగా పి.మల్లేశం, ఎ.రాజలింగారెడ్డి, డి. మొండయ్య, బి.విజయ్ ఎన్నికైనట్లు సంఘం నాయకులు తెలిపారు.

తూము నిర్మాణ ప్రదేశం పరిశీలన

వెలిచాల (రామడుగు): వెలిచాల గ్రామంలోని పెద్ద, చిన్న చెరువులను నింపేందుకు తాడిజెర్రి సమీపంలో తూము ఏర్పాటు చేసే ప్రదేశాన్ని ఎంపీటీసీ సభ్యుడు యాదగిరి ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం పరిశీలించారు. రూ.27 లక్షలతో తూము ఏర్పాటు చేయనున్నారని ఆయన తెలిపారు. ప్రభాకర్, కనయ్య, దిలీప్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.



మందుబాబులు, కుటుంబసభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ

మందుబాబులకు కౌన్సెలింగ్

చొప్పదండి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి మద్యం తాగి పోలీసులకు పట్టుబడిన మందుబాబులకు వారి కుటుంబసభ్యుల సమక్షంలో మంగళవారం సీఐ రమేష్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ కార్యాలయంలో మందుబాబులకు వారి కుటుంబసభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. సర్కిల్ పరిధిలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో ఆదివారం ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టామన్నారు. తనిఖీలు నిర్వహించి 34 కేసులు నమోదు చేశామని తెలిపారు. తాగి నడపం వల్ల కలిగే నష్టాలను వివరించారు. తాగి వాహనాలు నడపకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీపీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి, నిందితులను కోర్టులో హాజరుపరిచామని సీఐ వివరించారు. రామడుగు, గంగాధర ఎస్సైలు నరేష్‌రెడ్డి, స్వరూప్‌రాజ్, హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల సందర్శన



శనగ పంటను పరిశీలిస్తున్న ఏవో జ్యోతి

నమిలికొండ(కొడిమ్యాల), న్యూస్‌టుడే: కొడిమ్యాల మండలంలోని నమిలికొండ గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను మండల వ్యవసాయాధికారులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి పి.జ్యోతి గ్రామంలోని వరినారు, శనగ, పత్తి పంటలను పరిశీలించారు. మండలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వరినారులో రాత్రి సమయంలో నీరు తీసివేసి, ఉదయాన్నే పెట్టుకోవాలని సూచించారు. అంతేగాక నారు మడుల్లో జింక్ లోపాన్ని గుర్తించామని, ఇందుకోసం లీటరుకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు చెప్పారు. ఏఈవో శ్రీలత, రైతులు కె.రఘుపతిరెడ్డి, కె.లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బాబాకు ప్రత్యేక పూజలు, అన్నదానం



బాబాకు పూజలు చేస్తున్న మహిళలు

కొడిమ్యాల, న్యూస్‌టుడే: కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీషిర్డీ సాయిబాబ ఆలయంలో నూతన సంవత్సరం ప్రథమ పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ అర్చకులు నాగరాజు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమస్య: చొప్పదండిలోని ఎంఈవో కార్యాలయం సమీపంలో ఉన్న విద్యుత్ దీపం కొద్ది నెలలుగా వెలగడంలేదు. వెంటనే నూతన విద్యుత్ దీపాన్ని అమర్చగలరు.

- స్థానికులు, చొప్పదండి

సమాధానం: గ్రామపంచాయతీ విద్యుత్ విభాగం సిబ్బంది పంపించి నూతన విద్యుత్ దీపాన్ని అమర్చుతాం.

- వెంకటరాజశేఖర్, ఈవో

మీరూ స్పందించండి

మీ గ్రామాల్లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా గ్రామాల్లోని సమస్యను ఫొటో తీసి, పేరు, ఊరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సప్ నంబర్లకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం.

సమస్యల చిత్రాలు పంపించాల్సిన వాట్సప్ నంబర్లు	
గంగాధర	9441122082
చొప్పదండి	9010440042
చొప్పదండి పట్టణం	9989187273
మల్యాల	8008573511
రామడుగు	9951214116
కొడిమ్యాల	9701571735

చొప్పదండి, న్యూస్‌టుడే:



సమస్య: చొప్పదండి శివారులోని ఋూస్నీ పాఠశాల సమీపంలో రోడ్డు మరమ్మతులు అసంపూర్తిగా వదిలి వేయడంతో రాష్ట్ర రహదారిపై గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రమాదకరంగా ఉన్న రోడ్డును మరమ్మతు చేయించగలరు.

- స్థానికులు, చొప్పదండి

సమాధానం: ప్రమాదకరంగా ఉన్న గుంతలను వెంటనే మరమ్మత్తు చేసేలా చర్యలు తీసుకుంటాం.

- గుర్రం భూమారెడ్డి, ఎంపీపీ



సమస్య: చొప్పదండిలోని శంభునిగుడి, సమ్మక్క, సారలమ్మ ఆలయాల సమీపంలో నాటేందుకు తీసుకువచ్చిన టేకు మొక్కలను వృధాగా వదిలివేయడంతో ఎండిపోతున్నాయి. మొక్కలు పాడవకుండా నాటించండి. **- స్థానికులు, చొప్పదండి**

సమాధానం: ఉపాధి కూలీల కొరత కారణంగా మొక్కలు నాటించలేకపోయాం. రెండు మూడు రోజుల్లో మొక్కలను నాటిస్తాం.

- రాజయ్య, ఈసీ ఉపాధిహామి



సమస్య: కాట్నపల్లి, కోనేరుపల్లి గ్రామ శివారు మధ్యలో ఉన్న ఎస్సారెస్పీ కాలువ వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. మూలమలుపు వద్ద వాహనాలు అదుపుతప్పి కాలువలో పడే ప్రమాదముంది. రక్షణ గోడలు ఏర్పాటు చేయండి. **- స్థానికులు, కాట్నపల్లి**

సమాధానం: ప్రమాదకరంగా ఉన్న ప్రదేశాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సారెస్పీ అధికారుల దృష్టికి తీసుకెళ్తాను.

- గన్ను శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి కాట్నపల్లి.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

రెండు ఎంపీటీసీ స్థానాల్లో ఏడుగురు అభ్యర్థులు



తెరాస అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న శ్రీనివాస్

గంగాధర, న్యూస్‌టుడే: గంగాధర, ఆచంపల్లి ఎంపీటీసీ స్థానాలకు ఈ నెల 11న ఉప ఎన్నికలు జరగనుండగా మంగళవారం నామినేషన్లు వేసే ప్రక్రియ ముగిసింది. గంగాధర ఎంపీటీసీ స్థానానికి తెరాస అభ్యర్థిగా మడ్లపల్లి శ్రీనివాస్, ఆచంపల్లి స్థానానికి తెరాస అభ్యర్థిగా పర్నె రాంరెడ్డిలు నామినేషన్లు వేశారు. ఎంపీపీ దూలం బాలగౌడ్, తెరాస మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, సర్పంచులు, నాయకులు అభ్యర్థులతో మద్దతుగా వచ్చారు. గంగాధర, ఆచంపల్లి గ్రామాల ఎంపీటీసీ సభ్యులు పెరుక మల్లారెడ్డి, సల్వాజి జనార్దన్‌రావుల అకాల మరణంతో ఈ రెండు స్థానాల్లో ఎన్నికలు అనివార్యమయ్యాయి. కాగా గంగాధరలో భాజపా అభ్యర్థిగా మల్లారెడ్డి కొడుకు శ్రవణ్‌కుమార్, తెరాస అభ్యర్థి మడ్లపల్లి శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. ఆచంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పురుమల్ల మనోహర్, తెరాస అభ్యర్థిగా పర్నె రాంరెడ్డి, తెదేపా అభ్యర్థిగా ఎన్.సతీష్, స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్.రాజశేఖర్, కె.లక్ష్మయ్యలు పోటీలో నిలిచారని ఎన్నికల రిటర్నింగు అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

టీఎస్ఐపాస్ సమావేశానికి వెలిచాల సర్పంచి

వెలిచాల(రామడుగు): హైదరాబాద్‌లో టీఎస్ఐపాస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి వెలిచాల సర్పంచి వీర్ల నర్సింగరావుకు ఆహ్వానం అందినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ఆదర్శ గ్రామ పంచాయతీల ఇద్దరు సర్పంచులకు ఆహ్వానం లేఖ పంపారని చెప్పారు. గ్రామంలో శతశాతం మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, హరితహారం, అక్షరాస్యత సాధనపై సమావేశంలో ప్రస్తావిస్తానని ఆయన వివరించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

చొప్పదండి పట్టణం: రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాను ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం సుమలత, జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో చొప్పదండిలోని తెలంగాణ చౌరస్తా వద్ద మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రాత్రిపూట కరెంట్ ఇవ్వడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుతం 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా ప్రారంభించడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, తెరాస మండలశాఖ అధ్యక్షులు గడ్డం చుక్కారెడ్డి, లోక రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచిలు నలుమాచు రామక్రిష్ణ, తోట శేషాద్రి తదితరులున్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

భాజపా నాయకుల వినూత్న నిరసన



ఇల్లు బొమ్మను జడ్పీటీసీ సభ్యురాలికి అందిస్తున్న నాయకులు

వెలిచాల(రామడుగు): ప్రభుత్వం చేపట్టిన పేదలకు రెండు పడక గదుల ఇళ్ల పథకం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని భాజపా నాయకులు మంగళవారం వెలిచాలలో వినూత్న నిరసన తెలిపారు. చిన్న పిల్లలు ఆడుకునే ఇంటి బొమ్మలను పట్టుకొని గ్రామసభ వద్ద ఆందోళన చేపట్టారు. జడ్పీటీసీ సభ్యురాలు కవిత, ఎంపీటీసీ సభ్యుడు యాదగిరికి బొమ్మ ఇళ్లను బహూకరించి త్వరగా రెండు పడక గదుల ఇళ్లు నిర్మించేలా చూడాలని కోరారు. కేంద్రం మూడో విడత ఇళ్ల నిర్మాణానికి సిద్ధమవుతుండంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొదటి విడతను కూడా ప్రాంరభించలేకపోతోందని ఆరోపించారు. నాయకులు నర్సింగం, శ్రీనివాస్, ఐలయ్య, దిలీప్, రాజేందర్, కనకయ్య తదితరులున్నారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
96523 33115, 91000 93834
ప్రతిరోజూ ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

చొప్పదండి

ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలి

చొప్పదండి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని గురుకుల, ఆదర్శ విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమ బోధన ఉన్నట్లుగా కస్తూర్బాగాంధీ విద్యాలయం, తెలుగు మాధ్యమ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని తెలంగాణ నిరుపేదల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుంకె దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని బడుల్లో ఆంగ్ల, మరికొన్నింట్లో తెలుగు మాధ్యమాల్లో బోధించడం వల్ల పోటీ ప్రపంచంలో ఆంగ్ల మాధ్యమం విద్యార్థులకు దీటుగా తెలుగులో చదివిన పిల్లలు రాణించలేక పోతున్నారని తెలిపారు.


చెక్కులు అందిస్తున్న కృష్ణారావు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

హిమ్మత్‌రావుపేట(కొడిమ్యాల), న్యూస్‌టుడే: కొడిమ్యాల మండలంలోని నర్సింహులపల్లె గ్రామానికి చెందిన అంజయ్యకు రూ.12 వేలు, కొండాపూర్‌కు చెందిన రాయనర్సుకు రూ.11,500, వి.వనితకు రూ.15 వేలు, కాసారానికి చెందిన బైశెట్టి లక్ష్మికి రూ.60 వేల చొప్పున సీఎం సహాయనిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. వాటిని తిర్మలాపూర్ సహకార సంఘం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా రాంసాగర్ గ్రామానికి చెందిన ఆకునూరి రాజయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా ఆయన భార్య లక్ష్మికి రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. రాంసాగర్, నర్సింహులపల్లె సర్పంచులు పుట్ట గంగాధర్, ఎగుర్ల తిరుపతి, నాయకులు పులి వెంకటేశ్ తదితరులున్నారు.


రామడుగులో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఇళ్లు లేనివారికి సీఎం క్షమాపణ చెప్పాలి

రామడుగు: రెండు పడకగదుల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని ఇళ్లు లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని తెదేపా మండల అధ్యక్షుడు అమిరిశెట్టి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రామడుగులో కార్యకర్తలో సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే శోభ అసమర్థత కారణంగా రామడుగు మండలంలో ఒక్క రెండు పడకగదుల ఇల్లు కూడా నిర్మాణానికి నోచుకోలేదని ఆరోపించారు. రెండేళ్ల కిందట వెంకటగిరిలో భూమిపూజ చేసి, పనులు అక్కడితో వదిలేశారన్నారు. ఇప్పుడు గోపాల్‌రావుపేటలో భూమిపూజ చేసి ఆరు నెలల్లో పూర్తి చేస్తామనడం పేదలను మభ్యపెట్టడానికేనని మండిపడ్డారు. ఇప్పటికైనా మండలానికి మంజూరైన 70 ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అజయ్‌రెడ్డి, నేరెళ్ల వెంకటేశంగౌడ్, కోరె గట్టయ్య, వెంకటేష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం మండలాధ్యక్షునిగా పర్శరాములు


పర్శరాములు

కొడిమ్యాల: కొడిమ్యాల మండల రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలను జిల్లా అధ్యక్షుడు మర్రిపెల్లి నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షునిగా ఎడెల్లి పర్శరాములు, పధాన కార్యదర్శులుగా చింతలతాడెం నర్సయ్య, వొడ్నాల శంకరయ్య, కోశాధికారిగా మొగిలి సత్యం, ఉపాధ్యక్షులుగా మల్లేశం, వి.దేవయ్య, రవి, నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా రమేష్, జే.అంజయ్య, గౌరవాధ్యక్షునిగా మల్లయ్య ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. నాయకులు గంగమల్లయ్య, రాజమల్లయ్య, నర్సయ్య తదితరులున్నారు.

సత్సంబంధాలకే పోలీసుల గ్రామసందర్శన

కరీంనగర్ గ్రామీణ ఏసీపీ ఉషారాణి

గంగాధర, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతో సత్సంబంధాలకే పోలీసు శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా గ్రామసందర్శన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కరీంనగర్ గ్రామీణ ఏసీపీ ఉషారాణి తెలిపారు. గంగాధర ప్రధాన కూడలిలో మంగళవారం ఎస్సై స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కొందరు ఆయా సంఘటనల్లో ఠాణాకు వచ్చి ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారని, అందుకే నేరుగా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని చెప్పారు. గంగాధరలో కేవలం 10 నిఘా కెమేరాలే ఉండగా మండల వ్యాప్తంగా 1000 కెమేరాలు ఏర్పాటు లక్ష్యంగా విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా డ్రోన్ కెమేరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, ప్రమాదాలకు కారకులైన వారితోపాటు వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఆటోలు, ఇతర వాహనాల్లో ఎక్కువ మంది ప్రయాణించి ప్రాణాలు కోల్పోవద్దని సూచించారు. గంగాధర, ఆచంపల్లి గ్రామాల ఎంపీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని చొప్పదండి సీఐ రమేష్ సూచించారు. ఎవరైనా డబ్బులు ఖర్చు పెట్టినా, మద్యం అందజేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిఘా కెమేరాల ఏర్పాటుకు బృందావన్ స్థిరాస్తి వ్యాపారులు ఏసీపీకి రూ.70 వేల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. సర్పంచి వైద రామానుజం, ఉపసర్పంచి మడ్లపల్లి రమేష్, మాజీ సర్పంచి మీర్జ కొండయ్య, గ్రామ పోలీసు అధికారి రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఏసీపీకి విరాళం చెక్కును అందిస్తున్న స్థానికులు

పల్లెల్లో మొక్కుబడిగా గ్రామసభలు

రామడుగు,న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార మార్గం, అభివృద్ధి పనుల గుర్తింపునకు వేదిక కావాల్సిన గ్రామసభలు మంగళవారం రామడుగు మండలంలో మొక్కుబడిగా సాగాయి. వెలిచాలలో మినహా మిగతా గ్రామాల్లో 10 మంది కూడా సభలకు హాజరు కాలేదు. జనవరి 2 న అధికారిక సభ నిర్వహించాల్సి ఉండగా పంచాయతీ కార్యదర్శులు మినహా మిగతా శాఖ అధికారులు ఒక్కరూ కూడా రాలేదు. మరోవైపు గ్రామంలో ప్రచారం చేయకపోవడంతో ప్రజలకు సభ ఉందనే విషయం కూడా తెలియకుండా పోయింది. రంగసాయిపల్లిలో కేవలం ఈవోపీఆర్‌డీ శశికళ మాత్రమే హాజరయ్యారు. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా సిబ్బంది కార్యాలయానికే పరిమితం అయ్యారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది మోతె, కొరటపల్లిలో ఉదయం శిబిరం నిర్వహించడంతో సభలకు హాజరు కాలేదు. దీంతో గ్రామ సభలు కేవలం అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో సాగాయి. రామడుగు పంచాయతీ కార్యాలయం ఆవరణలో కనీసం సర్పంచి, ఉప సర్పంచి కూడా హాజరు కాలేదు. ఇద్దరు వార్డు సభ్యులు అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఐదుగురు గ్రామస్థులు మాత్రమే వచ్చారు.


రామడుగులో సర్పంచి, ఉపసర్పంచి లేని గ్రామసభ


నారాయణపూర్ గ్రామసభలో సర్పంచి ఒక్కరే...

నారాయణపూర్ (గంగాధర), న్యూస్‌టుడే: ప్రతీ మూడు నెలలకోసారి గ్రామాభివృద్ధి, స్థానికంగా నెలకొన్న సమస్యలు, పన్నుల వసూలు, ఇతర అంశాలపై నిర్వహించే గ్రామసభలు నిర్లక్ష్యంగా సాగుతున్నాయని మంగళవారం జరిగిన సంఘటనను బట్టి తెలుస్తోంది. గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రామసభకు కేవలం సర్పంచి బత్తిని సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బావు మల్లేశం మాత్రమే హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్థులెవరూ రాకపోవడంతో ఎలాంటి చర్చలు, తీర్మానాలు లేకుండానే ముగించారు. పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్‌రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారని, గ్రామస్థులు పనులు ఉండటంతో రాలేదని సర్పంచి తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ


అయ్యప్ప పడిపూజ జరుపుతున్న దీక్షాపరులు

కొడిమ్యాల, న్యూస్‌టుడే: కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో అదిలాబాద్ జిల్లా శబరిమల వ్యవస్థాపకులు చక్రవర్తుల పురుషోత్తం గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి పడిపూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, శివుడు, నారాయణమూర్తి, సుబ్రహ్మణ్యస్వామి వారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చన, అయ్యప్ప స్వామికి రుద్రాభిషేకం చేశారు. అర్చకులు భాస్కరశర్మ, అయ్యప్ప, హనుమాన్ సేవా సమితి సభ్యులు, దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

రైతులకు తీరనున్న సాగునీటి వ్యధ

బీర్‌పూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం సాగునీటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించటంతో రైతుల బాధలు తొలుగుతున్నాయని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని తుంగూరులో గ్రామ ఎర్రచెరువు కాలువ నిర్మాణానికి నిధులు, నిరంతరం విద్యుత్తు సరఫరాపై సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం, ఎంపీల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచి ముక్క శంకర్, ఉపసర్పంచి ఆడెపు మంజుల, దోసారపు బుచ్చన్న, వసంతరావు, చుక్క రమేష్, పిప్పల్ల గంగరాజం, మిట్టపల్లి రామన్న తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
CELL: 7032817900, 7680091013

రైల్వే మార్గానికి స్థల సేకరణ

గర్శకుర్తి (గంగాధర), న్యూస్‌టుడే: కొత్తపల్లి-మనోహరబాద్ నూతన రైల్వే మార్గం కోసం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ శివారులో మంగళవారం అధికారులు స్థల సేకరణకు సర్వే చేశారు. గర్శకుర్తి నుంచి ఉప్పరమల్యాల మీదుగా కురిక్యాల వరకు భూముల సర్వే చేస్తున్నట్లు తహసీల్దారు సరిత తెలిపారు. కార్యక్రమంలో భూముల సర్వే డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ, సర్వేయర్ వేణు, వీఆర్వో శేఖర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని అమ్మకాలను అరికట్టాలి

జగిత్యాల వ్యవసాయం: జిల్లాలోని చాలా మండలాల్లో ప్రస్తుతం గంటగుళికలు, సేంద్రియ పదార్థాల పేరిట రైతులకు జీరోగా పంట ఉత్పాదకాలను అమ్ముతున్నారని వ్యవసాయ వర్సిటీ మాజీ సభ్యుడు రాంరెడ్డి పేర్కొన్నారు. వరిలో అధికంగా పిలకలు వస్తాయని గంట గుళికలను అమ్ముతుండగా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని సేంద్రియ ఎరువులను అంటగడుతున్నారన్నారు. అధికారులు చొరవ తీసుకుని జీరో అమ్మకాలను అరికట్టాలని కోరారు.

గొర్రెల కాపరి మృతి

సారంగాపూర్: పోతారంలో మంగళవారం గొర్రెల కాపరి ఆకస్మాత్తుగా మృతి చెందాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మ్యాకల రాజమల్లయ్య(55) ఉదయం గొర్రెలను మేపడానికి అడవికి తీసుకెళ్లిన రాజమల్లయ్య మధ్యాహ్నం ప్రాంతంలో స్పృహకోల్పోయి పడి ఉండటాన్ని గమనించిన రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎస్ఐ రణధీర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు రాజమల్లయ్య గుండెపోటుతో మృతి చెందాడని నిర్ధారించారు.


నాచుపల్లి ప్రాథమిక పాఠశాలలో వేడుకలు

నూతన సంవత్సర వేడుకలు

కొడిమ్యాల, న్యూస్‌టుడే: మండలంలోని నాచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక, మండల కేంద్రంలోని ఇండో ఇంగ్లీష్ ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరూ నూతన దుస్తులతో బడికి వచ్చి, కేకు కోశారు. తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచారు. ఇండో ఇంగ్లీష్ పాఠశాలలో 20 కిలోల కేకు కోసి, విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ముమ్మాడి హరికృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు ఉషారాణి, బాబి జోసెఫ్ తదితరులున్నారు.


గంగాధరలో కేకు కోస్తున్న ఎంపీపీ బాలగౌడ్

గంగాధర: గంగాధర మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు మంగళవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఎంపీపీ దూలం బాలగౌడ్ కేకు కోశారు. మిఠాయిలు పంచుకున్నారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో రాధారాణి, తెరాస మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, సర్పంచులు నేరేళ్ల భూమాగౌడ్, రాంచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సత్తు కనకయ్య తదితరులున్నారు.

ధర్మపురి

ధర్మపురి దేవస్థానానికి రూ.1.12 లక్షల ఆదాయం

ధర్మపురి, న్యూస్‌టుడే: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి మంగళవారం రూ.1,12,865 ఆదాయం వచ్చిందని ఈవో ఎస్.సుప్రియ తెలిపారు. టికెట్ల ద్వారా రూ.70,737, ప్రసాదాల ద్వారా రూ.31,280, అన్నదానం ద్వారా రూ.10,848 కలిపి మొత్తం రూ.1,12,865 సమకూరిందని చెప్పారు.

రెవెన్యూ గ్రామసభలు

ధర్మారం, న్యూస్‌టుడే: ధర్మారం మండలంలోని నర్సింగాపూర్, కమ్మర్‌ఖాన్‌పేట, పైడిచింతలపల్లి, కానంపల్లి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో చేపట్టిన మార్పులు, చేర్పులపై 1-బీ నకళ్లను, మృతి చెందిన వారసులకు పట్టా మార్పిడి చేసిన ఉత్తర్వులను అందించారు. తహసీల్దారు కె.వై.ప్రసాద్, నాయబ్ తహసీల్దారు కె.శ్రీనివాస్, ఆర్ఐ సమ్మయ్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ధర్మారం విద్యార్థులు

ధర్మారం, న్యూస్‌టుడే: అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ధర్మారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.అంజలి, ఎండి.సల్మా ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.ఛాయాదేవి పేర్కొన్నారు. అక్టోబరు 28న పెద్దపల్లిలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వీరిద్దరూ ప్రతిభ చాటారు. లాంగ్‌జంప్‌లో ఎం.అంజలి, 60 మీటర్ల పరుగు పందెంలో ఎండి.సల్మా మొదటి స్థానంలో నిలిచారు. వీరిద్దరిని నిర్వాహకులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయగా వారితో పాటు శిక్షణ ఇచ్చిన పీఈటీ సౌజన్యను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

సంఘాలు-నియామకాలు


నర్సింహులపల్లి(ధర్మారం): నర్సింహులపల్లి శ్రీకృష్ణదేవరాయ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గాండ్ల స్వామి, ఉపాధ్యక్షునిగా కొమిరిశెట్టి ఓదెలు, కోశాధికారిగా దీటి ఎల్లయ్య, ప్రధానకార్యదర్శిగా కొమిరిశెట్టి సత్యనారాయణ, తదితర కార్యవర్గ సభ్యులను, గౌరవ అధ్యక్షునిగా ఆకుల రాజయ్యలను నియమించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

పెగడపల్లి: పెగడపల్లి గ్రామ శివమార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షునిగా బోగ భూమయ్య, గౌరవ అధ్యక్షునిగా జడల వెంకట్రాజం, ఉపాధ్యక్షునిగా తాటిపాముల లచ్చయ్య, బోగ అంజయ్య, ప్రధాన కార్యదర్శులుగా తాటిపాముల భూమయ్య, కటుకం నర్సయ్య, కోశాధికారిగా బోగ గోపికృష్ణ, సలహాదారుగా సిరిమల్ల మల్లేశం, కార్యదర్శులుగా బోగ శ్రీనివాస్, అశోక్ ఎన్నికయ్యారు.

చిల్వాకోడూర్(గొల్లపల్లి): చిల్వాకోడూర్ గ్రామ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా కూన లక్ష్మీరాజం, ఉపాధ్యక్షులుగా జక్కుల లక్ష్మీరాజం, కార్యదర్శిగా మండల తిరుపతి, కోశాధికారిగా కూన రాజేందర్‌ను ఎన్నుకున్నట్లు చెప్పారు.

ఆయకట్టుకు నీటి విడుదల

రంగధామునిపల్లి(గొల్లపల్లి): డిసెంబరు 25న ఎస్సారెస్పీ నీటిని ఆయకట్టుకు వదలగా మొదటి విడతలో పూర్తయ్యే దశలో ఉండగా డి83ఎ కాలువకు నీరు అందలేదని గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్, ఆత్మకూర్, దమ్మనపేట, వెల్గటూర్ మండలం గుల్లకోట రైతులు నీటిని విడుదలపై ఇటీవల అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయకట్టుకు అందించడానికి రంగధామునిపల్లి చెరువు నుంచి 140 క్యూసెక్కుల నీటిని డి83ఎ కాలువ ద్వారా వదిలారు. కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఈఈలు శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ఏఈ క్రిష్ణ, లస్కర్లు నర్సయ్య, ధర్మయ్య, ఆత్మకూర్ సర్పంచి పాదం రజిత రమేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న ఎస్సారెస్పీ అధికారులు, రైతులు

వేదం.. జీవన నాదం

ప్రచారం చేస్తున్న కటికెనపల్లి వేద పాఠశాల ✦ పద్నాలుగేళ్లుగా నిర్వహణ.. విద్యార్థులకు ఉపాధి

న్యూస్‌టుడే, ధర్మారం: వేదాలు సృష్టికి మూలం. హిందూ సంప్రదాయంలో ప్రతి శుభకార్యం వేదంతో ముడిపడి ఉంటుంది. వేదాన్ని మనిషి జీవితానికి అన్వయిస్తూ ప్రజలకు మేలు చేసేలా చేయడాన్నే పౌరోహిత్యం అంటారు. అయితే ఉన్నత చదువులు, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో వేదం నేర్చుకునేవాళ్లు తక్కువై పురోహితులకు డిమాండు ఏర్పడింది. ఈ అంతరాన్ని పూడ్చేందుకు, వేద విద్యను అంతరించిపోకుండా తనవంతుగా చేయగలిగినంత చేయాలన్న ఆలోచనతో కటికెనపల్లిలోని దశపుత్రి ఈతామాత స్థలంలో వేద పాఠశాలను ప్రారంభించారు. పద్నాలుగేళ్లుగా ఈ పాఠశాలలో వేదం నేర్చుకున్న వంద మందికి పైగా విద్యార్థులు ఉపాధి పొందుతున్నారు. వేదాన్ని ప్రచారం చేస్తున్న ఈ పాఠశాలపై 'న్యూస్‌టుడే' కథనం.



వేదం నేర్చుకుంటున్న విద్యార్థులు

దాతల సాయంతో నిర్వహణ

2003లో విశ్రాంత ఇంజనీరు రామోజు చిరంజీవచార్యుల విరాళంతో బ్రహ్మంగారి ఆలయ వ్యవస్థాపకులు కొమురవెల్లి భూమయ్యాచార్యులు వేద పాఠశాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. మొదటి సంవత్సరం ఇద్దరు బాలికలు, ఓ బాలుడితో మొదలైన పాఠశాల దినదిన ప్రవర్ధమానమై ప్రస్తుతం 18 మంది విద్యార్థులతో నడుస్తోంది. మూడేళ్లపాటు నిర్వహించే ఈ కోర్సులో విద్యార్థులు ప్రతి సంవత్సరం చేరతారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు వెళ్తారు. పాఠశాల నిర్వహణకు దాతలు, పూర్వ విద్యార్థులు విరాళాలు అందిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాల భవనం నిర్మిస్తుండగా ఆలయ ఆవరణలోనే తరగతులు నిర్వహిస్తున్నారు.

చదువు.. సంస్కారం

మూడేళ్లపాటు నిర్వహించే ఈ కోర్సులో మొదటి సంవత్సరం సంస్కృత వ్యాకరణం, నీతి సూత్రాలు, క్రమశిక్షణ, త్రికాల సంధ్య, సమాజం, తల్లిదండ్రుల పట్ల గౌరవం, నడవడిక, ఎదుటివారితో మర్యాదగా మాట్లాడాల్సిన తీరును నేర్పిస్తారు. రెండో సంవత్సరం శ్లోకాలు, మంత్రాలను నేర్పిస్తారు. వివిధ శుభకార్యాలను చేసే పద్ధతులు, చదవాల్సిన మంత్రాలను కంఠస్థం చేయిస్తారు. మూడో సంవత్సరంలో శుభకార్యాలను వారితో చేయిస్తారు. ఇక్కడ వేదం నేర్చుకున్న విద్యార్థులు మంత్రాలను స్పష్టంగా, ప్రతిధ్వనించేలా చదవడం ఈ పాఠశాల ప్రత్యేకత. ఇక్కడి విద్యార్థులు కరీంనగర్, పెద్దపల్లి తదితర పట్టణాలకు వెళ్లి శుభకార్యాలు నిర్వహించి వస్తుంటారు. శిక్షణ సమయంలో విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నారు.

ఉపాధికి ఊతం

ప్రస్తుతం ఉన్నత విద్యలభ్యసించినా ఉద్యోగాలు లభిస్తాయన్న నమ్మకం లేకపోవడంతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు వేదం నేర్పించాలని ఆలోచిస్తున్నారు. ఈ పాఠశాలలో వేదం నేర్చుకున్న విద్యార్థులు వంద మందికి పైగా ఉండగా వేర్వేరు జిల్లాల్లోని ఆలయాల్లో అర్చకులుగా, గ్రామాల్లో పురోహితులుగా పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. పైగా పదో తరగతికి ముందు వేదం నేర్చుకుంటే తిరిగి చదువు కొనసాగించే వెసులుబాటు ఉండటంతో ఆసక్తి చూపుతున్నారు. ఉన్నత విద్యలు అభ్యసించి ఉద్యోగాలు రానివారు, నామమాత్రంగా చదివి, వేదంపై ఆసక్తి కలిగి.. ఏ ఉపాధిలేని వారూ వేదం నేర్చుకుంటున్నవారిలో ఉన్నారు.

చిన్నతనం నుంచే ఆసక్తి:



వీణవంక అరుణ్, మొగుళ్లపల్లి

మాది భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి. ఆరో తరగతి వరకు చదువుకున్నా. ఈ సంవత్సరమే వేద పాఠశాలలో చేరాను. నేను పౌరోహిత్యం చేయాలనేది అమ్మానాన్నలకు ఉండేది. నాకూ ఆసక్తి ఉండటంతో చదువు మానేసి వేదం నేర్చుకుంటున్నా. మూడేళ్లలో ఈ కోర్సు పూర్తిచేసి మళ్లీ చదువును కొనసాగిస్తాను.

భవిష్యత్తు కోసం: మంచొళ్ల నవీన్, బీబీపేట



మిగతా వృత్తులతో పోలిస్తే పౌరోహిత్యానికి సమాజంలో ఆదరణ ఉంది. రానురానూ వేదం నేర్చుకునే వాళ్లు తక్కువగా ఉంటున్నారు. ప్రస్తుతం చదువులు ఎంతగా చదివినా ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకంలేదు. వేదం నేర్చుకున్నాక మళ్లీ ఉన్నత చదువులు చదువుకోవచ్చు. ఆ తర్వాత ఉద్యోగం రాకపోతే పౌరోహిత్యం చేసుకుని జీవనోపాధి పొందవచ్చు.

ఆసక్తి ఉంటే చాలు: కృష్ణమాచారి, గురువు



ఫలానా కులం వాళ్లకే వేదం నేర్పుతామన్న నిబంధనలేం లేవు. వేదం నేర్చుకోవాలన్న ఆసక్తి, హిందూ ధర్మం, ఆచార సంప్రదాయాలపై గౌరవం, నమ్మకం కలిగి ఉంటే చాలు. వయసుతో సంబంధం లేదు. అయితే పదో తరగతిలోపు విద్యార్థులైతే తొందరగా నేర్చుకోగలుగుతారు. మూడేళ్ల శిక్షణలో పుట్టుక నుంచి మొదలయ్యే స్మార్త కారక్రమాల నిర్వహణ నేర్పిస్తున్నాం.

'ఎస్సారెస్పీ నీటితో అన్ని వనరులను నింపాలి'

ధర్మపురి, న్యూస్‌టుడే: ఎస్సారెస్పీ నీటితో నియోజకవర్గంలోని అన్ని చెరువులు, కుంటలను పూర్తిగా నింపాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గడ్డం భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జి జాడి బాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధర్మపురి ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పథకాలను చేపడుతున్నట్లు ప్రకటించడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఓవైపు ఖరీఫ్‌లో దోమపోటుతో దిగుబడులు తగ్గగా, యాసంగి పంటకు సాగునీటి విడుదలలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పక్కనే ఉన్న జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గాల్లో ఎస్సారెస్పీ కాలువల ద్వారా చెరువులన్నింటినీ నింపేలా చర్యలు తీసుకుంటే ఇక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ, డీ- 53 ప్రధాన కాలువల ద్వారా సాగునీటిని వదిలేస్తున్నారని, దీంతో కాలువల్లో పూడికతీత, గండ్లను పూడ్చకపోవడంతో నీరంతా వృథాగా పోయే ప్రమాదముందన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు ఎండీ సలీం, జి.నర్సయ్య, గడ్డం రమణారెడ్డి, ఉప్పారపు రాయనర్సు, బండారు సత్యనారాయణ, కిషన్, పెసరుస్వామి, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా నాయకులు

5న జగిత్యాలలో టీ మాస్ కార్యక్రమం

బుగ్గారం, న్యూస్‌టుడే: ఈ నెల 5న జగిత్యాలలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో నిర్వహించే టీ మాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని టీ మాస్ జిల్లా కో కన్వీనర్ రాజలింగం విజ్ఞప్తి చేశారు. మంగళవారం బుగ్గారం అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన నేపథ్యంలో సమావేశాన్ని నిర్వహిస్తుండగా ప్రజాగాయకులు గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షురాలు మల్లవ్వ, ఉపాధ్యక్షురాలు నర్సవ్వ, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, షేఖ్ తదితరులు పాల్గొన్నారు.



నేరెల్ల పంచాయతీ ఆవరణలో మట్టిలో కలిసిపోయిన మామిడి మొక్కలు

పంచకుండా.. పెంచకుండా!

న్యూస్‌టుడే, ధర్మపురి గ్రామీణం: హరితహారం కార్యక్రమంపై జిల్లా పాలనాధికారి శరత్ ఎంతగా దృష్టి పెట్టినప్పటికీ ఉపాధిహామీ సిబ్బంది మాత్రం నిర్లక్ష్య ధోరణి వీడటం లేదు. ఇటీవల ధర్మపురి మండలం నేరెల్ల పంచాయతీ ఆవరణలో రైతులకు కొసరి.. కొసరి.. మామిడి మొక్కలను పంపిణీ చేశారు. మిగిలిన మొక్కలను అక్కడే నిర్లక్ష్యంగా వదిలేశారు. పంచాయతీ నిర్మాణం పనుల్లో భాగంగా మట్టిని ట్రాక్టర్‌తో నేర్పడంతో వందలాది మామిడి మొక్కలు మట్టిలో కలిసిపోయాయి. పంచకుండా, పెంచకుండా విలువైన మామిడి మొక్కలను వృథా చేయడంపై రైతులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 52944
ప్రతిరోజు ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

ధర్మపురి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

గొల్లపల్లి, న్యూస్‌టుడే: గొల్లపల్లి మండలం వెన్గుమట్ల గ్రామానికి చెందిన జంగిలి మహేశ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.42500 మంజూరు కాగా మంగళవారం ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ కరీంనగర్‌లోని తన నివాసంలో లబ్ధిదారుకు చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణరెడ్డి, సర్పంచి కమలాకర్‌రావు, సత్తయ్య, నాయకులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
CELL: 7702299380, 7680091013

అవగాహనతోనే సంపూర్ణంగా అమలు

- ధర్మపురిలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై పంచాయతీ తీర్మానం
- వ్యాపారులకు వివరిస్తున్న అధికారులు.. వ్యక్తిగత చైతన్యంతోనే సులభం

న్యూస్‌టుడే, ధర్మపురి గ్రామీణం: ఏ అవసరానికి బయటకు వెళ్లినా తిరిగొచ్చేటపుడు ప్లాస్టిక్ కవరు ఉండాల్సిందే. చిన్న సామగ్రి నుంచి మొదలు పెద్ద వస్తువు వరకు ఏదైనా కవరులోనే తీసుచ్చే పరిస్థితి నెలకొంది. పర్యావరణాన్ని అధికంగా ప్రభావితం చేస్తున్న కారకాల్లో ప్లాస్టికే కీలకం. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదముంది. నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకొనే ధర్మపురి పుణ్యక్షేత్రంలో ప్లాస్టిక్ వాడకంపై నియంత్రణ కరవైంది. పట్టణంలో ప్లాస్టిక్‌కు పూర్తిగా నిషేధించాలని వారం రోజుల కిందట గ్రామ పంచాయతీ తీర్మానించింది. ఈ నేపథ్యంలో అమలు తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

జీవో నెంబర్ 158 ప్రకారం ప్రభుత్వం 2006 ఏప్రిల్ 4న ప్లాస్టిక్‌పై నిషేధం విధించింది. 20 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన క్యారీ బ్యాగులను వాడవద్దని ఆ జీవోలో పేర్కొంది. కాగా క్షేత్ర స్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదు. ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా అధికారుల చర్యలు ఎక్కడా కనిపించడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ధర్మపురి లాంటి పుణ్యక్షేత్రాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం జరుగుతోంది.



ప్లాస్టిక్ కవర్లను నిషేధిద్దామంటూ పంచాయతీ సభ్యుల ర్యాలీ

నిషేధంపై పంచాయతీ తీర్మానం

ధర్మపురి ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల గ్రామంతో పాటు పరిసరాలు, గోదావరిలో విచ్చల విడిగా ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. దీంతో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశంలో ధర్మపురిలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నివారించేలా చర్యలు తీసుకునేందుకు తీర్మానం చేశారు. ఇందులో భాగంగానే ముందుగా ప్రతి దుకాణానికి వెళ్లి పంచాయతీ అధికారులు అవగాహన కలిగిస్తున్నారు. ప్రతి దుకాణదారుడు ప్లాస్టిక్ కవర్లను కొనుగోలు చేయకుండా చూడాలని నిర్ణయించారు. అవగాహన ద్వారానే మెల్లిమెల్లిగా పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నియంత్రించాలని నిర్ణయించారు.

చైతన్యంతోనే పూర్తి స్థాయిలో ఆచరణ

విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం పెరుగుతున్న తరుణంలో గ్రామ పంచాయతీల తీర్మానాలకు తోడు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్లాస్టిక్‌తో కలిగే ముప్పుపై విస్తృతంగా ప్రజలను చైతన్యపరచడంతో పాటు అవగాహన కలిగించాలి. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నివారించాల్సిన అవసరం ఉంది.

ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే ముప్పు

✦ 20 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల నేలలో త్వరగా కరిగిపోయే అవకాశం ఉండదు.

✦ విచ్చలవిడిగా కవర్ల వాడకం, ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను పడేయడం వల్ల పశువులు వాటిని తిని మృత్యువాత పడుతున్న సందర్భాలున్నాయి.



చెత్తలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ వ్యర్థాలే!

✦ నేలపైన కరిగిపోకుండా ఉన్న ప్లాస్టిక్ వల్ల భూమిలోకి నీరు ఇంకే అవకాశం ఉండదు. దీంతో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంది.

✦ ఇటీవల కవర్లు తీవ్రమైన వాసనతో వస్తున్నాయి. దీనికి తోడు వివిధ రంగుల్లో వస్తున్న కవర్ల తయారీలో హానికరమైన రసాయనాలు కలుస్తాయి. వివిధ రోగాలతో పాటు క్యాన్సర్ వంటి జబ్బులు సోకే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

నివారణకు అందరూ సహకరించాలి



సంగి సత్తమ్మ, సర్పంచి

ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తి స్థాయిలో నివారించేందుకు పంచాయతీ సర్వసభ్య సమావేశంలో నిర్ణయించాం. ఇందుకు అనుగుణంగా దుకాణాల్లో ముందుగా అవగాహన కలిగించాలని నిర్ణయించాం. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉంది. ప్రముఖ పుణ్యక్షేత్రమైనందున ప్లాస్టిక్ కవర్ల వినియోగం బాగా పెరిగింది. దీంతో పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోంది. ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నివారించేందుకు అందరి సహకారం తీసుకుంటాం.

ఇంక్రిమెంట్ల ప్రకటనపై విద్యుత్తు సిబ్బంది హర్షం

బుగ్గారం, న్యూస్‌టుడే: విద్యుత్తు సిబ్బంది సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఇంక్రిమెంటు మంజూరు చేయడంపై బుగ్గారం మండలంలోని విద్యుత్తు శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర కానుకగా రైతులకు 24 గంటల విద్యుత్తుతో పాటు ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని నిర్ణయించడంతో సిబ్బంది సేవలకు గౌరవం లభించిందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్ జుంబర్తి రమేశ్, లైన్‌మెన్లు లక్ష్మయ్య, రమేశ్, సత్యనారాయణ, మల్లేశం, సురెందర్, గంజి జగన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్మపురి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ధర్మపురి గ్రామీణం, న్యూస్‌టుడే: ధర్మపురి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కొండపల్లి మమత అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో ధర్మపురి, బుగ్గారం మండలాల్లోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. మండలంలోని పలు సమస్యలపై సభ్యులు చర్చిస్తారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రగతి నివేదికను సభ్యులకు వినిపిస్తారు.

భక్తాంజనేయస్వామి ఆలయంలో హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

గొల్లపల్లి, న్యూస్‌టుడే: పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం గొల్లపల్లి భక్తాంజనేయస్వామి వారి ఆలయంలో ధర్మకర్త రేణికుంట రాజేశం ఆధ్వర్యంలో హోమం, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆకుల మహేందర్, లావణ్య దంపతులు స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక హోమం జరిపారు. హోమం నిర్వహించిన దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బొల్లం రమేష్, ఎర్ర సంపత్, మల్లేశం, ముస్కు నిశాంత్‌రెడ్డి, చాడ సత్తయ్య, వెంకటరమణ, బోయపోతు గంగాధర్, క్యాస సతీష్, ఆంజనేయులు, భీమ మహిపాల్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గోదా కల్యాణం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులోని శ్రీకోదండరామాలయంలో ధనుర్మాస పౌర్ణమి సందర్భంగా మంగళవారం గోదా రంగనాయకుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గాజులతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌరిశెట్టి హరీష్, సురేశ్‌రెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

తూము ఏర్పాటు చేసి ఆదుకోవాలని వినతి

పెగడపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్లాపూర్, రాజరాంపల్లి గ్రామాల మధ్య ఉన్న ఎస్సారెస్పీ డీ83-ఎ కాలువపై ఏడేళ్లుగా ఉన్న తూమును ఇటీవల అధికారులు మూసివేశారని, దాన్ని యథావిధిగా ఏర్పాటు చేసి ఆదుకోవాలని రైతులు, కాంగ్రెస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఏడేళ్లుగా ఈ తూము ద్వారా నాలుగు గ్రామాలకు చెందిన 1500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు ఎంతో ఉపయోగంగా ఉన్న తూమును వారం రోజుల క్రితం మూసివేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తూము వద్ద సిమెంటు లైనింగ్ నిర్మాణానికి ప్రభుత్వం విడుదల చేసిన రూ.5 లక్షల వ్యయంతో పనులు జరిగాయని పేర్కొన్నారు. తూము మూత వల్ల రాజారాంపల్లి, ఎల్లాపూర్, ల్యాగలమర్రి, నర్సింగాపూర్ గ్రామాల ఆయకట్టుకు సాగునీరందక పంటలు ఎండిపోతాయని, ఈ తూము ఉందన్న ధీమాతోనే రైతులు వరినార్లు పోసి సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల విష్ణు, కృష్ణహరి, అజయ్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

'ఉనికిని చాటుకునేందుకే భాజపా అత్యుత్సాహం'

వెల్గటూరు, న్యూస్‌టుడే: భాజపా రాజకీయంగా తమ ఉనికిని చాటుకునేందుకే అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని తెరాస ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపించారు. రాజారాంపల్లిలో భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోను ఖండిస్తూ మంగళవారం వారు రాజక్కపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వెల్గటూరు ఎంపీటీసీ సభ్యులు పత్తిపాక వెంకటేశ్, తెరాస మండల శాఖ అధ్యక్షులు మూగల సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల సమన్వయకర్త లక్కాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సారెస్పీలో కేవలం 54 టీఎంసీల నీరు మాత్రమే ఉండగా 10 టీఎంసీలు తాగునీటి అవసరాలకు కేటాయించగా, మిగతా 44 టీఎంసీల నీటిని అయిదు ఉమ్మడి జిల్లాలకు కేటాయించాల్సిన అవసరం ఉందనే విషయం భాజపా నాయకులకు అవగాహన లేకపోవడం శోచనీయమన్నారు. సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజాసమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్‌ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. తెరాస విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ రామడుగు రాజేశ్, సర్పంచులు గాజుల సతీష్, జగన్, రాజు, రాములు, ఎంపీటీసీ సభ్యులు కోడి గంగయ్య, గోళ్ల శంకరయ్య, కో ఆప్షన్ సభ్యులు సలీం, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెరాస నాయకులు, ప్రజాప్రతినిధులు

వంతెనపై గొయ్యి.. ప్రమాదాలు నిత్యకృత్యం

పాతగూడూరు (వెల్గటూరు), న్యూస్‌టుడే: పాతగూడూరు-సూరారం గ్రామాల మధ్య వాగుపై వంతెన ప్రమాదకర స్థితికి చేరుకుంది. సూరారం నుంచి పాతగూడూరు వైపు వచ్చే మార్గంలో వాహనాలు వచ్చే ఎడమ వైపున పెద్ద కందకం ఏర్పడింది. దీంతో కొత్తగా వచ్చే వారు దీన్ని దగ్గరికి వచ్చేవరకు గమనించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. భారీ వాహనాలు వచ్చినప్పుడు వంతెన వణుకుతూ ఎప్పుడు కూలుతుంతో తెలియని పరిస్థితి నెలకొంది. డిసెంబరు 29న ఉదయం ఒక ద్విచక్ర వాహన దారు ఇక్కడ గుంతలో పడి ప్రమాదానికి గురయ్యాడు. కాగా సాయంత్రం మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలైన బాధితున్ని ఆస్పత్రికి తరలించారు.



పాతగూడూరు-సూరారం గ్రామాల మధ్య ప్రమాదకరంగా వంతెనపై కందకం